Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




| కడప KADAPA | సంపుటి : 02 | సంచిక : 122 | ఆదివారం | మార్చి 1, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 02 | Issue No : 122 | Sunday | 1 MARCH 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# పేలిన బతుకులు

- వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో 23మంది కార్మికులు మృతి
- కాకినాడ జి.జి.హెచ్ లో మృత్యువు తో పోరాడుతున్న పలువురు కార్మికులు
- క్షతగాత్రులను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

కాకినాడ(ప్రజాభూమి బ్యూరో) :

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలోని 'సూర్యశ్రీ' బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 23మంది కార్మికులు అక్కడ కక్కడే మృతి చెందగా, మరో 15 మంది తీవ్ర గాయాలతో గాయపడ్డారు.సమాచారం తెలుసుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో అధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా వేట్లపాలెం చేరుకుని మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ దిగ్బంధి వ్యక్తం చేశారు. కూటమి నాయకులు ఈ ప్రమాద సంఘటనకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



2 లో



## ఇరాన్ పాఠశాలపై ఇజ్రాయిల్ దాడి

### ఐదుగురు పిల్లలు మృతి

టెహ్రాన్: ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడిలో ఐదుగురు మరణించినట్లు సమాచారం. ఈ దాడి దక్షిణ ఇరానియన్ ప్రావిన్స్ హోర్మోజ్‌గాన్‌లోని మినాబ్ నగరంలోని బాలికల పాఠశాలను లక్ష్యంగా చేసుకుని జరిగింది. ఈ దాడిలో ఐదుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని ఇరాన్ ఐఆర్ఎన్ఏ వార్తా సంస్థ పేర్కొంది. ఇరాన్ లోని ఇతర ప్రాంతాలలో కూడా దాడులు జరిగాయని నివేదికలు చెప్తున్నాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయాల సమీపంలో, ఇస్ఫాహాన్, కోమ్, లోరెస్తాన్, కరాజ్, కెర్మాన్‌షా మరియు తబ్రిజ్ నగరాల్లోనూ ఇజ్రాయిల్ మరియు అమెరికా సంయుక్తంగా ఈ దాడులు చేపట్టినట్లు పేర్కొంది. అమెరికా ఈ దాడిలో భాగస్వామిగా ఉన్నట్టు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధృవీకరించారు. "పెద్ద సైనిక చర్య" అని పేర్కొన్న ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేసిన వీడియోలో ఈ విషయం వెల్లడించారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా భారీ సైనిక బలగాలను ఈ ప్రాంతానికి పంపినట్లు సమాచారం. ఇరాన్ తన అణు కార్యక్రమంపై ఒప్పందం కుదుర్చుకోవాలని కోరుతూ ఈ దాడులను అమెరికా ప్రేరేపించినట్లు చెప్పబడుతోంది.



## కాకినాడ అగ్నిప్రమాదం

- వైఎస్.జగన్ దిగ్భ్రాంతి

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి (గుంటూరు) : కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..



దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకాను

## ప్రారంభించిన ప్రధాని మోడి

రాజస్థాన్ : దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈరోజు ఉదయం రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తో పాటు టైప్ 6, 11 రకాల నుంచి ఇది రక్షణ కల్పించనున్నట్లు కేంద్రం వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు విజయనగరం జిల్లా రావివలసలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణలో మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్‌లోని కోఠిలో ప్రారంభిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 6.75 లక్షల మందికి ఈ వ్యాక్సిన్ పంపిణీ చేస్తారు.



సిఎస్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన

## జి.సాయి ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సిఎస్ గా పని చేసిన కె.విజయానంద్ శనివారం పదవీ విరమణ చేస్తుండడంతో ఆయన నుండి సాయి ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించారు.ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం మరియు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాల వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ఉ.11.33 గం.లకు సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

2 పేజీలో..

సుపరిపాలన- ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యం

## సంక్షేమ పథకాలే పేదలకు ఆసరా

- కర్నూలులో స్టేట్ కాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు
- మూడేళ్లలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి
- గత పాలనలో ప్రజలకే కాదు దేవుడికీ ద్రోహం
- విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి, విజయనగరం: రాష్ట్రంలో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కాన్సర్ నివారణకు హెచ్ పీవీ వ్యాక్సిన్ సహా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కాన్సర్ సోకకుండా 15 ఏళ్ల లోపు బాలికలంతా విధిగా హెచ్ పీవీ టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావి వలసలో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ , పేదల సేవల కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆడబిడ్డలు సర్వై కల్, బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా రక్షించేందుకు దేశ వ్యాప్తంగా హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ వల్లే ప్రపంచవ్యాప్తంగా 74 శాతం మరణాలు సంభవిస్తున్నాయి.

వివరాలు 2లో..





ఆంధ్ర యూనివర్సిటీకి

## పూర్వవైభవం తీసుకువస్తాం

మంత్రి నారా లోకేశ్

- ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలపై మంత్రి లోకేష్ సమీక్ష
- ఏయూని ప్రపంచస్థాయిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడమే లక్ష్యం
- మార్చి 26 నుంచి ఏప్రిల్ 26 వరకు పూర్వ విద్యార్థులతో వేడుకలు
- యూనివర్సిటీ వందేళ్ల విజన్‌కు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశం

- మిగతా 2లో..



వేట్లపాలెంలో విస్ఫోటనం

## తీవ్ర దిగ్భ్రాంతికరం

- పవన్ కల్యాణ్
- మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన పవన్ కల్యాణ్
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఉప ముఖ్యమంత్రి
- పేలుళ్లకు కారణాలపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడి

2 పేజీలో..

## ఇరాన్‌పై దాడి ఎఫెక్ట్



- విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం
- అంతర్జాతీయ విమాన సర్వీసులకు ప్రత్యామ్నాయ మార్గాల సూచన
- దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో హై అలర్ట్
- విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటున్న పౌర విమానయాన శాఖ
- విమాన షెడ్యూల్ మార్పులపై ప్రయాణికులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు

2 పేజీలో..

# ప్రజాభూమి

ఆదివారం, మార్చి 1, 2026



## సంపాదకీయం

# చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి. ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

# పేలిన బతుకులు



ఈ ఘోర ప్రమాదంలో ఇప్పటివరకు 23 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళా కార్మికులు ఉన్నారు. పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి (GGH) తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు సమీపంలోని వరి పొలాల్లోకి కిలోమీటర్ల దూరంలో ఎగిరిపడ్డాయి. పేలుడు శబ్దం సుమారు 5 కిలోమీటర్ల వరకు వినిపించిందని స్థానికులు తెలిపారు. పోలీసులు డ్రోన్ల సహాయంతో పొలాల్లో పడిపోయిన శరీర భాగాలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ సహాయం అందించాలని మంత్రులను, ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాని నరేంద్ర మోదీ మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదం జరిగిన సమయంలో కేంద్రంలో సుమారు 30 నుండి 35 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే యూనిట్ యజమాని పరారీలో ఉన్నట్లు సమాచారం.



## కాకినాడ
# అగ్నిప్రమాదం

ఈ ఘటన అత్యంత విషాదకరమన్న వైఎస్ జగన్.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై వైఎస్.జగన్ ఆవేదన వ్య క్తం చేశారు. " వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ పేలుడు ఘటనలో పలువురు కార్మికులు మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించాలి " అని వైఎస్ జగన్ సూచించారు.

## ఇరాన్‌పై దాడి ఎఫెక్ట్

**న్యూఢిల్లీ :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ శనివారం భారీ సైనిక చర్యను ప్రారంభించిన నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. పశ్చిమ ఆసియాలో (మిడిల్ ఈస్ట్) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, అంతర్జాతీయ సర్వీసులు నడిపే అన్ని భారతీయ విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణికుల భద్రతే అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేస్తూ, ఆయా దేశాల ఎయిర్ స్పేస్ అడ్వైజరీలు, నోటీస్ టు ఎయిర్‌మెన్ హెచ్చరికలను నిరంతరం గమనించాలని సూచించింది. మిడిల్ ఈస్ట్ గగనతలంలో ఆంక్షలు అమల్లోకి రావడంతో, అవసరమైన చోట విమానాలను దారి మళ్లించాలని (రీ-రూటింగ్), గ్లోబల్ సేఫ్టీ ప్రోటోకాల్స్ పాటించాలని ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది. ఈ మేరకు పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డీజీసీఏ ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు దేశంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలను అలర్ట్ చేశారు. విమానాల దారి మళ్లింపు, అత్యవసర ల్యాండింగ్‌లు జరిగితే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఇమ్మిగ్రేషన్, ఇతర సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లకు సూచించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం విదేశాంగ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, విమాన రాకపోకల్లో జాప్యం లేదా మార్పులు ఉంటే వెంటనే ప్రయాణికులకు తెలియజేయాలని విమానయాన సంస్థలను ఆదేశించారు. ప్రయాణికులు కూడా తమ ప్రయాణానికి ముందు ఎయిర్‌లైన్స్‌తో సంప్రదించి, తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

## సిఎస్‌గా పదవీ బాధ్యతలు
# స్వీకరించిన జి.సాయి ప్రసాద్

ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎస్.రావత్, యం.టి.కృష్ణ బాబు,ఎక్స్ అఫిషియో స్పషల్ సిఎస్ బి.రాజశేఖర్ తదితర ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు శ్యామల రావు,ముఖేశ్ కుమార్ మీనా,కాంతిలాల్ దండే తదితర ముఖ్య కార్యదర్శులు, ఎస్.సత్యనారాయణ,ఎంఎం నాయక్,ప్రతిభాదేవి తదితర కార్యదర్శులు,వివిధ శాఖాధిపతులు,రాష్ట్ర సచివాలయం సహా వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిథులు సిఎస్ కు పుష్పగుచ్చాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు.అలాగే రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ సహా వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు శు భాకాంక్షలు తెలిపారు.ఇంకా వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు సిఎస్ సాయి ప్రసాద్ కు శుభా కాంక్షలు తెలిపారు.1991 ఐఏఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా పని చేశారు.అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్ గాప పనిచేశారు.2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా,2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా పని చేశారు.అనంతరం 2011 అక్టోబరు నుండి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు.తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు సియం కార్యదర్శిగా,2016 ఫిబ్రవరి నుండి 2019 మే వరకు సియం ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. తదుపరి 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్ కు సిఎండి గాను మరియు ఇంధన శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగాను పని చేశారు. అనంతరం 2022 ఫిబ్రవరి నుండి 2024 జూన్ వరకు సిసిఎల్ఏగా పనిచేశారు. తదుపరి 2024 జూన్ నుండి 2025 జనవరి జలవరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, సిఎం ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ప్రస్తుతం సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** చారిత్రక నేపథ్యం కలిగిన ఆంధ్ర యూనివర్సిటీకి (ఏయూ) పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా, కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ (వీసీ) ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆంధ్ర యూనివర్సిటీకి దశాబ్దాల ఘన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ యూనివర్సిటీని ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థగా, 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా తీర్చిదిద్దేందుకు ఈ శతాబ్ది ఉత్సవాలు ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. మార్చి 26 నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు నెల రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో పూర్వ విద్యార్థులను (అల్యూమిని) విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. వారి అనుభవాలు, విజయాలు ప్రస్తుత తరానికి స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు.శతాబ్ది ఉత్సవాల్లో ఏయూ ఘన చరిత్ర ప్రతిబింబించేలా అన్ని చర్యలు తీసుకోవాలని, దీనికోసం నియమించిన వివిధ కమిటీల మధ్య సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. మీడియా పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రస్తుత విద్యార్థులతో కళలు, సంగీతం, సాహిత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను వినూత్నంగా రూపొందించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో విద్యార్థుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కేవలం యూనివర్సిటీకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ప్రజలను, విద్యార్థులను కూడా ఈ వేడుకల్లో భాగస్వాములను చేయాలని లోకేష్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులతో వివిధ అంశాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించడంతో పాటు, యూనివర్సిటీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే వందేళ్ల విజన్‌కు తగిన 'యాక్షన్ ప్లాన్'ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో భాగంగా వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వర్సిటీలో చేపట్టబోయే అభివృద్ధి పనులు, ఏప్రిల్ 26న జరిగే శతాబ్ది స్థాపన దినోత్సవ అజెండాను మంత్రికి వివరించారు. అనుబంధ కళాశాలలను కూడా ఉత్సవాల్లో కలుపుకుని వెళతామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, యూనివర్సిటీతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ ఉత్సవాల్లో భాగం చేయాలని, దీనిద్వారా విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపు (విజిబిలిటీ) తీసుకురావాలని సూచించారు. శతాబ్ది ఉత్సవాల నిర్వహణ ఒక అద్భుత అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు), విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వేట్లపాలెంలో విస్ఫోటనం
# తీవ్ర దిగ్భ్రాంతికరం

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** కాకినాడ జిల్లాలో బాణసంచా పరిశ్రమలో పేలుడు జరిగి 21 మంది మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేట్లపాలెం వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఆవేదనకు గురయ్యానని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ దుర్ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ వద్ద ఇంకా పేలుళ్లు చోటుచేసుకుంటున్నట్టు అధికారులు తెలియజేశారని, పేలుళ్లకు కారణాలపై విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడానికి మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటనాస్థలానికి పంపించినట్లు తెలిపారు.



# సంక్షేమ పథకాలే పేదలకు ఆసరా

దేశంలో ఇవి 63 శాతం ఉండగా మన రాష్ట్రంలో 68 శాతంగా ఉన్నాయి. ఏపీలో క్యాన్సర్ కేసులు 2021లో 29,379 నుంచి 2025కి 32,657కు పెరిగాయి. క్యాన్సర్ కేసుల్లో సుమారు 65 శాతం మహిళల్లో నమోదవుతున్నాయి. బ్రెస్ట్, సర్వై కల్ వంటి క్యాన్సర్లు మహిళల్లో అధికంగా ఉంటే, పురుషుల్లో నోటి క్యాన్సర్ ఎక్కువుగా వస్తోంది. సర్వైకల్ క్యాన్సర్ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా మారింది. ప్రతీ లక్ష మంది మహిళల్లో 15 నుంచి 20 మంది సర్వై కల్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ వ్యాక్సిన్ కు రూ.4 వేలు ఖర్చవుతుంది. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. 3.45 లక్షల బాలికల వ్యాక్సినేషన్ కోసం రూ.14.11 కోట్లు వ్యయం చేస్తున్నాం. రాష్ట్రంలో 15 ఏళ్ల లోపు వయసున్న బాలికలు 3,45,377 ఉండగా, విజయనగరం జిల్లాలో 11,989 బాలికలున్నారు. వ్యాక్సినేషన్ కోసం రాష్ట్రంలో 1,645 కోల్డ్ చైన్ పాయింట్లు ఏర్పాటు చేసి 16,912 సిబ్బందిని నియమించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**లక్షలో 18 మంది క్యాన్సర్ బారిన :** ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వైకల్ క్యాన్సర్ కట్టడికి 90--70--90 వ్యూహాన్ని రూపొందించిందని ముఖ్యమంత్రి చెప్పారు. మనదేశంతో పాటు జాంబియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేషియా దేశాల్లో క్యాన్సర్ ఎక్కువగా ఉంటోంది. మన దేశంలో లక్షలో 18 మందికి క్యాన్సర్ సోకుతోంది. క్యాన్సర్ కలుషిత వాతావరణంతో పాటు మన అలవాట్లే దీనికి ప్రధాన కారణం. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు 90 శాతం మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాలి. ఒకసారి డోస్ తీసుకుంటే రక్షణ పొందవచ్చు. ఈ టీకాలు ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు ఇతర ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా వేస్తారు, యువిన్ యాప్ ద్వారా ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియను కేంద్రం పర్యవేక్షిస్తోంది. టీకా ఇచ్చాక 30 నిమిషాలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటారు. దీని వల్ల ప్రమాదం ఉండదు. 15 ఏళ్ల వయసున్న బాలికలంతా ఈ వ్యాక్సిన్ వేసుకునేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రజారోగ్యానికి రాష్ట్రంలో అధిక ప్రాధాన్యత**

రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విస్తృతంగా జరిపిస్తున్నాం. ఇప్పటివరకు 1.72 కోట్ల మందికి నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, 90.39 లక్షల మంది మహిళలకు బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది. నోటి క్యాన్సర్‌కు సంబంధించి 5,07,590 మందిని, బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించి 2,50,897 మంది, సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించి 3,40,154 మందిని రిఫర్ చేశాం. కర్నూలులో రూ. 50 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. గత బడ్జెట్ కంటే 4 శాతం పెంచి ఈ బడ్జెట్ లో వైద్య ఆరోగ్య రంగానికి రూ.19305 కోట్లు కేటాయించాం. రాష్ట్ర బడ్జెట్ లో ఇది 6 శాతంగా ఉండటం ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వ ప్రాధాన్యతకు నిదర్శనం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు అందరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం. రూ.25 లక్షల వరకూ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించేలా ఈ పాలసీ రూపకల్పన జరిగింది. ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టు తెస్తున్నాం. త్వరలో వైద్య సలహాల కోసం ఏఐ డాక్టర్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నాం. క్రిమిసంహారక మందులతో పండించిన ఆహారం తీసుకుని క్యాన్సర్ బారిన పడుతున్నాం. అలాగే ప్రతి ఒక్కరూ మితాహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని తీర్చిదిద్దాలనే ది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**పింఛనుతో పేదల జీవితాల్లో వెలుగులు :** 20 నెలలుగా ఒకటో తేదీన నేను స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 62,76,322 మందికి పింఛన్లు ఇస్తుండగా, నెలకు రూ.2,726 కోట్ల మేర ఖర్చు చేస్తున్నాం. ఏడాదికి ఈ పథకం కోసం రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే నిలిపి వేసేవారు. కూటమి అధికారంలోకి వచ్చాక పేదలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో మూడు నెలలదీ కలిపి ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళితే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో పరిస్థితి అధ్వానంగా ఉంది. కనీసం నవ్వడానికి వీలు లేదు. ఇళ్లలో ఎవరూ సురక్షితంగా ఉండలేకపోయారు. రౌడీయిజం పరాకాష్టకు చేరింది. నాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు. అయినా నేను కుంగిపోలేదు. ప్రజల కోసమే పనిచేస్తున్నాను. మిత్రుడు పవన్ కల్యాణ్ రాష్ట్రం కోసం అండగా నిలబడ్డారు. వెంటిలేటర్ పై ఉన్న మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్రం ఆక్సిజన్ అందిస్తోంది. ప్రజలు ఎన్డీఏను గెలిపించడంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

**సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం :** ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం. ఆడబిడ్డల కోసం కోసం స్త్రీ శక్తి తీసుకొచ్చాం. ఇప్పటి వరకూ 47 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు చేశారంటే అదీ ఆడబిడ్డల సంక్షేమంపై మన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతల్లో రూ.6,310 కోట్లు ఇచ్చాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. గత ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. విద్యపై అసలు దృష్టే పెట్టలేదు. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో చిన్న పిల్లల సంఖ్య తగ్గుతోంది. జనాభానే మన దేశ సంపద. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వచ్చాయి. భోగాపురం ఎయిర్ పోర్టులు రాకతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అభివృద్ధి జరిగి ఉపాధి పెరుగుతుంది. విజయనగరం జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ త్వరలోనే ప్రారంభమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు పెట్టి పేదల ఆకలి తీర్చాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకే పీ4 విధానం తీసుకొచ్చాం. పీ4 ద్వారా భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయి. మేము అధికారంలోకి వస్తూనే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం. గత ప్రభుత్వంలో భూములు రికార్డులు తారుమారు చేశారు. అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏ కింద పెట్టేశారు. డిసెంబర్ లోగా అన్ని భూములు సర్వే చేస్తాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**దేవుడికి ద్రోహం చేశారు :** గత పాలకులు తిరుమల వేంకటేశ్వర స్వామికే అపచారం తలపెట్టారు. స్వామి ప్రతిష్టను దెబ్బతీయాలని చూశారు. కెమికల్స్ తో లడ్డూ తయారు చేసి స్వామికి నైవేద్యంగా పెట్టారు. ప్రజలకే కాదు దేవుడికి కూడా ద్రోహం చేయాలని చూశారు. అలాంటి వారు రాజకీయాల్లో ఉంటే సమస్యలు వస్తాయి. దేవుడికి కూడా ద్రోహం చేసే వారికి వదిలిపెట్టకూడదు. నేను ఆ దేవుణ్ణి బజారులోకి లాగాలనుకోలేదు. కానీ జరిగిన తప్పులను ప్రజలకు వివరించాను. చేసిన తప్పును ఇతరులపై నెట్టే ప్రయత్నం చేశారు. గత ఐదేళ్లలో లడ్డూ నాణ్యత ఎలా ఉందో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలా ఉందో ప్రజలు గమనించాలి. వైసీపీ వాళ్లు అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చించేందుకు రారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామంటున్నారు. అడ్డదారులు, బెదిరింపులు, దౌర్జన్యాలతో రాజకీయాలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని గంజాయికి నిలయంగా మార్చేశారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో మూడేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ నీరిస్తామని సీఎం వెల్లడించారు.

# అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలి

## ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు





అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి: జనసేన ఉద్యమి సభ్యత్వాలు అత్యధిక సంఖ్యలో నమోదు చేయాలని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సాధకులకు పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణతో పిఠాపురం స్థాయిలో సభ్యత్వ నమోదు కావాలని కోరారు. ప్రణాళికతో ప్రతి గ్రామంలో జనసేన సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలో ఆశించిన భాగస్వా మ్యం పొందాలంటే, సభ్యత్వ నమోదు కీలకం అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసా ద్ మాట్లాడుతూ జనసేన పార్టీ ద్వారా నామినేట్ పదవులు తీసుకున్న 175మంది అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పదవి - బాధ్యతను గుర్తించి అందుకు అనుగుణంగా తమ బాధ్యత గా పని చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, నామినేట్ పదవుల వారు తమ గ్రామ సాధకులకు తప్పనిసరిగా లక్ష్య సాధనకు సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యతకు పార్టీ సభ్యత్వాలే కొలమానం, పార్టీ బలం చూపించే ఆస్కారంగా గుర్తించాలని సూచించారు. దీనికి తోడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కూడా దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామంలో పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి పార్టీలో చేరే వారి సంఖ్య పెరిగేందుకు శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సారథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గం అత్యధిక సభ్యత్వాలు సాధించాలని కోరారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ గత ఏడాది నమోదైన సభ్యత్వాలు, రెండు రోజులుగా నమోదైన సభ్యత్వాల గణాంకాలు, తాజాగా అత్యధిక రెన్యూవల్స్, నూతన సభ్యత్వాలు చేసిన వారి పేర్లు వివరించారు. నియోజకవర్గంలో సాధకులు ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో సభ్యత్వ నమోదు ప్రారంభించి లక్ష్యాలు సాధించాలని సూచించారు.అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మర్రె గంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, డీసీ చైర్మన్లు, దేవస్థానం చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, టీసీ ఉపాధ్యక్షులు, ఆసు పత్రి డైరెక్టర్లు, నీటి సంఘాల డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాధ కులు, ఐటీ కో-ఆర్డినేటర్లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గాజుల శంకరరావు రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు.







# అమ్మవారి సన్నిధిలో మహిళా సెక్యూరిటీ గార్డ్ నిజాయితీ

## - నగదు పురస్కారంపట్టుచీరతో సత్కరించిన ఆలయ ఈవో శీనానాయక్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఒక భద్రతా సిబ్బంది ప్రదర్శించిన అద్భుతమైన నిజాయితీ ఆలయ గౌరవాన్ని ఇనుమడింపజేసింది. పోగొట్టుకున్న భక్తుల బంగారు ఆభరణాన్ని తిరిగి అప్పగించిన మహిళా సెక్యూరిటీ గార్డ్ పుట్టా సంతోషిని ఆలయ కార్యనిర్వహణాధికారి వికె శీనా నాయక్ ఈరోజు ప్రత్యేకంగా అభినందించారు.ఈ నెల 26వ తేదీ ఉదయం విజయవాడ గుణదలకు చెందిన శ్రీ సత్య శ్రీనివాస్ (శ్రీధర్) దంపతులు అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి వచ్చారు. తాము కొత్తగా చేయించుకున్న బంగారు బ్రాస్‌లెట్‌ను అమ్మవారి పాదాల వద్ద ఉంచి పూజించుకోవాలనే ఉద్దేశంతో వెంట తెచ్చుకున్నారు. అయితే, దర్శనం అనంతరం క్యూ లైన్లలో తిరిగి వెళ్తుండగా, ఆ ఆభరణం జారి కింద పడిపోయింది. సర్వ దర్శనం క్యూ లైన్ వద్ద విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డ్ పుట్టా సంతోషికి ఆ బంగారు ఆభరణం దొరకగా, ఆమె తక్షణమే స్పందించి పోలీస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పీఎఫ్ సిబ్బంది సమక్షంలో దేవస్థాన అధికారులకు దానిని అప్పగించారు. వెంటనే ఆలయ అధికారులు మైక్ ద్వారా ప్రచారం చేయడంతో, ఆభరణం పోగొట్టుకున్న భక్తులు వచ్చి తగు ఆధారాలు చూపి తమ వస్తువును భద్రంగా తిరిగి పొందారు.కంచి పర్యటన నుండి నేడు ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఈవో శీనా నాయక్ సంతోషిని పిలిపించి ఆమె నిజాయితీని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సిబ్బంది ఇలాంటి నిబద్ధతతో పని చేయడం వల్ల దేవస్థానానికి మంచి పేరు వస్తుంది. భక్తులు తాము పోగొట్టుకున్న వస్తువులను తిరిగి పొంది సంతోషంగా వెళ్లడం ముదావహం. ఆరోజు నేను కంచి పర్యటనలో ఉన్నప్పటికీ, ఈ విషయం తెలిసి చాలా సంతోషించాను. అందుకే తిరిగి రాగానే ఆమెను సత్కరించాలని నిర్ణయించుకున్నాను."సంతోషి నిజాయితీకి గుర్తింపుగా దేవస్థానం ఈవో తన వ్యక్తిగత సొంత నగదును పురస్కారంగా అందజేశారు. అలాగే దేవస్థానం తరపున అమ్మవారి పట్టుచీరతో ఆమెను ఘనంగా సత్కరించారు.



# సైకిల్ పై విధులకు హాజరైన జిల్లా కలెక్టర్

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రతి శనివారం సైకిల్ పై విధులకు హాజరవుతున్నారు. అలానే విధులకు హాజరయ్యారు. అంతేకాకుండా ప్రతి శనివారం కలెక్టరేట్లో ఉద్యోగులందరూ నడక లేదా సైకిల్ పై రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేసే విధంగా కృషి చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం : ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారంమచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరే షన్ డైరెక్టర్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, 45 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్ లు డివిజన్ సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసి, డివిజన్లో ప్రభుత్వ పథకాలు, డివిజన్లోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా కృషి చేయాలి అన్నారు. ప్రజలు ఇంటి పన్నులు, నీటి పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. డివిజన్లోని ప్రజలు పలు సమస్యలను కమిషనర్ బాపిరాజు దృష్టికి తీసుకువెళ్లగా ఆ సమస్యలను త్వరలోపరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని కమిషనర్ బాపిరాజు ప్రజలకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూఏ విధంగా చూసుకున్న పింఛన్ల విషయంలో కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించింది అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం మన రాష్ట్రంలో అమలవుతోంది అన్నారు. వృద్ధులు, వితంతువు, దివ్యాంగుల పింఛన్ల కోసం ఐదేళ్లలో గత ప్రభుత్వం కంటే 82 వేల కోట్లు అధికంగా మన కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది అన్నారు. సూపర్ సక్సెస్ అయిన సూపర్ సిక్స్ పథకాలను వైసీపీ నేతలు ఎగతాళి చేయడం హాస్యాస్పదం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అవ్వ తాతలకు, వికలాంగులకు, వితంతువులకు అండగా నిలబడి ఒకటో తారీకు సెలవు వచ్చిన ముందు రోజే పెన్షన్లు అందించడం జరుగుతోంది అని, పెన్షన్లు ఇచ్చేటప్పుడు లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూస్తుంటే వారి ఆనందం మరువలేనిది అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరె క్టర్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు లు విశేష కృషి చేస్తున్నారని, గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో డివిజన్లో ఏ విధమైన అభివృద్ధి జరగలేదని, వైసిపి వారు వారి కార్యాలయాన్ని కోట్లాది రూపాయల ఖరీదు చేసే ప్రజల ఆస్తిని కబ్జా చేసి వైసిపి కార్యాలయం అయితే కట్టుకున్నారు అన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా డివిజన్లో ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మించి, ఆ భవనం ద్వారా యువతకు వివిధ రకాల నైపుణ్య శిక్షణలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామంటే మచిలీపట్నం నగర కార్పొరేషన్ లో వైసీపీ మేయర్, కార్పొరేటర్లు అడ్డుపడడం ఎంత దుర్మార్గము ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి అన్నారు. డివిజన్లో డ్రైనేజీల అభివృద్ధికి మంత్రి కొల్లు రవీంద్ర విశేష కృషి చేస్తున్నారని, ఎంతో కాలం నుండి లేనిసబ్ జైల్ డ్రైనేజీని ఏర్పాటుచేసి, చుట్టుపక్కల ఇళ్లవారికి ఇబ్బంది లేకుండా చేశారు అన్నారు. ఇంకా డివిజన్లో పలు సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తదితర పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను త్వరలో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పి. వి. ఫణి కుమార్ డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు.



# సీసీ రోడ్లకు భూమిపూజ

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖ:

విశాఖ జేవీఎంసీ 92వ వార్డ్ ఇందిరానగర్ మొదకొండమ్మ గుడి దగ్గర ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ఆదేశాలతో సుమారు 39లక్షలు రూపాయలతో సి సి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ దాడి. రమేష్ నాయుడు, అధ్యక్షులు కంపర ఆనంద్, సెక్రటరీ కనక కుమార్, నారిపిన్ని సత్తిరాజు, నందవరపు సోములు,జయశంకర్, రాము,గణేష్,వెంకటేష్, కూటమి రెడ్డి నాయుడు బాబు మహిళా నాయకురాలు మంగలక్ష్మి, సూర్యకళ, గౌరీ, ఇందు, నాయకులు పాల్గొన్నారు..!



# సంక్షేమాన్ని ఇంటి ముంగిటకు చేర్చి లబ్ధిదారులకు గౌరవంతో సేవలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

### పెన్షన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధిప్రతి

ఇంటి ముంగిటకు సంక్షేమాన్ని చేర్చి ,లబ్ధిదారులకు గౌరవంతో కూడిన సేవలను అందించటమే ప్రభుత్వ లక్ష్యమని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట మండ లం, చిల్లకల్లు గ్రామంలో గ్రామానికి చెందిన అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగో పాల్ (తాతయ్య) వారి ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను స్వయంగా అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన ఆరుగురు వివిధ అనారోగ్యాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితుల బిల్లులను స్థానిక నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందిం చిన ఆయన, తమ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయిం చారు. శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూ రైన చెక్కులను ఆరుగురి ఇళ్లకు వెళ్లి స్వయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడు తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నా మని, పేదలకు వైద్య సహాయం అందించ డంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపా రు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి విశ్వనాథం, తాళ్లూరు వెంకటేశ్వర్లు, ముత్తినేని అశో క్, రావూరి శ్రీనివాసరావు, మల్లెబోయిన జ్వాలా, జగ్గయ్యపేట మండల సమైక్య అధ్యక్షురాలు నాయిని రజిని, డోగుపర్తి నాగభూషణం, పసుమర్తి మహేష్, కారుపాటి వినోద్ (పండు), నీటి సంఘం ప్రెసిడెంట్ గాలం కృష్ణ, ఆలూరి రమణ, గాలం నాగేశ్వరరావు, ఎనికె గోపి, పాము సుధీర్, పాము మహేష్, వేల్పుల విజయ్ కుమార్, రోళ్ళకంటి వరబాబు, షేకు ఘఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచింపజేసిన సైన్స్ ఎగ్జిబిషన్లు నగరంలో ఘనంగా సైన్స్ డే







ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం : మచిలీపట్నం టౌన్ సైన్స్ డే సందర్భంగా నగరం లోని పలు విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థులను ఆలోచింపజేశాయి ఆయా విద్యాసంస్థల్లోని విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి ఆలోచింపజేశాయి నగరంలోని జవ్వారుపేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు దాదాపు 200 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు వీటిలో ముఖ్యంగా సైన్సు సాంకేతిక ఆహార పర్యావరణ పరిరక్షణ ఏఐ రోబోటిక్ టైమ్ అండ్ డిస్టెన్స్ మిషన్ వంటి ప్రాజెక్టులు విద్యార్థులను ఆలోచింపజేశాయి ఈ సైన్స్ ఎగ్జిబిషన్ను హిందూ అను బంధ విద్యా సంస్థల కమిటీ సభ్యులు జంటకుర్తి ప్రసాద్ డైరెక్టర్ డాక్టర్ టి అన్నపూర్ణ ప్రారం భించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత అధునాతన యుగంలో సైన్స్ కు మరింత ప్రాధాన్యత పెరిగిందని విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు అలాగే స్కూల్లో ఎల్కేజీ యూకేజీ చదువుతున్న చిన్నారులతో ఎక్స్ ప్రొసీవ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ఈ ఈ ఎల్ ఎల్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ సందర్భంగా చిన్నారులు పలు పళ్ళు కాయలు కూరగాయలు తదితర వేషధారణలో వాటి ప్రాధాన్యతను ఇంగ్లీషులో వివరించారు ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ ఎం సత్యనారాయణ అభినందించారు కార్యక్రమాలను హిందూ విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది పర్యవేక్షించారు ఫోటో పళ్ళు కాయల వేషధారణలో చిన్నారుల ప్రదర్శన ఎగ్జిబిషన్లో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న దృశ్యం.

# పెన్షన్లను పంపిణీ చేసిన మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను శనివారం ఉదయం మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య లబ్ధిదారులకు అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫించన్ పథకంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణం లోనివిలియం పేటలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య అర్హులైన వారికి ఫించన్ నగదును అందించడం జరిగింది.ఈ సందర్భంగా యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి వర్యులు నారా లోకేష్ లు రాష్ట్రంలో పేదలకు జీవన భృతి మెరుగు పరచడం కోసం అర్హులను గుర్తించి,వారికి ఇంటింటికి ఒక్కటవ తారీఖు కన్న ముందు రోజే ఫించన్ నగదు అందించడం ఫించన్ అందుకుంటున్న లబ్దిదారులు ప్రభుత్వం పట్ల, స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య),కెడిడిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం ల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నకిరికంటి వెంకట్,తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు మారేపల్లి శౌరీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

ఆదివారం 1, మార్చి 2026


## కన్నుల పండుగగా కనకదుర్గ అమ్మవారి కళ్యాణ మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఎడ్ల బజారు లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. ఈవో ఎన్ సతీష్ కుమార్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తులా రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవం లో భాగంగా జరిగిన కుంకుమ పూజలో పాల్గొన్న మహిళ భక్తులకు రవికల వస్త్రాలు, కుంకుమభరిణిలు అందజేశారు. కల్యాణ మహోత్సవం అధ్యయంతం బాణసంచా కాల్పులు, జాతర మహోత్సవం అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్టీలు గంధం రాజ రాజేశ్వరి, భాస్కర పవన్, మాడుగుల రమణమ్మ, చిప్పాడ లక్ష్మి, సుధా కాంతారావు, కొండేటి పుల్లారావు, సిడగం లక్ష్మి, అమలాపురపు దేవి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు దాసరి సత్యనారాయణమూర్తి, గవ ర యుగంధర శేషగిరిరావు, వీర శ్రీనివాసరావు, బోనం వెంకటనారాయణ, సిబ్బంది సిహెచ్ రాంబాబు, కే సత్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హౌస్ టాక్స్ వసూళ్ల పెంపుపై ప్రత్యేక చర్యలు

–రావులపాడు గ్రామంలో స్వయంగా పాల్గొన్న ఎంపీడీఓ.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రావులపాలెం మండలంలో హౌస్ టాక్స్ వసూళ్లు తక్కువగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ముఖ్యంగా ఈతకోట, దేవరపల్లి గ్రామాల్లో హౌస్ టాక్స్ కలెక్షన్ పెంపు కోసం తీసుకోవాల్సిన యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి పన్నుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం, బకాయిల వివరాలను గుర్తించి త్వరితగతిన వసూలు చేయడం, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రావులపాడు గ్రామంలో హౌస్ టాక్స్ వసూళ్ల కార్యక్రమం లో ఎంపీడీఓ స్వయంగా పాల్గొన్నారు. పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పన్ను వసూలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు గ్రామాభివృద్ధికి పన్నులు చెల్లించడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓ వీరేష్, సర్పంచ్ మట్ట సత్య దేవి, పంచాయతీ కార్యదర్శి వీరమాత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రంగా మార్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను సమూలంగా తొలగించి తద్వారా ప్రజలకు పారిశుద్ధ్యం పై మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి తదనుగుణంగా గ్రామాలన్నీ స్వచ్ఛ గ్రామాలుగా ఉండాలనే సంకల్పంతో స్వచ్ఛ రదాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజలు వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను ప్రభుత్వం నిర్దేశించిన రేటుకు స్వచ్ఛ రథం వద్ద అందించి ఆ రేటుకు సమాన రీతిలో నిత్య ఆవసరాలను పొందవలసిందిగా తెలియజేసారు. ఈ కార్యక్రమం వలన ప్రజలకు వారి వద్ద ఉన్న ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ మరియు ఇతర వ్యర్థాల వలన ప్రత్యక్షంగా లబ్ధి చేకూరడమే కాకుండా గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంటాయని, ఈ కార్యక్రమమునకు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొటారు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, కూచిపూడి లక్ష్మణ రావు, ఇందుగుల రామకృష్ణ, కూచిపూడి హనుమంతురావు, చెవ్వూరి రాము, అన్నమరెడ్డి రమణ, దండమూడి శేషు, నామా నరేంద్ర, కోర్లపాటి దత్తుడు, కైగాల శ్రీను, అన్నమారెడ్డి సత్తిబాబు, అన్నమారెడ్డి సోమశేఖర్, తిగిరిపల్లి కనకరత్న, మద్దూకూరి శంకరం, ఉప్పులూరి రమేష్, దుగ్గిరాల జగదీశ్, కొప్పాక జవహర్, ఎలుగుబంటి బాలకృష్ణ, నీరుకొండ రమేష్, పాల చంద్రరావు తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ జి రాంజీ పథకంపై గ్రామసభలు

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఇక భారత్ వికాస్ జి రాంజీ పేరు తో నిర్వహిస్తారని తాళ్లపూడి ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి వెల్లడించారు. ఆ పథకం ద్వారా జరిగే పనులు, కలిగే లబ్ధి, ఇతర ప్రయోజనాలు, వాటి నిర్వహణ వంటి అంశాలను మార్పు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఇక పై ఈ పథకం కొనసాగుతుందన్నారు. ఈ పథకం కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామ గ్రామాన సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ తో పాటు ఏ.పి.ఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల కళ్ళల్లో ఆనందాలు వెల్లివిరియాలని ముందుకెళ్తున్నాం

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

పెన్షన్‌దారుల కళ్ళల్లో ఆనందాలు వెల్లివిరియాలనే ఆకాంక్షలకు అద్దంపట్టేలా ముందుకెళుతున్నామని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే ప్రతినెలా నిర్దేశిత సమయానికే పెన్షన్ సొమ్ములు పంపిణీ చేస్తూ వస్తున్నామని వారు వెల్లడించారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. దీనిలో భాగంగా శనివారపు పేట హైస్కూల్ రోడ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసి విజయవాడ జోన్ – చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం లబ్దిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళిన ఎంపి, ఎమ్మెల్యేలు,వారికి పెన్షన్ సొమ్ములు పంపిణీ చేశారు. వారి బాగోగులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరూ అధైర్యపడొద్దని అన్నివిధాలా అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ సామాజిక భద్రతా పెన్షన్‌ల అమలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. తమకొచ్చే సొమ్ముల కోసం పెన్షన్‌దారులెవ్వరూ ఎదురు చూస్తూ ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రతినెలా లబ్ధిదారుల ఇళ్ళవద్దే పెన్షన్ సొమ్ములు అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామన్నారు. దీంతో అర్హులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఆ ఘనత సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లకే దక్కుతుందన్నారు. ఒకటో తారీఖు ఆదివారం వస్తే ముందుగానే పెన్షన్ సొమ్ములు పంపిణీ చేస్తున్నామన్న ఆయన, దీంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం నిండిందన్నారు. ఒకపక్క ధరల నియంత్రణను అమలు చేస్తూనే మరోపక్క సంక్షేమ కార్యక్రమాలను పుష్కలంగా అమలు చేస్తూ వస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అమలయ్యేందుకు కూటమి నాయకులు శ్రమి స్తున్నారన్న ఆయన, గత వైసిపి ప్రభుత్వ హయాంలో చేసేసిన అక్రమాలు, అకృత్యాలను కొనసాగించేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తోన్న పలువురు క్రిమినల్స్ ఆటలు కట్ అయ్యాయని స్పష్టం చేశారు. అటువంటి వారి పట్ల ప్రజలు కూడా అప్రమత్తతతో వ్యవహ రించాలని ఆయన సూచించారు. కార్యక్రమం లో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబో యిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళ పల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాసరావు,టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, కో– ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ బోర్డు మెంబర్ లంక పల్లి మాణిక్యాలరావు, కార్పొరేటర్ గునిపూడి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి శ్రీనివా స్,డివిజన్ ఇంచార్జ్ చేకూరి గణేష్, కో ఇన్చార్జ్ కొట్టు శ్రీను, సోమి శెట్టి రాము, కడియాల విజ యలక్ష్మి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, బయ్యారపు కుటుంబరావు, శుభా మాలిక్ జనసేన నాయకులు లోవరాజు ,బిజెపి నాయకులు నడపన భాస్కరరావు, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జగదాంబ అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న కరణం కుటుంబ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



జీలుగుమిల్లి గ్రామంలో వెలిసిన శ్రీ జగదాంబ అమ్మవారి 69 వ వార్షిక ఉత్సవ సందర్భముగా, ఆలయ అభివృద్ధర్థం , గ్రామ శ్రేయస్సు కొరకు, మన పోలవరం మ్మెల్యే చిర్రి బాల రాజు, గడ్డమణుగు రవి కుమార్ ఆధ్వర్యంలో, ఆలయ వ్యవస్థాపకులైన గడ్డమణుగు సత్యనారాయణ మూర్తి (కరణం గారు) కుటుంబ సభ్యులు గడ్డమణుగు సుబ్రహ్మణ్య శర్మ, ఛాయా నాగ లక్ష్మి దంపతులు , గడ్డమణుగు రవి కుమార్, గీత మంజరి దంపతులు, గడ్డమణుగు శేష విజయ్ కుమార్, లక్ష్మి దంపతులు, గడ్డమణుగు శివకుమార్, శారద దంపతులు ఆలయ ప్రాంగణములో ఈ రోజు ఎంతో శక్తి వంత మైన శ్రీ చండీ సప్తశతి పారాయణము, భగవతి పూజ, విశేష పూజ ద్రవ్యాలతో, పుష్పాలతో, ఫలాలతో, ఎంతో భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవముగా నిర్వహించినారు. ఈ కార్య క్రమములో కరాటం సాయి, శిరీష దంపతులు, కరాటం గీత , హైదరాబాద్ నుండి ప్రత్యేకముగా ఈ పూజ నిమిత్తం పద్మ , వసుంధర , రాధారాణి , సరసిజ , భాగ్య లక్ష్మి ,విజయలక్ష్మి వచ్చి ఈ పూజ కార్యక్రమములో పాల్గొన్నారు . ఈ పూజకార్యక్రమమును జీలుగుమిల్లి గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో వీక్షించి జగదాంబ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## ముందుగానే ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి–ఏటపాక

మండలంలోని గన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను ముందుగానే ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పాల్గొని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పెన్షన్ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ జయ పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసిపి ముఖ్య నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆకర్షితులై పోలవరం మండలానికి చెందిన పలువురు కీలక వైసీపీ నాయకులు ఈరోజు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన ప్రముఖులు అల్లు జగన్ మోహన్ రావు,నగినడి సత్యనారాయణ, నగినడి ఆంజనేయులు, సానపతి రాంబాబు, బోనుమద్ది సత్యనారాయణ,మదేపల్లి నరేష్ బాబు,కుప్పల సతీష్,మాదేపల్లి కనకదుర్గ ప్రసాద్,మార్పినాడి పోసరావు,మాదేపల్లి సత్యా మణికంఠ,మండిగా సత్య గణేష్ వారి కుటుంబలు ఏలూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్ట మహేష్ కుమార్, జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరుతున్నట్లు నాయకులు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ చేరికతో పోలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అయిందని బొరగం శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో పోలవరం మండలం పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ, బుట్టాయగూడెం మండలం పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో ప్రమాణాలు పాటించాలి

- జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం నుండి పట్టిసీమ వరకు నిర్మాణం కాబోతున్న 365బీబీ జాతీయ రహదారి పనుల పరిశీలన
- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలంలోని తాటియాకులగూడెం నుండి పట్టిసీమ వరకు నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న 365బీబీ జాతీయ రహదారి పనులను శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా పరిశీలించారు. రహదారి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల ప్రయాణ సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారి నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నాణ్యతలో లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యత, లేయరింగ్ విధానం, డ్రైనేజీ వ్యవస్థ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ రహదారి పూర్తయితే తాటియాకులగూడెం, పట్టిసీమ పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, వాణిజ్య, వ్యవసాయ రంగాలకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా రోడ్డు నిర్మాణం జరగాలని ఆయన ఆకాంక్షించారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రతి అభివృద్ధి పనిలో పారదర్శకత మరియు నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పర్యావరణం పైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

### సీనియర్ హైకోర్టు న్యాయవాది తారక్ అభిలాష్

ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట



కామవరపుకోట మండలం, తడికలపూడి గ్రామంలోని కె ఆర్ ఆర్ బ్రైటమిండ్స్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు వివిధ రకాల సైన్స్ మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ సైన్స్ ప్రదర్శనను హైకోర్టు సీనియర్ న్యాయవాది తారక్ అభిలాష్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పారిశుధ్యం, పర్యావరణం, వ్యవసాయం వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులు చూపిన అవగాహన ప్రశంసనీయం. చిన్న వయసులోనే సమాజంపై ఇంత చైతన్యం కలిగి ఉండటం ఆనందదాయకం అని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన మోడల్స్ అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పారిశుద్ధ్యం, పచ్చదనం, వాతావరణ కాలుష్యం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మొబైల్ వినియోగం ప్రభావం, జంక్ ఫుడ్ దుష్ప్రభావాలు వంటి సమకాలీన అంశాలపై చిన్నారులు రూపొందించిన మోడల్స్ అందరినీ ఆలోచింపజేశాయి. అదేవిధంగా, ప్రదర్శనలో భాగంగా ప్రపంచ దేశాల కొత్త మరియు పాత కరెన్సీ నోట్లు, పోస్టల్ స్టాంపులు, పురాతన కాలానికి చెందిన నాణ్యాలు కూడా ప్రదర్శించబడ్డాయి. ఇవి విద్యార్థుల్లో చరిత్రపై ఆసక్తిని పెంచాయి. ఈ కార్యక్రమాన్ని మండలంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సందర్శించి ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అద్దంకి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్స్ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ డాక్టర్ కొర్రపాటి సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రవీన, ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

ఆదివారం 1, మార్చి 2026




## పిల్లల సంఖ్య పెంచకుంటే ఎలా?

**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

అంగన్వాడి కి వచ్చే పిల్లల సంఖ్య పెంచకపోతే ఎలా అని? కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం వీటి కోసం ఎంతో డబ్బు ఖర్చు పెడుతోందని, పిల్లల సంఖ్య పెరగకపోతే అంగన్వాడీ కేంద్రాల సంఖ్య తగ్గించేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

**బీసీ కాలనీ లో పింఛన్ల పంపిణీ :** అన్నదేవరపేట గ్రామానికి వచ్చిన ఆయన బెడ్ రీడింగ్ పింఛన్ ను అందచేశారు. ఈ సందర్భన్గా ఎమ్మెల్యే ముప్పిడి మాట్లా డుతూ, ఒకేసారి పెంచిన పింఛను మొత్తాన్ని అందించిన ఘనత తమ ఎన్డీయే ప్రభుత్వానిదే నని అన్నారు. ఎన్డీయే కూటమి నాయకులు కోటూరు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్ర, కుచిపూడి గణపతి, కూచిపూడి లక్ష్మణ రావు, ఇందుగుల రామకృష్ణ , చెవ్వూరి రాము, ఎలుగు బంటి బాలకృష్ణ, పలుగ్రామల టీడీపీ ప్రముఖులు పాల్గొన్నారు.

## నాలుగు భాషల్లో నాలుగు ప్రథమాలు

### ఆగిరిపల్లి మండలానికి భాషోత్సవాల్లో ఘనవిజయం

**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**



ఏలూరులోని డి.ఎం.సి ఫంక్షన్ హాల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్ (భాషోత్సవాలు)లో ఆగిరిపల్లి మండల విద్యార్థులు నాలుగు భాషలలో నాలుగు విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి ప్రత్యేక ప్రతిభ చాటారని మండల విద్యాశాఖాధికారి హేబేలు తెలిపారు. తెలుగు సెకండరీ స్థాయి వక్తృత్వ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శోభనాపురం విద్యార్థిని ఎన్. హేమశ్రీ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అదే పాఠశాల హిందీ రోల్ ప్లే విభాగంలో ఉత్తమ ప్రదర్శనతో ప్రశంసలు అందుకుంది. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సీతారామపురం విద్యార్థిని ఎస్. అశ్విని తెలుగు పద్యపఠనంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఈదర మెయిన్ విద్యార్థిని డి. సంకీర్తన ప్రథమ స్థానాన్ని అందుకుంది. ఉర్దూ గజల్స్ విభాగంలో ఏపీ రెసిడెన్షియల్ (మైనారిటీ గర్ల్స్) బొద్దనపల్లి విద్యార్థిని సయ్యద్ ఆయేషా సిద్ధికా ప్రథమ స్థానం సాధించి మండలానికి గౌరవం తీసుకువచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు హేబేలు, కె. ఆనంద్ కుమార్ అభినందించారు. గైడ్ టీచర్లు యామిని కృష్ణ ప్రియ, శ్రీమతి లీలా కుమారి, శోభనాపురం ఉపాధ్యాయులు, బొద్దనపల్లి ప్రధానోపాధ్యాయురాలు గీతాంజలి, సీతారామపురం ఉపాధ్యాయిని కృపావతి, ఈదర మెయిన్ ఉపాధ్యాయులు ఆర్. వెంకటేశ్వరరావు సేవలను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. నాలుగు భాషా విభాగాల్లోనూ ఆగిరిపల్లి మండల విద్యార్థులు ప్రతిభ కనబరచడం మండలానికి గర్వకారణమని అధికారులు పేర్కొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సైన్స్ డే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థులు తమ అద్భుతమైన సృజనాత్మకత, ఆలోచనా శక్తి మరియు శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శిస్తూ ఎంతో ప్రతిభ చూపారని కరస్పాండెంట్ వివి అనీష్ తెలిపారు. వారి వినూత్న ఆలోచనలు, ప్రాయోగిక నమూనాలు మరియు పరిశోధనాత్మక ప్రాజెక్టులు అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు తయారు చేసిన రోబో ప్రాజెక్టు, సోలార్ సిస్టం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి. వి. అనీష్ విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత కొత్త ఆవిష్కరణలు చేయాలని, శాస్త్ర రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆత్రేయపురంలో సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



ఆత్రేయపురం మండలంలోని ఆత్రేయపురం గ్రామం చినపేటలో మార్చి నెలకు సంబంధించిన సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ హాజరై లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ పథకాలు నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ సమయానికి అందేలా గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఆర్.వి.వి.ఎస్. ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 3వ తేదిన భీమేశ్వరస్వామి ఆలయం మూసివేత

### కార్యనిర్వాహణాదికారాణి దుర్గా భవాని



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామంలో గల శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా వచ్చే నెల మార్చి 3 వ తేదిన మూసివేయ నున్నట్లుగా ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు దుర్గాభవాని పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానంలో మంగళవారం క్రేతు గ్రస్త చంద్రగ్రహణం సందర్బముగా ఉదయం స్వామివారి దర్శనాలు,నిత్య కైంకర్యాలు నిర్వ హించి అనంతరం ఉదయం 8 గంటలకు ఆలయం మూసి వేయబడుతుంది పేర్కొన్నారు. అలాగే 4వ తేది బుధవారం ఉదయం సంప్రోక్షణ ,నిత్య కైంకర్యాలు అనంతరం. భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతి ఇవ్వబడునని కావున భక్తులు గమనించాలని ఈసంధర్బంగా ఆలయ ఈవో దుర్గా భవాని తెలియజేసారు.

# నిడదవోలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 17 నెలల్లో సమిశ్రగూడెంలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని వెల్లడి
- నియోజకవర్గంలో రూ. 28 కోట్ల శాస్కి నిధులతో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ
- మంత్రి కందుల దుర్గేష్

**ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు**

నిడదవోలు నియోజకవర్గాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం సమిశ్రగూడెం లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన గత 17 నెలల కాలంలో సాధించిన ప్రగతిని వివరించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో జరిగిన పనులను మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా వెల్లడించారు. సమిశ్రగూడెం గ్రామంలో రూ. 50 లక్షల విలువైన సీసీ రోడ్లు, రూ. 12 లక్షలతో గోకులం షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. శివాలయం ఆధునికీకరణకు రూ. 1.25 కోట్లు మంజూరు చేయించామన్నారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు రూ. 30 లక్షలు కేటాయించడమే కాకుండా, నిడదవోలు పట్టణంలోని రెండు ప్రధాన డ్రైన్ల కోసం రూ. 1 కోటి మున్సిపల్ నిధులు సాధించామని పేర్కొన్నారు.'పల్లె పండుగ' 1, 2 విడతల్లో రూ. 20 కోట్లతో గ్రామీణ లింకు రోడ్లు నిర్మించామన్నారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో రూ. 28 కోట్ల శాస్కి నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం ఇవి టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. అర్హులకు రూ. 10 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి సొంత భవనం ఏర్పాటుపై వ్యవసాయ మంత్రితో చర్చించామని, దానికి సూత్రప్రాయంగా అంగీకారం లభించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అలాగే పీఏసీఎస్ శాశ్వత భవన నిర్మాణం, పుంత రోడ్ల అభివృద్ధి, ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. 2019-24 మధ్య గత ప్రభుత్వంలో మచ్చుకైనా కనిపించని అభివృద్ధి, నేడు సీఎం చంద్రబాబు నాయుడు చొరవ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో సాధ్యమవుతోందన్నారు. నిడదవోలు ముఖ చిత్రాన్ని మార్చేందుకు కూటమి నాయకులమంతా కలిసి కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.



## పేదల సేవలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం

**నియోజకవర్గ వ్యాప్తంగా పింఛన్ లబ్ధిదారులకు రూ.18.26కోట్ల పంపిణీ - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం పేదల సేవలో ముందుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రతీ నెలా ఒకటో తేదీన పింఛన్లను అందించడం, ఒకటో తేదీన సెలవు అయితే అంతకు ముందు రోజే పింఛన్లను అందించడం వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రావులపాలెం మండలం రావులపాడులో శనివారం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. నాలుగు మండలాల్లో 57 గ్రామాలకు చెందిన 42వేల మందికి రూ.18.26కోట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దేశంలో అధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. రూ.4 వేలు పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదన్నారు. ప్రభుత్వ పరంగా పేద వర్గాలకు నేరుగా నగదు అందిస్తున్న అతి పెద్ద కార్యక్రమం దేశంలో ఇదేనని అన్నారు. ఈనాడు పింఛన్లు అందు కున్న ప్రతీ ఒక్కరి కళ్లలో ఆనందం కనపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. రూ.3వేల పింఛను రూ.4వేలకు జరిగిందన్నారు. దివ్యాంగుల పింఛను రూ.6000, మిగిలినవారికి సైతం రూ.10వేలు, రూ.15వేల వరకూ పెంచిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. స్పౌజ్ పింఛన్లు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీలో పాల్గొన్న నాయకులకు, ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టైలర్స్‌కు ప్రభుత్వం జీవనోపాధి కల్పించాలి



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

కుట్టు మిషన్ నిర్మాత విలియమ్స్ హౌ జయంతి సందర్భంగా తాళ్లపూడి మండల టైలర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. జిల్లా టైలర్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ వంబోలు పోసిబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందు గా విలియమ్స్ హౌ చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. రెడీ మెడ్ దుస్తుల కారణంగా టైలర్స్ కు జీవనోపాధి కోల్పోయారని వారికి ప్రభుత్వం సహాయం చేయాలని 50 వయస్సు వచ్చేసరికి వారికి కంటి చూపు తగ్గి పని చేసుకోలేక పోతున్నారని వారికి ప్రభుత్వం 50సంవత్సరాలు వయస్సు వారికి చేనేత కలకు ఇస్తున్న పింఛన్ టైలర్స్ కు ఇవ్వాలని పోసిబాబు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సుబ్రమణ్యం, రామాంజనేయులు, కిషోర్, కుప్పల గణపతి, మట్టపర్తి వెంకటేశ్వరరావు, వీరస్వామి, కోదాటి అరుణ్ కుమార్ పాతూరి మోది రాజు, కొండేటి తిరుమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**



గత కొన్ని ఏళ్లుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒకటో తారీకున లబ్ధిదారుల ఇళ్లకు తీసుకొని వెళ్లి ఇచ్చేవారు. మార్చి నెల ఒకటో తారీకు ఆదివారం కావడంతో, ఎన్డీఏ ప్రభుత్వం ఆలోచించి ఉద్యోగుల సెలవుకు ఇబ్బంది లేకుండా ఫిబ్రవరి 28వ తేదీన అనగా శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచన మేరకు మండలంలోని అన్ని పంచాయితీల్లో ఫించన్ల పంపిణీని శనివారం సచివాలయం సిబ్బంది మొదలు పెట్టారు. విఆర్ పురం వద్ద ఇంటింటికీ పంపిణీ చేసే ఫించన్లు ను మండల టీడీపీ నాయకులు ఆచంట శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, రంపచోడవరం నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, ఎంపీడీవో ఇమ్మానియేల్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో అందుబాటు లేకపోవడం తదితర కారణాలతో 31న పింఛన్ అందుకోలేని వారికి, మార్చి 2న (సోమవారం) నగదు అందించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేశారు. ఒకటో తేదీ రాక ముందే లబ్దిదారులు పింఛను అందుకోవటంతో వారి మొహంలో చిరునవ్వు చిందించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## "ఆకాశమే హద్దుగా 'సన్‌రైజ్ 2కె26' సంబరాలు"

**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామ సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక--సాంస్కృతిక సదస్సు "సన్‌రైజ్ 2కె26" శుక్రవారం ఘనంగా ముగిసింది. గురువారం నిర్వహించిన సాంకేతిక పోటీల్లో పేపర్ ప్రదర్శనలు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రాజెక్ట్ ప్రదర్శన వంటి విభాగాల్లో రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. నాగ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు అభినందనీయం అన్నారు. శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఏకనృత్యం, సమూహ నృత్యం వంటి విభాగాల్లో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విజేతలకు కళాశాల సీఈఓ ఎమ్. తేజ్ సాయి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, ఆయన తనయుడు తరుణ్, సినీ గాయని శ్రీలలిత హాజరై తమ గేయాలతో విద్యార్థులను అలరించారు. విద్యార్థుల హర్షధ్వానాల మధ్య కార్యక్రమం ఆకాశమే హద్దుగా సాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఆర్. వెంకట్రావు, అకాడమిక్ డైరెక్టర్ జి. సాంబశివరావు, సాంస్కృతిక ఇన్‌చార్జి డి. కైలాశరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన నోబెల్ ప్రైజ్ విజేత సర్ సి.వి.రామన్, ప్రతిష్టాత్మక రామన్ ఎఫెక్ట్ ని కనిపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ హైస్కూల్ హెచ్. ఎం. ముత్యాల చిట్టిబాబు, స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహాసభల్లో గోదావరి కవికి మూడు విభాగాల్లో సత్కారం

**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**



అమలాపురం కిమ్స్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన మూడవ ప్రపంచ మహాసభల్లో రామచంద్రపురంకు చెందిన విద్యావేత్త, తెలుగు అధ్యాపకులు, గోదావరి కవి డా. ర్యాలి శ్రీనివాసు మూడు విభాగాల్లో ప్రతిభ కనబరిచి సత్కారం పొందారు. ఈ సందర్భంగా కవి డా.ర్యాలి శ్రీనివాసువిడుదల చేసిన ప్రకటనలో వివరాలు తెలియజేశారు. తెలుగు భాష నాడు నేడు అంశంపై సదస్సుకు అధ్యక్షులుగాను అలాగే ప్రస్తుత సమాజంలో ప్రసార మాధ్యమాల నిర్వహణ, సమాచార నిక్షిప్తత, సమస్యలు, ప్రయోజనాలు వంటి విషయాలపై ప్రసంగించానని తెలిపారు అదేవిదంగా ప్రపంచ సభల కవి సమ్మేళనంలో పాల్గొని రాత్రికేం తెలుసు శీర్షికన కవిత చదివానని వివరించారు. ఈ సందర్భంగా మూడు సదస్సు ల లోనూ సత్కారం అందుకున్నట్టు చెప్పారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వపు రిజిస్ట్రార్ ఆచార్య డా. గౌరీ శంకర్, డా, తరపట్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు పినిపే సత్యనారాయణ, మెహర్ సుజాత , తిలక్ లతో బాటు, కవులు అభినందించారు.. గోదావరి కవి ప్రపంచ సభలలో ప్రతిభ కనబరచడంపై మోరంపూడిలోని జాస్తి బుల్లెమ్మాయి విద్యాసంస్థల డైరెక్టర్ చిట్టూరి వెంకటేశ్వర రావు, సాహితీ గోదావరి సంస్థ సభ్యులు అభినందనలు తెలిపి నట్లు శ్రీనివాసు పేర్కొన్నారు.

## ఏ ఐ టెక్నాలజీతో ప్రపంచంలో పెను మార్పులు : సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ ) టెక్నాలజీతో సమాజంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులందరూ తమ మేధస్సుకు పదును పెట్టాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఏ ఐ కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రపంచ సాంకేతికతలో పెను విప్లవాన్ని సృష్టిస్తున్న ఏఐ టెక్నాలజీ కి అనుగుణంగా డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులను టెక్ మెరికల్లా మార్చే లక్ష్యంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రాపురంలోని వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఏ ఐ వర్క్ షాప్ ఏర్పాటు చేసారు. టెక్ దిగ్గజాలైన డా. డి .వి . రమణ , డా. కళ్యాణ్ కుమార్ సర్వేపల్లి, కిరణ్ కుమార్ , మనవాసి భాస్కర్ నేతృత్వంలో జరిగిన ఒక రోజు ఏఐ అవగాహన కార్యక్రమానికి వివిధ కళాశాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏఐ తీసుకొస్తున్న పెను మార్పులు, భవిష్యత్తులో ఏ ఐ వినియోగం అంశాలపై ఈసంధర్భంగా వివరించారు. సాధన ద్వారానే శోధన అనే ఇతివృత్తం ఆధారంగా ఏర్పాటు చేసిన ఈ విశేష కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, టీడీపీ పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

## అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో పెన్షన్ వల్ల ఉపయోగం ఉందా, ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, మార్చి నెల ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 28వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో జూటూరు పెద్దక్క అనే దయాలసిస్ లబ్ధిదారురాలికి పెన్షన్ కింద 10 వేల రూపాయలను, బండి రోగప్ప అని లబ్ధిదారుడికి వృద్ధాప్య పెన్షన్ 4,000, బండి లక్ష్మీదేవి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, పి.సింహకు వికలాంగుల పెన్షన్ 6,000 రూపాయలు, జూటూరు కొండమ్మకి వితంతు పెన్షన్ 4 వేల రూపాయలను, కుమ్మర బాలాంజనేయులు అనే లబ్ధిదారుడికి వికలాంగ పెన్షన్ 6,000 రూపాయలు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ అందజేయడం పట్ల లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్ కుమార్, ఎంపిడిఓ దివాకర్, గ్రామ సర్పంచ్ సావిత్రి, ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, ఆర్ఐ సందీప్, మండల సర్వేయర్ రఘు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రిషి విద్యాలయంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం కార్యక్రమం



ప్రజాభూమి, ధర్మవరం
ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యా ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు ప్రదర్శన స్టాళ్లను సందర్శించి విద్యార్థుల ప్రతిభను ఆసక్తిగా వీక్షించారు. అన్ని విషయాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రయోగాలు, మోడళ్లు, చార్టులు, పాత్రాభినయాలు మరియు డిజిటల్ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ .. విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. సీఏఓ రవీంద్ర ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప మాట్లాడుతూ, "విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా భావన పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి ప్రతి విద్యార్థికి తన ప్రతిభను ప్రదర్శించే వేదిక కల్పించడం మా లక్ష్యమని తెలిపారు. ఏఓ రంగారెడ్డి ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కృషిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ.. టిడిపి నాయకుడు తలారి రమేష్ (వంట)



ప్రజా భూమి, ధర్మవరం
ఏపీలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ శరవేగంగా సాగుతోంది. రేపు(మార్చి1) ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే శనివారం ధర్మవరంలో పింఛన్లను పంపిణీ చేస్తున్నామని టిడిపి నాయకుడు తలారి రమేష్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని 32 వ వార్డులో టిడిపి నాయకుడు తలారి రమేష్ ( వంట) లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా తలారి రమేష్ మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు 32 వార్డులో శివరాం నగర్, గిర్రాజ్ కాలనీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద నేరుగా లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది అధికారులతో కలిసి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం కోసమే ప్రతి నిర్ణయం తీసుకుంటున్నారని తెలిపారు. సంక్షేమం మరియు అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా' కేవలం పింఛన్ పథకం మాత్రమే కాదని, ఇది ప్రతి బలహీన వర్గానికి ప్రభుత్వం ఇచ్చే భరోసా, ప్రతి కుటుంబానికి అండగా నిలిచే నమ్మకం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో 32 వార్డు ఇన్‌చా నాయకులు,, తలారి రమేష్, బాల నాగరాజు, కేతినేని ఆదినారాయణ, రాము, విజయ్, నాగేంద్ర, నారాయణస్వామి, నీలూరి చలపతి, కప్పల సుధాకర్, 32 వ వార్డు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాంచజన్యకు ఉత్తమ అవార్డు


## -విద్య నైపుణ్యమే కొలమానం

## -హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయ బృందం






ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని పాంచజన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు ఉత్తమ పాఠశాల అవార్డు దక్కింది. ఈ మేరకు ఎడ్యుకనెక్ట్ ఇన్ పాఠశాలకు ఉత్తమ అవార్డు సర్టిఫికెట్ను విడుదల చేసింది. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉత్తమ పాఠశాల అవార్డు



లభించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పాఠశాలలో స్థిరమైన విద్యా నైపుణ్యం, అంకితభావంతో కూడిన అధ్యాపకులు, విద్యార్థుల కేంద్రీకృత బోధనా పద్ధతులు, సమగ్ర అభివృద్ధికి నిబద్ధత ప్రత్యేకంగా నిలుస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 3,121 పాఠశాలల్లో పాంచజన్య పాఠశాల అత్యుత్తమంగా నిలిచిన సమగ్ర మూల్యాంకన ప్రక్రియ తర్వాత ఈ అవార్డును ప్రదానం చేసినట్టు తెలిపారు. ఈ విజయం బలమైన నాయకత్వం, వినూత్న అభ్యాస పద్ధతులు, క్రమశిక్షణా వాతావరణం, విలువల ఆధారిత విద్యపై దృష్టిని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఈ గౌరవం నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమిష్టి ప్రయత్నాలకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. బాధ్యతాయుతమైన, నమ్మకంగా భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అభ్యాసకులను పెంపొందించాలనే పాఠశాల లక్ష్యాన్ని బలోపేతం చేస్తోందన్నారు. అదే సమయంలో ఈ ప్రాంతం యొక్క విద్యా దృశ్యానికి సానుకూలంగా దోహదపడుతుందని శ్రీనివాసులు వివరించారు. కాగా పాంచజన్య పాఠశాల ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం వ్యక్తం చేసింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.

# గుర్తుతెలియని వృద్ధురాలిని ఆసుపత్రిలో చేర్పించిన పోలీసులు-ఆచూకీ కోసం యత్నాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద నిస్సహాయ స్థితిలో ఉన్న గుర్తుతెలియని వృద్ధురాలిని వన్ టౌన్ పోలీసులు చికిత్సల నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 60 ఏళ్ళ వయస్సు కలిగిన మహిళ మాట్లాడలేని పరిస్థితిలో ఉండగా సమాచారం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పరిస్థితి గమనించి వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతుండగా ఆచూకీ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు సీఐ రాజగోపాల్ నాయుడు తెలిపారు. ఆ వృద్ధురాలి ఆచూకీ తెలిసిన వ్యక్తులు వన్ టౌన్ సిఐ 9440796844 లేదా వన్ టౌన్ ఎస్ఐ 9063331221లను సంప్రదించాలని సూచించారు.

# చౌడమ్మ ఆలయానికి ఎమ్మెల్యే విరాళం రూ. లక్ష



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం రూరల్ మండల పరిధిలోని చలివెందల పంచాయతీలో నిర్మిస్తున్న చౌడమ్మ ఆలయానికి స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ మేరకు శనివారం విరాళం మొత్తాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ఈ విరాళం అందజేసినట్లు బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మండల టిడిపి కన్వీనర్ హెచ్. ఎన్.రాము, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ,ఎన్ పి కుంట
ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జడ్పీ హైస్కూల్ నందు హెడ్మాస్టర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరంజాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ పరికరాలతో ఎగ్జిబిషన్ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా, వారు తయారు చేసిన పరికరాల గురించి, వాటి పని విధానం గురించి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ కు మన జీవితంతో విడదీయరాని సంబంధం ఉందని, ఈరోజు మనం అనుభవిస్తున్న అన్ని రకాల సౌలభ్యాలు,సౌకర్యాలు సైన్స్ వల్లనేనని,అందుకు కృషిచేసిన శాస్త్రవేత్తలకు మనం రుణపడి ఉన్నామని, విద్యార్థులు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు శాస్త్రీయ అవగాహన కలిగి ఉన్నప్పుడే,సమాజంలోని మూఢత్వాన్ని తొలగించగలమని తెలిపారువిద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్‌ఫేర్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలకు అధ్యాపకులతో కలసి తిలకించారు. సాంకేతికతను అందిపు చ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి శివయ్య ముషీర్ శంకర్ రెడ్డి ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయిలో అభివృద్ధి చూపించండి

## -గుర్తించిన 13 రోడ్ల అభివృద్ధిపై ప్రణాళిక ఎక్కడ...

## -కౌన్సిల్ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు

## -నిబంధనల మేరకే ముందుకెళతామన్న చైర్మన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణ అభివృద్ధి కేవలం కాగితాలను కనిపిస్తోందే తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించడం లేదని, రెండు మూడు ప్రధాన రహదారులు రోడ్లు వేస్తే అభివృద్ధి అనిపించుకోదని, నిజంగా అభివృద్ధి చేయాలంటే తొలుత మురికి వాడలను అభివృద్ధి చేసి గొప్పలు చెప్పుకోవాలని వైసిపి కౌన్సిలర్లు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 19 అంశాలతో కూడిన అజెండాతో పాటు 2 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. అజెండాపై కౌన్సిల్లో సమగ్రంగా చర్చించారు. ఇందులో రోడ్ల విస్తీర్ణకు సంబంధించి అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ప్రతిపక్ష కౌన్సిలర్ శివ 18 నెలల క్రితం పట్టణంలో 13 రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారని, ఇప్పటివరకు ఈ రోడ్ల అభివృద్ధి కోసం ఎటువంటి ప్రణాళికలుగా సిద్ధం చేయకుండా తెలుగు తల్లి విగ్రహం నుంచి ముద్దిరెడ్డిపల్లి మీదుగా జాతీయ రహదారి కలుపుతూ 80 అడుగుల రోడ్డు విస్తరణ చేసి వేస్తామని చెప్పడం ఎవరిని మభ్యపెట్టడానికని



నిలదీశారు. ఈ ప్రాంతంలో నివాస ముంటున్న ప్రజల అభిప్రాయ సేకరణ సైతం చేపట్టకుండా ఏ విధంగా ముందుకెళుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ వివరణ ఇస్తూ నిబంధనల మేరకే ముందుకు వెళ్తామని, రోడ్డు విస్తరణలో భాగంగా నష్టపోయే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు. దీంతో పాటు రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉన్న ఎం.ఎఫ్ రోడ్ విస్తరణతో పాటు ధనలక్ష్మి రోడ్డు సైతం విస్తరణ చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం ప్రకటించిన రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలంటే దాదాపు రూ. 1000 కోట్లు అవసరం అవుతుందని, అప్పులు చేసి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏముందని శివ పేర్కొన్నారు. దీనిపై అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో కౌన్సిలర్ శివ సభను వాక్ అవుట్ చేసి వెళ్ళిపోయారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున వివరణ ఇస్తూ పురపాలక సంఘంలో అందుబాటులో ఉన్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పురపాలక సంఘంలో గతంలో కేవలం పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి కోసమే అప్పులు చేయడం జరిగిందని వివరించారు. తెలుగు తల్లి సర్కిల్ నుంచి ముద్దిరెడ్డిపల్లి మీదుగా జాతీయ రహదారి కలుపుతూ ఏర్పాటు చేస్తున్న రోడ్డు సంబంధించి భవనాలు కోల్పోతున్న వారందరికీ నష్టపరిహారం చెల్లించడానికి అంచనాలు వేస్తున్నామన్నారు. ముద్దిరెడ్డిపల్లి రోడ్డు విస్తరణకు సంబంధించి తొలుత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరమే ఆర్ డి పి కి ఇవ్వాలని కౌన్సిలర్ జయప్ప సూచించారు. కౌన్సిలర్ షాజియా మాట్లాడుతూ, రైల్వే రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో ఎన్ని సమస్యలు ఎదురైనప్పటికీ ధైర్యంగా నిలబడి దాదాపు 70 శాతం పనులు పూర్తి చేయడంతోనే రైల్వే రోడ్డు విస్తరణ సాధ్యమైందన్నారు అనంతరం అజెండాలోని అన్ని అంశాలను ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రశ్నించే తత్వంతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెంకటరమణ సూచించారు. శనివారం పట్టణంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ, ప్రశ్నించడం అనే ప్రక్రియ అనేక ఆవిష్కరణలకు కారణం అవుతుందన్నారు. ప్రశ్న ఆలోచన దృక్పథాన్ని మెరుగుపరిచి , లోపాలను సరిదిద్ది నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుందని తెలిపారు. థామస్ ఆల్వా ఎడిసన్ వందలసార్లు ప్రయోగంలోని లోపాలను సవరించుకోవడం వల్ల వెలుగునిచ్చే బల్బు ఆవిష్కరించబడిందని పేర్కొన్నారు. పలు రోగాలకు జబ్బులకు మందులు కూడా ఇదే విధంగా ఆవిష్కరించబడ్డాయని, మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ వినూత్న ఆలోచనలతోనే వైజ్ఞానిక అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. వైజ్ఞానిక అభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుతం అనుభవిస్తున్న సకల మానవ సౌకర్యాలకు మూల కారణం సైన్స్ అని, సైన్స్ లేకపోతే ఇలాంటి సామాజిక పరిణామం జరిగి ఉండేది కాదన్నారు. విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి మరిన్ని కొత్త ఆవిష్కరణలకు నడుంబిగించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలను కొనియాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రంలో చేసిన విశేషమైన కృషి గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం డాక్టర్ వెంకటరమణను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబలం , పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు అనిత వాణి, హరిత , బాలకృష్ణ, సిద్ధగిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుల ఔదార్యం అభినందనీయం

## -పోలీసులకు పానీయాలు, బిస్కెట్ల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్
విధి నిర్వహణలో ఉన్న పోలీసుల కోసం పట్టణంలోని ఇద్దరు యువకులు ముందుకు వచ్చి చల్లని పానీయాలు, నీరు, బిస్కెట్లు తదితర వాటిని సమకూర్చటం అభినందనీయమని వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ముక్కడిపేటకు చెందిన మహబూబ్ బాషా, రియాజ్ అనే యువకులు మండుటెండలో రోడ్లపై విధులు నిర్వహిస్తున్న పోలీసులు చూసి తమ వంతు సామాజిక బాధ్యతగా చల్లని పానీయాలు, బిస్కెట్లు, అరటి పండ్లు, ఖర్జూరాలు, నీరు సమకూర్చినట్లు సీఐ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ఆయా పానీయాలను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సిఐకు ఆ యువకులు అందజేశారు. తీవ్రమైన ఎండలో సైతం విధులు నిర్వహిస్తున్న పోలీసులను చూసిన ఆ యువకులు ఇలాంటి చర్యకు ముందుకు రావడం ఆ యువకుల్లో ఉన్న సామాజిక బాధ్యతను గుర్తుచేస్తోందని సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దాం

## -ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు





ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రజాస్వామ్యబద్ధంగా కార్మికులకు అవసరమైన హక్కుల సాధన కోసం సమైక్యంగా ఉద్యమి ద్దామని యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (యుటియుసి) ఆర్.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని షాదీ మహల్‌లో రెండో రోజు ఆర్ఎస్పీ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక చట్టాల్లో మార్పులు, ప్రైవేటీకరణ విధానాలు, కాంట్రాక్ట్ వ్యవస్థ పెరుగుదల వల్ల కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం ఐక్యతతో పోరాడితేనే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత సాధ్యమవుతాయన్నారు. పేదలకు ఉచిత విద్యా, వైద్యం ఇతర అవసరాలు తీర్చే ఆర్.డి.టి సంస్థలను ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో యుటియుసి కేంద్ర కమిటీ నాయకులు డ్రాగన్, రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులకు సుబ్బరాయుడు, ఆనంద్, అయ్యన్న, చంద్ర, నరేంద్ర, నరసింహులు, తిప్పన్న, ఊటుకూరు నాగరాజు, హనుమంతు, రఘు, బాబా ఫక్రుద్దీన్, కోటేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో తిరగలేక పోతున్నాం.... కుట్టు మిషన్లు ఇప్పించండి

## - చైర్మన్ ముందు వాపోయిన మహిళా కౌన్సిలర్లు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
మహిళలకు ఇప్పటివరకు కుట్టు మిషన్లు ఇవ్వకపోవడంతో వార్డుల్లో తాము తిరగలేక పోతున్నామని మహిళా కౌన్సిలర్లు చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ముందు వాపోయారు. శనివారం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ను ఛాంబర్ లో మహిళా కౌన్సిలర్లు కలిసి సమస్యను వివరించారు. కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం గత సంవత్సరం ఫిబ్రవరి నెలనుంచి మహిళలు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పంతో కుట్టులో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ సమయంలో శిక్షణలో పూర్తి అయిన అనంతరం టైలరింగ్ మిషన్‌లు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. దీంతో పురపాలక సంఘంలో దాదాపు 1500 మంది శిక్షణ తీసుకున్నారని, వారికి ఇప్పటివరకు మిషనులు ఇవ్వకపోవడంతో వారందరూ తమను ఎప్పుడు ఇస్తారని నిలదీస్తున్నారని చైర్మన్‌ముందు వాపోయారు. దీనిపై చైర్మన్ మాట్లాడుతూ, ఈ విషయంపై ఇప్పటికే అధికారులతో చర్చించామని ఏప్రిల్ మాసంలో వారందరికీ కుట్టు మిషన్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లతోపాటు మెప్మా డీఎంసీ గంగులయ్య పాల్గొన్నారు.

# ఘనముగా ప్రపంచ తెలుగు మహాసభలు- డాక్టర్ ఎన్ తులసి రెడ్డి



ప్రజాభూమి, కడప సిటీ :
ప్రపంచంలో 6806 భాషలు ఉన్నాయని,భారత దేశంలో 1652 భాషలు ఉన్నాయని అందులో మన మాతృభాష తెలుగు భాష ఒకటి ఒకటి అని, దీనిని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో,అమలాపురంలో కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో కళాశాల చైర్మన్,మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ చైతన్య రాజు అధ్యక్షతన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్,పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్,ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు,గరికపాటి నరసింహారావు,ప్రముఖ సినీ కవి తనికెళ్ల భరణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష మన వారసత్వపు ఆస్తి అని,దీనిని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన పవిత్ర బాధ్యత మన మీద ఉంది అన్నారు.ప్రపంచీకరణ నేపథ్యంలో పరాయి భాషకు కిరాయి మనుషులుగా మారిపోయి తెలుగు వద్దు ఇంగ్లీష్ వద్దు,అమ్మ వద్దు మమ్మీ ముద్దు, నాన్న వద్దు డాడీ ముద్దు అనే దుష్ట సంస్కృతి మన సమాజంలో రోజురోజుకు పెరిగిపోతోందని విచారం వ్యక్తం చేశారు. దీనికి తోడు గత వైకాపా ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జీవో 85 ఇవ్వడం చారిత్రక తప్పిదమని,ఆ జీవోను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వం కొనసాగించడం మరింత శోచనీయం అని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే అచిర కాలములో మధురమైన మన మాతృభాష తెలుగు భాష మృత భాషగా మారుతుందని ఆవేదన వెలుబుచ్చారు. శ్రీకృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని చెబితే నేటి పాలకులు దేశభాషలందు తెలుగు లెస్ అని చెప్పడం శోచనీయం అన్నా రు.శ్వాస, భాష ఒకటే. శ్వాస ఆగితే మనిషి చస్తాడు. భాష ఆగితే జాతి చస్తుంది. కాబట్టి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను వెంటనే రద్దు చేయాలని,ప్రాథమిక విద్యలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో ఇటు ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని,తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్యా ప్రవేశాలలో, ఉద్యోగాలలో రెండు శాతం అదనపు మార్కులు కలపాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అప్పుడే తెలుగు భాష రక్షింపబడుతుందని ఆయన అన్నారు..

# సచివాలయ ఉద్యోగుల సమయపాలన శూన్యం

## కేవలం పింఛన్లు పంపిణీ చేసేందుకే సచివాలయాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్వర్ మండిపాటు.



ప్రజాభూమి పోరుమామిళ్ల :
వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయాలు రెవిన్యూ మరియు గ్రామ పంచాయతీ వ్యవస్థకు ఆరవ వేలుగా ఉండి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ మండిపడ్డారు. 2009 రెండవసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రెవెన్యూ పాలనను సులభతరం చేసే దిశగా "మీసేవ" ఏర్పాటు చేసి దాని ద్వారా నామమాత్ర రుసుముతో రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రతి పత్రాన్ని సులభంగా పొందే విధంగా ఏర్పాటు చేసి మీసేవ కార్యకలాపాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అప్పటినుంచి 2019 వరకు మీసేవ ప్రజలకు సేవలు అందిస్తూ వచ్చింది. కానీ వైకాపా ప్రభుత్వం సచివాలయాలు ఏర్పాటు చేసి రకరకాల పేర్లతో దాదాపు 14 కొత్త ఉద్యోగాలను సృష్టించి మరల 50 ఇండ్లకు ఒక వాలంటీరుని ఏర్పాటు చేసి వీరందరితో మీసేవ ద్వారా ఒకరు చేసే పనిని 20 మందితో చేపిస్తూ, ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చు చేసిందని ఆయన దుయ్యబట్టారు. మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాలంటీర్ లను తొలగించి సచివాలయ ఉద్యోగులతో కేవలం పెన్షన్లు మాత్రమే పంపిణీ చేపిస్తూ! దొందు దొందే అన్న విధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు తప్ప, సచివాలయ ఉద్యోగులతో ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన మండిపడ్డారు. సచివాలయ ఉద్యోగులు సచివాలయాలకు ఎప్పుడు పోయినా ఉండరు సరి కదా! కనీసం సమయపాలన పాటించరు. ఎప్పుడు సచివాలయాలకు ప్రజలు వెళ్లిన, వారు లేరుబి వీరు లేరు ఆ అసిస్టెంట్ లేరు, వీఆర్వో లేరు ఇలా వారు వీరు లేరని చెబుతూనే ప్రజలను ఇబ్బంది పెడుతు, పదిసార్లు సచివాలయాలు చుట్టూ తిప్పిస్తూ కనీసం పెన్షన్లు కూడా సరిగా పంపిణీ చేయకుండా కొంతమంది ఉద్యోగులు సచివాలయాల వద్దకే పెన్షన్ దారులను కూడా పిలిపించుకుంటూ అధికారం చలాయిస్తున్నారు తప్ప వారితో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడైనా పెన్షన్లకు ఒక్కటే కాకుండా వారి ద్వారా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు అవసరం అయ్యే విధంగా విధులు కేటాయించి ప్రజలకు జవాబుదారీతనంగా ఉండేటట్లు ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ! "చారాణ కోడికి బారాణ మసాలా" అన్న చందంగా ఒకరు చేసే పనిని దాదాపు పది మందితో చేపిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా, ఇకనైనా కుదిరితే పూర్తిగా సచివాలయ వ్యవస్థను తొలగించడమా లేదా ప్రక్షాళన చేయడమా ఏదో ఒకటి చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గల్ఫ్ దేశాలకు వలస కార్మికులకు కడప పోలీస్ వారి సూచనలు

## అక్రమ ఏజెంట్ల ద్వారా గల్ఫ్ దేశాలకు అక్రమ పద్ధతిలో వెళ్ళడం నేరం

## ఆర్థిక సమస్యలతో బాధపడు తున్న అమాయక మహిళల ను టార్గెట్ చేసి గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేస్తున్న అక్రమ ఏజెంట్ల గురించి మాకు సమాచా రం తెలియజేయాలి - జిల్లా యస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

ప్రజా భూమి, కడప సిటీ:
జీవనోపాధి, ఉద్యోగం, వ్యాపారం మరియు ఇతర ప్రయోజనాల దృష్ట్యా గల్ఫ్ లేదా ఇతర దేశాలకు వెళ్ళదలచుకున్న జిల్లా వాసులు అక్రమ ఏజెంట్లు చెప్పిన మాటలు విని మోసపోవద్దని, ప్రభుత్వం ద్వారా నమోదు/రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా యస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.యస్. సూచించారు. ఈ మేరకు జిల్లా ఎస్.పి ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఏటా కొన్ని వేల మంది అమాయకులు కువైట్, సౌదీ, ఖతర్ ఇతర దేశాల నందు గృహ కార్మికులుగా,/ఇంటి పనిమనిషిగా, ఇతర ఉపాధి కోసం అక్రమ పద్ధతుల ద్వారా పంపబడుతున్నారని, ఈ విషయంలో అక్రమ ఏజెంట్లు ముఖ్య పాత్ర పోషిస్తున్నారన్నారు. తద్వారా వెళ్ళిన వారు విదేశాలల్లో సరియైన వసతి, భోజనం, జీతం వంటి సౌకర్యాలు అందక, విదేశాలల్లో ఉపాధి కల్పించిన వారి నుండి శారీరక,మానసిక వేధింపులకు గురవుతున్నారన్నారు. అక్రమ పద్ధతిలో అక్రమ ఏజెంట్ల ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్ళిన వారు ఆ దేశ వీసా నియమ నిబంధనల గురించి సరియైన అవగాహన లేకపోవటం వలన అక్రమ ఏజెంట్ల వలలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అక్రమ పద్ధతిలో విదేశాలకు వెళ్ళిన వారిలో కొంత మంది విదేశీ జైళ్లల్లో శిక్ష అనుభవిస్తున్నారు, కొంతమంది భారత రాయబార కార్యాలయాల నందు ఆశ్రయం పొందుతున్నారు. జీవనోపాధి, ఉద్యోగం, వ్యాపారం మొదలగు ప్రయోజనాల దృష్ట్యా గల్ఫ్ లేదా విదేశాలకు వెళ్ళదలచుకున్న వారు పీజీ పోర్టల్ ద్వారా నమోదు రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. మీ ప్రణాళికకు సంబంధించి వీసా, స్టాంపింగ్ ప్రాసెస్, పి.సి.సి., మెడికల్ ప్రాసెస్, విమాన టికెట్ మరియు ఇతరత్రా విషయాలన్నీ కూడా ప్రభుత్వం ద్వారా నమోదు/రిజిస్టర్డ్ కాబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే పూర్తి చేసుకోవాలని. గృహ కార్మికులుగా,ఉపాధి,ఇంటి పనిమనిషిగా గల్ఫ్ దేశాలకు వెళ్ళదలుచుకున్నవారు కేవలం వర్క్ వీసా లేదా



ఎంప్లాయిమెంట్ వీసా మీద మాత్రమే వెళ్ళాలి. అయితే, అక్రమ ఏజెంట్లు అమాయకపు మహిళలను మోసం చేసి వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి, వారికి గల్ఫ్ దేశాలల్లో మంచి జీతంతో వసతి కల్పిస్తూ గృహ కార్మికులుగా లేదా ఇంటి పనిమనిషిగా ఉపాధి ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి విదేశాలల్లో వుండే ఏజెంట్లకు అమ్ముతున్నారని జిల్లా ఎస్.పి వివరించారు. ఈ క్రమంలో, లీగల్ ప్రాసెస్ నుండి తప్పించుకునేదానికి వారిని వర్క్ వీసా,ఎంప్లాయిమెంట్ వీసాకు బదులు టూరిస్ట్ వీసా మీద పంపుతున్నారు. టూరిస్ట్ వీసా మీద అక్కడకు చేరుకున్న వారు మోసపోయిన విషయం తెలుసుకొని, దాని నుండి ఎలా బయటపడాలో తెలియక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికే గల్ఫ్ లేదా విదేశాలల్లో వుంటూ ఇబ్బందులు గురవుతున్న వారి గురించి గాని లేదా మీ సంబంధీకుల గురించి జూ నందు పిర్యాదును నమోదు చేసుకోవాలని సూచించారు. పోలీస్ డిపార్టుమెంటు నుండి అక్రమ ఏజెంట్లకు సంబంధించి చట్టపరమైన చర్యలు ఇప్పటికే ప్రారంభించబడ్డాయని, కావున, జిల్లా వాసులు అక్రమ ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, అక్రమ ఏజెంట్లకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిసిన యెడల లేదా మిమ్మల్ని ఎవరైనా మోసం చేయాలని ప్రయత్నిస్తున్నట్లు గమనించినట్లయితే సదరు సమాచారాన్ని స్పెషల్ బ్రాంచ్ అధికారుల సెల్ నెంబర్ 9121100504 కు లేదా 9121100652 కు తెలియచేయాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్ సూచించారు.

# కేఫ్ ను ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని గోపి విహార్ వీధిలో నూతనముగా కలందర్ ఏర్పాటు చేసిన గూగుడు కుళ్లాయిస్వామి టీకేపును శనివారం మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మన కేఫ్ కు వచ్చే వారిని మర్యాదపూర్వకంగా పలకరించి వ్యాపారా న్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అండ్ ఫార్మ మాఫియాకు అడ్డుకట్ట వేయాలి

**-ఫార్మా కంపెనీల ధన దాహానికి బలవుతున్న ప్రజల ప్రాణాలు కాపాడాలి**
**-ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన పాలక ప్రభుత్వాలు వైద్యం ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలి -పులివెందుల ప్రభుత్వ కార్యాలయాల నముదాయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**



ప్రజా భూమి తొండూరు:
రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన మెడికల్, మరియు ఫార్మా రంగాల్లో నెలకొన్న మాఫియా ధోరణి అరికట్టాలని, వైద్యం ప్రైవేటీకరణ( పిపిపి )విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు పులివెందుల ఆర్డీవో మరియు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కార్యాలయాల వద్ద సిపిఐ పులివెందుల సమితి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు ఆర్డీవో చిన్నయ్య కు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముఖ్యంగా రాష్ట్రంలో మెడికల్ రంగం ఒక పెద్ద మాఫియాగా రూపాంతరం చెందిందని రాష్ట్రంలో బోగస్ మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని నిలువల పేరుతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం నుంచి అనుమతులు పొంది ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నారని రాష్ట్రంలో ఒక చిన్న పిల్లలకు సంబంధించిన నిషేధిత టానిక్ మార్కెట్లో విస్తృతంగా విక్రయిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని అదేవిధంగా ఎలాంటి అర్హత లేని వారు బోగస్ సర్టిఫికెట్లతో మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు గా మారారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం, సిపిఐ వేముల మండల కార్యదర్శి చాంద్ భాషా, సిపిఐ ఏరియా సమితి సభ్యులు జకరయ్య, సిపిఐ పులివెందుల టౌన్ నాయకులు సుభాన్ భాష, తదితరులు పాల్గొన్నారు.




# నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న100 మంది విద్యార్థులు



ప్రజాభూమి,పులివెందుల
నేటి సమాజం లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, రేపటి భావితరానికి గొప్ప విజ్ఞానాన్ని సంపాదించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ 1 చంద్రశేఖర రావు, రామానాయుడు లు అన్నారు. శనివారం అంతర్జాతీయ జాతీయ సైన్స్ డే వేడుకలు మిట్ట మల్లేశ్వర స్కూల్ (వంక బడి) లో సైన్స్ ఫేర్ ప్రోగ్రామ్ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పీహెచ్ హెచ్ఎం హేమ దేవి, వరలక్ష్మి ఏవో లు షేక్ మహమ్మద్ హాసిఫ్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో 100 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను వెలికితీశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు వారి వారి తెలివితేటలను ఉపయోగించి అనేక పరిక రాలను తయారు చేయడం గొప్ప విశేషం అన్నారు. బొగ్గుతో థర్మల్ ప్రాజెక్టులో విద్యుత్ ఏ విధంగా ఉత్పత్తి అవుతుందో నమూనాను తయారు చేసి విద్యార్థుల తెలివితేటలు అమోహమన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటే మానసిక ఉల్లాసమే కాకుండా సైన్స్ పట్ల మక్కువ, అంతరిక్ష యానంలో జరిగే వివిధ రకాల పరిశోధనలపై అవగాహన కలిగి జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. రానున్న భావి తరాలవారికి స్ఫూర్తినిచ్చేవారిగా ఉండాలని వార న్నారు. అనంతరం న్యాయనిర్ణేతలు విద్యార్థినీ, విద్యార్థులు తయారుచేసిన నమూనా పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రవికుమార్, సీకే వెంకట్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో భార్యతో గొడవ..
# లారీ డ్రైవర్ ఆత్మహత్య



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతి ఎస్కేఆర్ నగర్ హరిజన వాడకు చెందిన లారీ డ్రైవర్ కోటపాటి బాబు రాజు (48), మద్యం అలవాటు కారణంగా తరచూ భార్య శాంతితో గొడవ పడేవాడు. శుక్రవారం సాయంత్రం కూడా మద్యం సేవించి గొడవ పడటంతో, ఆమె బయటకు వెళ్లి వచ్చేలోపు గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఒంటిమిట్ట సీఐ నరసింహారావు, సిద్దవటం ఎస్సై హారిక ఘటన స్థలాన్ని పరిశీలించగా, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

## -తొండూరు ఎస్సై ఘన మద్దిలేటి



ప్రజా భూమి తొండూరు :
నేటి బాలలే రేపటి పౌరులని,విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పర్చుకుని ఆ దిశగా కష్టపడి చదవాలని ఎస్సై ఘన మద్దిలేటి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇనగలూరు హైస్కూల్లో విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..దేశ తొలి ప్రధాన మంత్రి నెహ్రూ కూడా పిల్లలను పూలతో పోల్చారని,అలాంటి విద్యార్థులు తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఈవ్ టీజింగ్,వేధింపులకు గురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు తెలియజేయాలన్నారు. పిల్లలు బయట జంక్ ఫుడ్ తినడంతో ఆరోగ్య సమస్యలు వస్తాయని,వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బోరెడ్డి విజయ భాస్కర రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నార్ను

# ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



ప్రజా భూమి తొండూరు :
మండల కేంద్రమైన తొండూరులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకుని కాయ కర్పూరాలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి కళ్యాణం వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కొండమాచుపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ




ప్రజాభూమి, ఒంటిమిట్ట: మండలంలోని కొండమాచుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా సాగింది. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీని చేపట్టింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి, బి.వి రమణ (మాజీ చైర్మన్, ఆర్ జి బి బ్యాంక్), బి. చిన్న వెంకట సుబ్బయ్య (మాజీ ఉప సర్పంచ్) పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులు మరియు వితంతువుల ఇళ్ల వద్దకే వెళ్లి అధికారులు, ప్రజాప్రతినిధులు పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, నేరుగా ఇంటి వద్దకే పింఛన్ అందించడం శుభపరిణామమని కొనియాడారు.ఆర్‌జీబీ బ్యాంక్ మాజీ చైర్మన్ బి.వి. రమణ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ పింఛన్ సొమ్ము ఎంతో ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. గ్రామంలోని లబ్ధిదారులు తమ ఇంటి గడప వద్దే గౌరవప్రదంగా పింఛన్ అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండమాచుపల్లి గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 11వ పటాలం పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



ప్రజాభూమి, సిద్దవటం: మూఢనమ్మకాల చీకట్లను పారద్రోలేది కేవలం విజ్ఞానమేనని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) జిల్లా అధ్యక్షులు సమీర్ బాష పిలుపునిచ్చారు. 11వ పటాలము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న దినోత్సవం సందర్భంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ శ్రీ పోతులూరయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించడమే విద్య లక్ష్యమని తెలిపారు. సమీర్ బాష తన చేతిలో కర్పూరం వెలిగించి చూపిస్తూ, దాని వెనుక ఉన్న శాస్త్రీయ కారణాన్ని వివరించి విద్యార్థులను ఆకట్టుకున్నారు. జేవీవీ ఆవిర్భావ దినోత్సవం కూడా నేడే కావడం విశేషమని పేర్కొంటూ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధవటం హైలెవల్ వంతెనపై పేరుకుపోయిన ఇసుక తొలగింపు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రంలోని హైలెవల్ వంతెనపై ఇరువైపులా పేరుకుపోయిన ఇసుకను శనివారం ఆర్అండ్‌బి అధికారులు ఎట్టకేలకు తొలగించారు. ఇసుక వాహనాల రాకపోకల వల్ల రోడ్డుపై ఇసుక దిబ్బలుగా పేరుకుపోవడంతో, రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు దారి కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వర్కింగ్ సెక్టర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎక్స్‌కవేటర్, కూలీల సహాయంతో ఈ శుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇసుక వాహనాలు ఖచ్చితంగా పట్టలు కట్టుకుని వెళ్లాలని, లేనిపక్షంలో ఇబ్బందులు తప్పవని సూచించారు. అలాగే బద్వేల్ వైపు జరుగుతున్న రహదారి పనులతో పాటు, సిద్ధవటంలో దెబ్బతిన్న రోడ్లకు త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

## కాలువలు,బావుల దగ్గరికి వెళ్ళకూడదు

## -అర్బన్ సీఐ సీతారాంరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని అర్బన్ సీఐ సీతారాంరెడ్డి విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. శనివారం పట్టణంలోని మెడికల్ కాలేజీలో అక్కడికి వచ్చిన పాలిటెక్నిక్ విద్యార్థులకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నెలలో ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయని, తొందరలో వేసవి సెలవులు కూడా ప్రారంభం కానున్నాయని, మీరుకాలువల దగ్గరికి, చెరువుల దగ్గరికి, కుంటల దగ్గరికి, బావుల దగ్గరికి ఈత కోసం వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెళ్లాలన్నారు. పెద్దల సమక్షంలోనే ఈతకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాడు పాలిటెక్నికల్ విద్యార్థి ఈతకు వెళ్లి మృతి చెందడం జరిగిందన్నారు.నిర్లక్ష్యం వహిస్తే కుటుంబాలను విషాదంలోకి నెట్టివేస్తుందని ఆయన వారికి తెలిపారు.

# ఏర్పేడు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న బొజ్జల రిషితా రెడ్డి.....

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం మర్రిమంద పంచాయతీ లో పండుగలా పెన్షన్ల పంపిణీ: హాజరైన బొజ్జల రిషితా రెడ్డి . మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు . ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి . ముఖ్య అతిథిగా విచ్చేశారు.రిషితా రెడ్డి రాకతో గ్రామంలో కోలాహలం నెలకొంది.పార్టీ శ్రేణులు, గ్రామస్తులు ఆమెకు బ్యాండ్ సెట్ వాయిద్యాలు, టపాకాయల మోతలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆమెకు సాదర ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా బొజ్జల రిషితా రెడ్డి . మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. నాయుడు .ఆదేశాల మేరకు, ఆదివారం సెలవు దినం కావడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఒకరోజు





ముందుగానే శనివారం పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పులు వల్ల గత ప్రభుత్వంలో రేషన్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వంలో 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు లబ్ధిదారులు తమకు వీలైన సమయంలో రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. అంతేకాకూడా బియ్యం, జొన్నలు, చక్కెర ప్రభుత్వం అందిస్తున్నదని తెలియజేశారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు 4.5 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామని, ఒక్క ఏర్పేడు మండలంలోనే దాదాపు కోటి రూపాయల సాయం అందిందని



ఆమె గుర్తు చేశారు.కార్యక్రమంలో భాగంగా, మల్లాడి డ్రగ్స్ కంపెనీ సహకారంతో మర్రి మంద ఎస్సీ కాలనీకి చెందిన వెంకటేష్ అనే యువకునికి మూడు చక్రాల ఎలక్ట్రిక్ సైకిల్‌ను రిషితా రెడ్డి అందజేశారు. అనంతరం, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను ఆమె తిలకించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

**ప్రజల వెంటే మేమంతా.. పేరం నాగరాజు నాయుడు.** :ఏర్పేడు మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిగారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలందరూ నిరంతరం ప్రజాసేవలో ఉన్నారని తెలిపారు.మౌలిక సదుపాయాల సంబంధించి మండలంలో నేషనల్ హైవే నుండి పంచాయతీ రోడ్ల వరకు అన్నింటినీ మెరుగుపరుస్తున్నామని, ప్రతి గ్రామం లో అర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని ప్రకటించారు. ప్రభుత్వ పథకాలు అందడంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుడిమల్లం దేవస్థానం చైర్మన్ గిరి నాయుడు . సీనియర్ నాయకులు ధనశీజయలు నాయుడు .నైనూరు పున్నారావు . సూర్య నాయుడు . శివశంకర్ రెడ్డి . మోహన్ నాయుడు . బాబు నాయుడు. మహేష్ రెడ్డి. పాపిరెడ్డి .హేమాక్షి, రాఘవేంద్ర, గాలికృష్ణ వేణి, కేకే రమణ, గుణా యాదవ్, క్రిష్ణప్ప మొదలెయార్, కేశినేని సుబ్రహ్మణ్యం, ముని రెడ్డి, సీతపతి ఆచారి, కేశవరెడ్డి, గిరిధర్ రెడ్డి, మునిరెడ్డి, రాజా ,తిరుపాలు, హేమద్రి, శివ, వరదయ్య, భాస్కర్, శిల్ప, తంబి శేఖర్, కన్నెప్ప ఆచారి, మురళీకృష్ణ, వై మనోహర్ నాయుడు మరియు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు ఒ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ



(ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.) రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలసంక్షేమమే లక్ష్యంగా ,ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఒకరోజు ముందే సచివాలయ సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ పరిధిలోని ఎస్ ఎన్ పురం హెబిటేషన్ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు.జిల్లాలో జూన్ నెలకి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను 2,64,041 మంది పెన్షన్ దారుల కోసం సుమారు రూ.113.85 కోట్లు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఒకరోజు ముందుగానే ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక ,భద్రత పెన్షన్ పంపిణీ చేస్తున్నారని పెన్షన్లు వలన ఆర్థిక భరోసా బలవడుతుందని కలెక్టర్,తెలిపారు. ఎస్ఎన్ పురం హ్యాబి టేషన్ నందు వితంతు,వృద్ధాప్యం, అభయ హస్తం,పెంన్షలను లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, సూపరింటెంట్ పిచ్చిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ, మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, వీఆర్వో, మాజీ సర్పంచ్ భాస్కర్ యాదవ్, కుసుమకుమారి, పుమనెమ్మ, యేసయ్య,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణం, పానగల్ నందు గల శ్రీ చైతన్య పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపా దేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమమునకు పాల్గొని విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రయోగాలను తిలకించి, విద్యార్థులతో ముచ్చటించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. ఆయన మాట్లాడుతూ సైన్స్ అనేది మానవుల అభివృద్ధికి మూలం అని విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని, భవిష్యత్ అవసరాలు దృష్ట్యా ప్రతి ఒక్క విద్యార్థి ప్రయోగాలు చేపట్టి భవిష్యత్తుకు అందజేయాలని, అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రూపా దేవి , విద్యార్థులు కేవలం విద్య లోనే కాక మానవతా విలువల పట్ల, వారి ఆరోగ్యం పట్ల చైతన్య పరుస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బీజాలు వేస్తూ కృషి చేస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, ముని కృష్ణయ్య, నాగరాజు, మహేష్, చరణ్, జోసెఫ్, అల్లావుద్దీన్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం దుర్గిపేరి ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఫిబ్రవరి 28 వ తేదీ శనివారం నాడు మండల విద్యాశాఖ అధికారి ఏ. దయాకర్ సందర్శించి "జాతీయ విజ్ఞాన దినోత్సవం" సందర్భంగా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ను పరిశీలించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థుల చిత్రలేఖన నైపుణ్యాలను పరిశీలించారు. తరువాత డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి మరియు మధ్యాహ్న భోజన పథక వంట వారికి తగు సూచనలు చేశారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రుచికరంగా మరియు శుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థుల పఠన నైపుణ్యాలను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ దయాకర్ మాట్లాడుతూ. ఉపాధ్యాయులు పిల్లల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు చాలా చక్కగా ఉన్నాయని ఉపాధ్యాయులను ప్రశంసించారు.

## తిరుపతి విమానాశ్రయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఘన స్వాగతం లభించింది

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్. తిరుపతి పార్లమెంట్ పర్యటన నిమిత్తం తిరుపతి కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల ఆహార మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రివర్యులు, జనసేన పార్టీ పి.ఏ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ శ్రీ కొట్టేసాయి ప్రసాద్ పాలకమండలి సభ్యులు పగడాల మురళి . తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటం మరియు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.

## టీటీడీ బోర్డు సమావేశంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి - తిరుమల, తిరుపతి అభివృద్ధిపై కీలక నిర్ణయాలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుమల అన్నమయ్య భవనంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మకర్తల మండలి సమావేశం ప్రారంభమైనది. ఈ సమావేశంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి



డాలర్స్ దివాకర్ రెడ్డి . పాల్గొన్నారు. ఈ సమావేశంలో శ్రీవారి భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు మరియు తిరుమల తిరుపతి నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . ఆశయాలకు అనుగుణంగా, శ్రీవారి సేవలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు.తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రం లో ఆధునిక సదుపాయాలు కల్పించడం,స్థానిక ప్రజలకు మరియు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధ్యక్షుడు,ఈఓ, సభ్యులు,దేవస్థానం ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి పాదాల చెంత మొక్కులు తీర్చుకున్న.. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు......

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.



నిజాయితీకి అరవింద్ కేజ్రీవాల్ ట్రేడ్ మార్క్ అని అలిపిరి పాదాల వద్ద ఆప్ నేతలు కొబ్బరికాయలు కొట్టి న్యాయ స్థానం తీర్పుకు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీ గెలిచింది గోవిందా కార్యక్రమాన్ని ఆమ్ ఆద్మీ



పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ ఆధ్వర్యంలో తిరుపతి అలిపిరి పాదాల వద్ద ముందుగా ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద న్యాయ స్థానాన్ని తీర్పుని గౌరవిస్తూ కొబ్బరి కాయలు కొట్టే కార్యక్రమం జరిగింది. అనంతరం గరుడ సర్కిల్ వద్ద మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటచలపతి, రాష్ట్ర కార్యదర్శి కల్లూరి బాలసుబ్రమణ్యం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎం. నందిని, తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉన్నత విద్యావంతులు దేశ ప్రధాని కావాలని అన్ని అర్హతలు మాజీ ముఖ్యమంత్రివర్యులు, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు ఉన్నాయని తెలియజేశారు. బిజెపి పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలపై అవినీతి మరకను తప్పుడు కేసులు పెట్టి అంటించాలని చూసింది కానీ న్యాయస్థానం నిజాయితీకి తీర్పునివ్వడం అరవింద్ కేజ్రీవాల్ కు నిజాయితీకి ట్రేడ్ మార్క్ అని తెలిపారు. ఢిల్లీలో ఇప్పుడు ఎన్నికలు నిర్వహించిన బిజెపికి కనీసం డిపాజిట్లు రావని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు విద్య, వైద్యం, అవినీతి నిర్మూలన,అభివృద్ధి ఆమ్ ఆద్మీ పార్టీతోనే సాధ్యమని కొనియాడారు. దేశ ప్రజలు మొత్తం అరవింద్ కేజ్రీవాల్‌వైపు మద్దతు తెలుపుతున్నారని ఇప్పటికైనా బిజెపి తన వైఖరి మార్చుకోకపోతే 2029 దేశ పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట చలపతి, రాష్ట్ర కార్యదర్శి కల్లూరి బాలసుబ్రమణ్యం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి యమ్. నందిని తిరుపతి జిల్లా నాయకులు నీలా విజయ భాస్కర్, ఈశ్వర్ విద్యార్థి, యువజన నాయకులు భరత్ నాయక్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు సులూరుపేటలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.



తిరుపతి జిల్లా సూలూరుపేట శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానం,రైల్వే స్టేషన్ మెయిన్ ప్రవేశ ద్వారం సమీపంలో చెన్నై శంకర్ నేత్రాలయ-మిషన్ ఫర్ విజన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మార్చి ఒకటో తేదీన( రేపు) ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మిషన్ ఫర్ విజన్ ప్రతినిధి రాము తెలియజేశారు. లయన్స్ క్లబ్ క్లబ్ సులూరుపేట పార్ పర్యవేక్షణలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు.సులూరుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు శిబిరం కొనసాగనుంది. శిబిరంలో ముఖ్యంగా దగ్గర చూపు,దూరపు చూపు, కంటి పొర తదితర కంటి సమస్యలకు శంకర నేత్రాలయ వైద్యులు రోగులను పరీక్షించి చికిత్స అందించనున్నారు.దీంతో పాటు ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి శిబిరం రోజే చెన్నై శంకర్ నేత్రాలయ ఆస్పత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని ఈ సందర్భంగా మిషన్ ఫర్ విజన్ ప్రతినిధి రాము చెప్పారు.శిబిరానికి వచ్చే రోగులు వారితో పాటు ఆధార్ కార్డు,సహాయకులు ఒకరిని తీసుకురావాలని సూచించారు.మెగా వైద్య శిబిరాన్ని సులూరుపేట మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా 'టైలర్స్ డే' వేడుకలు సీనియర్ టైలర్లకు సన్మానం,

### అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలో 'టైలర్స్ డే' వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు



తారక శ్రీనివాసులు తన కార్యాలయంలో ఈ వేడుకలను లాంఛనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టైలర్ సోదరులు, సోదరీమణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వృత్తిలో సుదీర్ఘ అనుభవం ఉన్న సీనియర్ టైలర్లను, మహిళా టైలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే, నవ్యాంధ్ర టైలర్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు దివంగత శ్రీ విక్కీ నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం విచ్చేసిన వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ.. "శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని టైలర్స్ కుటుంబ సభ్యులందరికీ 'టైలర్స్ డే' శుభాకాంక్షలు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రతి టైలర్ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు వృత్తిపరంగా మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాన్ బాషా,కోటి, బాలసుబ్రమణ్యం, ఆవుల శ్రీనివాసులు, టైలర్ సుబ్రహ్మణ్యం, అశోక్,జుల్లు, రాజా, సెల్వా, నాగ, సుబ్బరాయలు, నాగభూషణం, బాబు, రామాంజనేయులు, దస్తగిరి, కందసామి, చిన్న, మనోహర్, మురళి డి మురళి మస్తాన్ సుధా, వీరాస్వామి, మహిళ టైలర్స్ పవిత్ర, ముని లక్ష్మి, అనూష,భార్గవి ,శాంతి ,హిమబిందు, మీనా, గిరిజ ,తదితరులు పాల్గొన్నారు.

## ఖన్స్ ,రెయిన్బో స్కూల్లో "జెన్‌నెక్స్ట్ ఇన్నోవేటర్స్ 2026" సైన్స్ ఎక్స్‌పో విజయవంతం.



(ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.)

రేణిగుంటలోని రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో శనివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు "జెన్‌నెక్స్ట్ ఇన్నోవేటర్స్ 2026"



సైన్స్ ఎక్స్‌పోను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎక్స్‌పోలో విద్యార్థులు భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, గణితం మరియు రోబోటిక్స్ రంగాలలో వెలుగులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను ధైర్యంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకతమైన పరిశోధనా నైపుణ్యాలను చూపించారు. తల్లిదండ్రులు భారీగా హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరియు ఆలోచనాశక్తిని, పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి షెహర్ భాను, కరస్పాండెంట్ పి.వి భాన్ , విద్యార్థులను అభినందించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. తమపిల్లల మేధాశక్తిని పెంపొందించే దిశగా ముందుకు తీసుకుపోతున్న, రెయిన్‌బో స్కూల్ యాజమాన్యంకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అవ్వాతాతల ముఖంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు తిరుమల బాలాజీ నగర్ లో జరిగిన కార్యక్రమంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి .తో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి నేరుగా పింఛన్ సొమ్మును అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి . మాట్లాడుతూ: గతంలో ఎన్నడూ లేని విధంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల కష్టాలను గుర్తించి ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు .పింఛన్ మొత్తాన్ని రూ. 4,000 కు పెంచడం శుభపరిణామమన్నారు. పెంచిన పింఛన్ మొత్తం లబ్ధిదారుల కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని, సామాజిక భద్రత కల్పించడంలో ఏపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, ఒకరోజు ముందుగానే సూర్యోదయానికి ముందే సిబ్బంది ద్వారా ఇంటికే పింఛన్ పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి, పేదల ఆర్థిక భద్రతకు అండగా నిలుస్తోందని తెలిపారు. తమకు పెంచిన పింఛన్ సొమ్ము అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ 4 మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తిరుమల బాలాజీ నగర్ స్థానిక నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్ -- రబీ ధాన్యం కొనుగోలు పై ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

### రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా మరియు ఎలాంటి అవరోధాలు లేకుండా చేపట్టాలి

### కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్--రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి

### -: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్






ప్రజా భూమి ప్రతినిధి: తిరుపతి కలెక్టరేట్

రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా మరియు ఎలాంటి అవరోధాలు లేకుండా జరగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు గౌ. ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహార ఉ వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి 2025 ఖరీఫ్ -- రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమంపై పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ ఎం.డి. డిల్లీ రావు, సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్ లు ఆర్.గోవిందరావు, ఎం.వెంకటేశ్వరులు, ఎ.రాజేంద్రన్ లతో కలసి ప్రాంతీయ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్--రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కింద చెల్లింపులు సమయానికి వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు, తాగునీటి సౌకర్యం, నీడ వసతి, రైతులకు కూర్చునే ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా టోకెన్ విధానం ద్వారా సమయపాలనతో సేవలు అందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుండి సేకరణ జరగాలని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ మరియు గ్రీవెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. మిల్లర్లతో సమన్వయం బలోపేతం చేసి ధాన్యం నిల్వ, రవాణా మరియు మిల్లింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గిడ్డంగుల సామర్థ్యాన్ని సమీక్షించి అవసరమైన చోట తాత్కాలిక నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో అంచనా ఉత్పత్తి, కొనుగోలు లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, మిగిలిన లక్ష్యాలపై సమీక్షించారు. ప్రతి జిల్లాలో రోజువారీగా ప్రగతి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల పనితీరును డిజిటల్ మానిటరింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రైతుల వివరాలు, కొనుగోలు పరిమాణం, చెల్లింపుల స్థితి వంటి అంశాలను రియల్ టైమ్‌లో సమీక్షించే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల సివిల్ సప్లై అధికారులు, మేనేజర్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, మిల్లర్లు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా దోపిడీని అరికట్టండి....ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

సహచరులారా, ఔషధ నియంత్రణ శాఖ అవినీతి, ట్రేడ్ సంఘాల మాఫియా, ఫార్మా-మెడికల్ దోపిడీ దేశంలో ప్రజారోగ్యాన్ని పూర్తిగా ప్రమాదంలోకి నెట్టేసిన నేపథ్యంతో, ఈరోజు (28-02-2026) రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న శ్రీకాళహస్తి మెడికల్ కార్యాలయం నందు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు. 1. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో ప్రతి అరునెలకూ రూ. 15,000/- నుంచి రూ. 25,000/- వరకు అక్రమంగా వసూలు చేస్తున్న మామూలు రాకెట్ కొనసాగుతోంది. దీనికి కొందరు జిల్లా ట్రేడ్ సంఘాలు---అధికారుల కుమ్మక్కు ప్రత్యక్ష కారణం అయినప్పటికీ, ఔషధ నియంత్రణ శాఖ ఈ దందాపై ఎలాంటి ఆంక్షలు విధించకపోవడం ప్రశ్నార్థకం. 2. ఒకే ప్రీమిసెస్‌లో రిటైల్ లైసెన్స్ ఉన్న వ్యక్తికి హోల్‌సేల్ లైసెన్స్ కూడా మంజూరు చేయడం వాణిజ్య చట్టాలకు వ్యతిరేకం. సామర్థ్యానికి మించి లైసెన్సులను ఇవ్వడం విస్తృత అవకతవకలకు దారితీస్తోంది. 3. రెబల్ పి సి డి వంటి పేర్లతో నిరర్థక, నకిలీ మందులు తయారు చేస్తున్న సంస్థలపై తనిఖీలు, నాణ్యత నిర్ధారణ చర్యలు లేకపోవడం ప్రజారోగ్యానికి నేరంగా ప్రమాదం. 4. చట్టపరంగా తప్పనిసరి అయినప్పటికీ ఫార్మసిస్ట్ లేకుండానే అనేక దుకాణాలు నడుస్తున్నాయి. దీనిపై అధికారులు చూపుతున్న నిర్లిప్తత వ్యవస్థ మొత్తం చేతకాని పరిస్థితిని వెల్లడిస్తుంది. 5. రద్దయిన కెమిస్ట్ సర్టిఫికెట్లతో లైసెన్సులు మంజూరు అవుతుండటం, అర్హతలేని వ్యక్తుల చేతుల్లో మందుల విక్రయం జరగడం ప్రాణాంతకం. 6. ఫార్మసీ కౌన్సిల్ రీన్యువల్ లేకుండా లైసెన్సులు మంజూరు చేసిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్లపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శాఖలో అవినీతి బలపడుతున్న సంకేతం. 7. జిల్లాల ట్రేడ్ సంఘాల కార్యాలయాలు అవినీతి అడ్డాలుగా మారి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు, లాగిన్‌లు నేరుగా పంచుకుంటూ లైసెన్సుల అడ్డదారులు కొనసాగిస్తున్నారు. కడపలో జరిగిన ఘటన ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. 8. ప్రభుత్వం అందించే ఫారం--35 పుస్తకాల బదులు తెల్ల కాగితాల్లో నకిలీ నమోదు పద్ధతులు అమల్లో ఉండి, ఒక్క షాపు నుండి 30,000/- వరకు వసూళ్లు జరుగుతున్నాయి. ఫార్మసిస్ట్ లేని పరిస్థితుల్లో నమోదు చేసినా ఎలాంటి చర్యలు లేవు. 9. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల నాణ్యత తనిఖీలు లేకపోవడం ప్రజారోగ్యం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం. 10. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 50,000 పైచిలుకు మెడికల్ షాపుల్లో 500 రకాల 'కొలతల' లంచాలు అమల్లో ఉండటం మొత్తం పరిశ్రమను అవినీతి కేంద్రంగా మార్చింది. 11. మెడికల్ షాపుల ఫార్మా మాఫియా ఈ స్థాయిలో దోపిడీ చేస్తే, ఆసుపత్రులు--డయాగ్నొస్టిక్ సెంటర్లు నిర్వహిస్తున్న మరో మాఫియా ప్రజల ఆరోగ్యాన్ని వాణిజ్య వస్తువుగా మార్చేసింది. అవసరం లేకపోయినా డాక్టర్లు వివిధ రోగ నిర్ధారణ పరీక్షలు రాయాలని ప్రోత్సహిస్తూ, ప్రతి పరీక్ష ఫీజులో దాదాపు సగభాగం కమిషన్‌గా వైద్యులకు ఇచ్చే విధంగా బలమైన అవినీతి రింగులు నడుస్తున్నాయి. ప్రజలు వేల రూపాయలు చెల్లించి చేయించుకునే పరిస్థితి ఉందని సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి మునెమ్మ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేవీబీ పురం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

### లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ - పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ ప్రారంభోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



శనివారం కేవీబీ పురం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సుడిగాలి పర్యటన చేసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మొదటగా మండలంలోని రాయపేడు గ్రామానికి ఎమ్మెల్యే చేరుకొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేశారు. తదుపరి అదే గ్రామంలో రూ11.00 లక్షలు (ఉపాధి హామీ పల్లె పండుగ 2.0) నిధులతో తలపెట్టిన సీసీ సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా భూమి పూజ చేశారు. అక్కడ నుండి పెరిందేశం చేరుకొని ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేసి, శ్రీ కాళహస్తి- పిచ్చాటూరు రోడ్డు నుండి పేరిందేశం హరిజన వాడకు రూ. 20 లక్షలతో రోడ్డు పనులకు ఎమ్మెల్యే ఆదిమూలం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాగిగుంట, కేవిబి పురం జడ్పీ ఉన్నత పాఠశాలలకు ఎమ్మెల్యే చేరుకుని సైన్స్ ఎగ్జిబిషన్లను తిలకించారు. సైన్స్ ఎగ్జిబిషన్ల ద్వారా విద్యార్థులు తమ మేధస్సును ఉపయోగించి రకరకాల ప్రయోగాలు చేసి అద్భుతాలు సృష్టించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే రాగిగంట హైస్కూల్ ల్లో మధ్యాహ్నం భోజనాన్ని ఎమ్మెల్యే పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అక్కడ నుండి కాశీవిశ్వనాధపురం గ్రామంలోని మాజీ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ టీడీపీ సీనియర్ నాయకులు దివంగత క్రీ,శే,, బాల నాయుడు తల్లి మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. అక్కడ నుండి పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నందగోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో ఏసీబీ మెరుపు దాడులు



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో శనివారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యాలయంలో గత కొంతకాలంగా జరుగుతున్న అవినీతిపై వరుస ఫిర్యాదుల అందిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా జెసిబి అధికారులు పలు కీలక ఫైళ్లు, భూములకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అధికారుల పనితీరుపై విచారిస్తున్నారు వరదయ్యపాలెం మండలం సంత వేలూరు గ్రామానికి చెందిన హరినాథ్ కుటుంబానికి సంబంధించిన 66 సెంట్లు భూమి ఆన్లైన్లో పోరంబోకుగా నమోదవడం నేపథ్యంలో దానిని తొలగించేందుకు పీర్యాదు చేయగా సమస్య పరిష్కారం పేరుతో 40 వేల లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది ఈ డబ్బులు మెకానిక్ వెంకటసుబ్బయ్య ద్వారా తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. అడంగల్ లో పేరు మార్చేందుకు భారీ మొత్తంలో నగదు తీసుకుంటూ జూనియర్ అసిస్టెంట్ హేమంత్,సీనియర్ అసిస్టెంట్ సిరాజ్ లు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

# పెంక్షన్ కార్యక్రమం లో పాల్గొన్న స్టేట్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పూరిమిట్ల కుమారి



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

రాష్ట్ర ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందే ఇంటింటికి వెళ్లి పెంక్షన్ల ఇవ్వడం జరిగింది ప్రతి పెంక్షన్ దారులు ఎంతో సంతోషం తో ముఖ్యమంత్రి నారచంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి యువనాయకులు విద్యాశాఖ మంత్రి నారలోకేష్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈకార్యక్రమంలో స్టేట్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పూరిమిట్ల కుమారి 49,డివిజన్ అధ్యక్షులు రాణి కో యూనిట్ సభ్యులు లక్ష్మిదేవి, బూతు కన్వీనర్ లలిత సచివాలయం సిబ్బంది మరియు పెంక్షన్ దారులు పాల్గొనడం జరిగింది.

# నో బ్యాగ్ డే సందర్భంగా చిన్నారుల చిత్రాలు -భళా వినూత్నాలు

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

మండలం లో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం సహకారం తో చార్టులతో ఒత్తుల బుట్ట,ఆంగ్ల అంకెల గౌను,వారాల గొడుగు, నెలల పొద్దుతిరుగుడు పువ్వు సీతాకోక చిలుక మొదలగు చిత్రాలతో సందడి చేసారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ ప్రతి శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమం లో విద్యార్థులు పాఠ్యాంశానికి అనుబంధం గా వివిధ రకాల చిత్రాలను తయారు చేయడం వలన వారిలో సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం ఆటలు,పాటలతో ఉత్సాహంగా గడిపారు.



# రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న ఆ.ప్ర. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్కు ఘన స్వాగతం



(ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట)

తిరుపతిజిల్లా పర్యటన నిమిత్తం, శనివారశీ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆ.ప్ర. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్కు ఘన స్వాగతం లభించింది.. జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అడిషనల్ జిల్లా జడ్జి గురునాథం, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఆ.ప్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం పలికారు. అనంతరం దామినేడు నందు జిల్లా కోర్టు భవన నిర్మాణానికి ,భూమి పూజ చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ , ఎస్పీ సుబ్బరాయుడు, అడిషనల్ జిల్లా జడ్జి గురునాథంతో కలిసి పరిశీలించిన ఆ.ప్ర. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్..ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్టీవో రామ్మోహన్, తుడా ఎస్ ఈ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# అవ్వ, తాతలకు ప్రభుత్వ పెన్షన్ పండుగ



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మార్చ్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో, పెన్షన్ పంపిణీపండుగ, ఒకరోజు ముందే వచ్చింది. అదేవిధంగా రేణిగుంటలో బజార్ పురవీధుల్లో, ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు, పింఛన్ లబ్ధిదారులకు, అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, అవ్వ ,తాతల ముఖంలో కనిపిస్తున్న సంతోషమే , తెలుగుదేశంప్రభుత్వానికి అసలైన విజయం అన్నారు. అడుగు అడుగున ఆత్మీయంగా పలకరిస్తూ, ప్రజలకు,కూటమి ప్రభుత్వాశీ, పెన్షన్ ఫలాలు,ఆశీస్సులు మరువలేనివి, లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట తెలుగుదేశం పార్టీటౌన్,క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదన్ ,మైనార్టీ నాయకులు నవాబ్ ,సాగర్. శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అఫ్రోజ్ ఏలుమలైరెడ్డి. అంబికపతి ,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ద్వారా ఫార్మాస్యూటికల్ విద్యను అభివృద్ధి చేయడం




ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

రామచంద్రాపురం మండలం వెంకటరామాపురం సమీపంలో ఉన్న సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ, ఆర్ఎక్స్. డాక్టర్స్ కలిసి 2026 ఫిబ్రవరి 27 మరియు 28 తేదీలలో 'ఏఐ ఇంటిగ్రేటెడ్ పెడగోజీ ఫర్ ఇండస్ట్రీ రెడీనెస్ " అనే అంశంపై రెండు రోజుల జాతీయ పర్క్‌షాప్ను నిర్వహించింది. ఇది విద్యార్థుల వృతిపరమైన సామర్థ్యాలను పెంపొందించడం మరియు అభివృద్ధి చెందుతున్న ఫార్మ పరిశ్రమ లో ప్రమాణాలకు అనుగుణంగా విద్యా శిక్షణను సమజ్ఞనం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ ఫార్మసీ కళాశాలల నుంచి మొత్తం 60 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకుని చురుకుగా పాల్గొన్నారు. ప్రముక వక్తులు దయానంద సాగర్ విశ్వ విద్యాలయం నుండి డాక్చల్ బి.ఆర్. శ్రీనివాస్ మూర్తి మరియు చెన్నైలోని ఆర్ఎక్స్ డాక్టర్స్ నుండి డాక్టర్ ఆనంద్ బీపక్- ఇంటిగ్రేటెడ్ బోధనా శాస్త్రం మరియు పేరెంటరల్ డెవలప్మెంట్ప నిపుణుల సెషెన్లను అందించారు. ఇది ప్రపంచ నియంత్రణ పద్ధతులు మరియు పరిశ్రమ సంసిప్తతపై విలువైన అశీలను అందించారు. ఈ కార్యక్రమనికి కృష్ణంగా కీలకోపన్యాసం చేసిన హెచ్ ఓ డి డాక్టర్ కె. శరవణకుమార్ మరియు డైరెక్టర్లు డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్. వై. ప్రన్నన్న రాజు విలువైన అంశాలను పర్కషాప్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ నుండి డాక్టర్.ఎ.రేఖాదేవి, డాక్చర్ డి.ఆర్. అరుణ కుమార్, పృద్విరాజ్ పాల్గొన్నారు




# క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ - తిరుపతి



ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి

జిల్లా క్షయనివారణ అధికారి ఆఫీసు నందు డా. వి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి , డా.పి. శైలజ జిల్లా క్షయ నివారణ అధికారి ఆధ్వర్యంలో 200 మంది క్షయ వ్యాధి గ్రాస్తులకు పోషకహార కిట్లు మ్యాండాలిస్ ఇండియా పుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్(భాస్కర్ కుమార్, యశ్వంత్ రెడ్డి, సురేంద్ర కుమార్ - శ్రీ సిటీ) వారి ఆధ్వర్యంలో బాల భారత్ రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ(ఫజల్,బాలాజీ) ధ్వారా కిట్లు పంపిణి కార్యక్రమం ఘన విజయం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా డా. రాజా , డి ఎన్ ఎం ఓ ఉద్యోగులు సుకన్య డీపీసీ, కిరణ్ కుమార్ పీపీఎం, యస్.టి.యల్.యస్, యస్.టి.యస్ మరియు టి.బి హె.చ్.విలు పాల్గొన్నారు.

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు... విజయ్ కుమార్



ప్రజభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఒక రోజు ముందే పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇచ్చిన టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట తప్పకుండా ప్రతి నెల 1వ తారీఖున లేదా ఒకరోజు ముందే పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని భారత దేశంలో ఎక్కడా లేని విధంగా 4000/-,6000/-,10000/-15000/- రూపాయలు అర్హులైన పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తూ ఉండాదని ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎన్నో సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిందని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి పాలకమండలి సభ్యులు గాదిపాకల గోపీనాథ్ , మధు,హర్ష సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లకు యాజమాని ఆధార్, సెల్ నెంబర్ తప్పనిసరిగా పొందుపరచండి

## డి.కె.టి., ప్రభుత్వ, భూముల రిజిస్ట్రేషన్ లో తగు జాగ్రత్తలు పాటించండి - కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



భూములు రిజిస్ట్రేషన్ బదిలీ ప్రక్రియలో సంబంధిత యాజమాని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య రిజిస్ట్రేషన్, నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో నగరంలో భూములు రిజిస్ట్రేషన్, ఆటో మ్యూటేషన్ తదితర అంశాలపై జిల్లా రిజిస్టర్, సబ్ రిజిస్ట్రార్లు, మునిసిపల్ రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్ ఆటో మ్యూటేషన్ ప్రక్రియలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని తెలిపారు. సాధారణంగా భూములు బదిలీ ప్రక్రియలో డాక్యుమెంట్ రైటర్ ఫోన్ నెంబర్లు ఇచ్చే వారని, దీనివల్ల రిజిస్ట్రేషన్ సమయంలో ఆ నెంబర్లకు సంబంధిత సమాచారం వెళుతుందని తెలిపారు. అలా కాకుండా భూమి యజమానికి సంబంధించిన ఆధార్ కార్డు ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఇవ్వాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారం వారికే నేరుగా చేరుతుందని తెలిపారు. ఖాళీ స్థలాల మ్యూటేషన్ జరిగినప్పుడు ఖాళీ స్థలాలకు మూడు సంవత్సరాల పన్ను తప్పక చెల్లించాలని తెలిపారు. ఆ విషయాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని, అందుకు యాజమాన్యం కూడా సిద్ధంగా ఉండాలన్నారు. డి.కె.టి. భూములు రిజిస్ట్రేషన్ సమయంలో పక్క సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది సరైనది కాదని హెచ్చరించారు. డీకేటి భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా ఈసీని పరిశీలించి, రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. గిఫ్ట్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రిజిస్ట్రేషన్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మ్యూటేషన్ కు సంబంధించిన మొత్తం పైకం చెల్లించిన తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూములకు సంబంధించి పాత అసెస్మెంట్ ఉంటే దాన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సంబంధిత యాజమాన్యం తప్పకుండా తెలియజేయాలన్నారు. టీడిఆర్ ల వ్యవహారంలో ఇంటి డోర్ నంబర్లను వాణిజ్య వినియోగం కింద మార్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిసిందన్నారు. డోర్ నెంబర్లు పక్కాగా పరిశీలించి రిజిస్ట్రేషన్లు జరిగేలా ఆదేశాలు ఇచ్చారు. ప్రతి రోజు జరిగే రిజిస్ట్రేషన్ వివరాలు ఆధార్, సెల్ నంబర్లతో సహా ఇస్తే ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉంటుందని తెలిపారు. నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆటో మ్యూటేషన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ అమరయ్య, జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్, తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్లు నీరజ, బాలాజీ, నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి,సర్వేయర్ కోటేశ్వరరావు, రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు.

## టైలర్‌లకు అండగా ఉంటాం -- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముత్యాలమ్మ గుడి వీధి కోర్టు సమీపంలో ఉన్న టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద టైలర్స్ డే సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరై, టైలర్స్ కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం టైలర్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో టైలర్లు పెద్ద వారుగా గుర్తించి, ప్రతి టైలర్ సోదరుడికి సొంతిల్లు కల్పించాలని సంకల్పించి గోపాలకృష్ణారెడ్డి బృందావన టైలర్ కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన విషయాన్ని స్మరించుకున్నారు. టైలర్ సోదర సోదరీమణులు నైపుణ్యాభివృద్ధి సాధించి, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. టైలర్స్ సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ని పూలమాలవేసి దృశ్యాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య, ఉపాధ్యక్షులు చెంజి సుబ్రహ్మణ్యం (మణి), మౌలా, రమేష్, కార్యదర్శి చెంగయ్య, ఖజాంచీ చరణ్ టైలర్, కమిటీ సభ్యులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, జీవి అమర్నాథ్ తదితరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులు లీగల్ అడ్వైజర్ కంద్రిగ ఉమా , పట్టణ టీడీపీ అధ్యక్షులు విజయ్ కుమార్ , మునిరాజు నాయుడు , చెంచయ్య నాయుడు , అంజూరు చక్రధర్ (జనసేన నాయకులు) తదితరులు పాల్గొన్నారు.



## పాపా నాయుడు పేట వైఎస్ఆర్సిపి అధ్యక్షుడిగా పసుపులేటి సురేష్



ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

ఏర్పేడు మండలం పాపా నాయుడుపేట వైఎస్ఆర్సిపి గ్రామపంచాయతీ అధ్యక్షుడిగా పసుపులేటి సురేష్ బాబును ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు... మండల పార్టీ అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్ ఆధ్వర్యంలో.. మండల ఇన్చార్జి గున్నేరు కిషోర్ రెడ్డి సారథ్యంలో... సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాల్యం శివయ్య.. ఎన్నికల పరిశీలకుడుగా.. మర్రిమంద ఎంపిటిసి నాగరాజు రెడ్డి పర్యవేక్షణలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. బీసీ సెల్ అధ్యక్షులుగా తిరుత్తని రోశయ్య, రైతు సంఘం అధ్యక్షులుగా నాగా సురేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా మేకలతురు ఆనంద్, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా అక్కిశెట్టి భాను ప్రకాష్, మహిళా విభాగం కు ఎం. దుర్గ ,గ్రామపంచాయతీ ప్రధాన కార్యదర్శిగా మేకలత్తూరు సోమశేఖర్, చేరి శివప్రసాద్, మేకలత్తూరు సతీష్ కుమార్, ఎం ఎం ఢిల్లీ బాబు, కార్యదర్శులుగా మేకలత్తూరు గుణశేఖర్, మేకలత్తూరు తేజ లు ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మేకలత్తూరు ప్రకాష్, బి బాలాజీ, ఎం జై కుమార్, మేకలత్తూరు రాజ, నాగ యోగేంద్ర, టి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ప్రపంచ టైలర్స్‌డే వేడుకలను శనివారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి పట్టణంలోని ఆర్ ఎస్ జంక్షన్ వద్ద కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 1000 మంది పేదలకు అన్నదానం చేశారు.స్వయం ఉపాధి మీద జీవనం సాగించే టైలర్స్ ఏకతాటిపై పోరాటాలు సాగించినపుడే ప్రభుత్వం పరంగా సంక్షేమ పథకాలను అందుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ట్రైలర్స్ సంఘం నాయకులు హరి యాదవ్, రమేష్, సాయి మోహనాచ్చారి, కార్తీక్,, నూర్ జహాన్, ఉషా, గల్లాఆది, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులు



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులచే అనేక ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఇందులో ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి ఒక్క సైంటిస్ట్ జీవిత చరిత్రను కూడా పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది. సైంటిస్టుల జీవిత చరిత్రను వివరించడం జరిగింది. పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన మరియు క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ విచ్చేసి విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్, సైన్సు ఉపాధ్యాయులు విజయ, సత్య సుబ్రహ్మణ్యం, ప్రకాష్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టి కాలనీలో సివిల్ డే అవగాహన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం, గురవరాజు పల్లి కాలనీలో శనివారం,సివిల్ రైట్స్ డే, గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. అంటరానితనం నిర్మూలన, కుల వివక్షత, టి అంగడి వద్ద రెండు గ్లాసుల పద్ధతి నిర్మూలన, మురుగు కాలువల పరిశుభ్రత, మంచినీటి సరఫరా, సిమెంటు రోడ్డు, రెవెన్యూ సర్వీసులు, వాట్సాప్ సేవలు గురించి వివరించారు. పోలీస్,శాఖ భద్రత గురించి, శాంతి భద్రతల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీసెర్వే డిప్యూటీ తహసిల్దార్ దిలీప్ , టి. శంకర్ గ్రామ రెవెన్యూ అధికారి , రేవతి పంచాయతీ కార్యదర్శి ,రేణిగుంట పోలీసుశాఖ , గురవ రాజుపల్లె ఎస్టికాలనీ ప్రజలు పాల్గొన్నారు

## కేవీబీ పురం రైతుల పంట పొలాల్లో విద్యుత్ మోటారు పరికరాలు చోరీ



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

మండల కేంద్రమైనటువంటి కేవీబి పురంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు రైతుల పంట పొలాల్లో ఉన్నటువంటి విద్యుత్ మోటారు పరికరాలైనటువంటి స్టార్టర్లు మరియు వైర్లను చోరీ చేయడం జరిగింది. రైతులు చెప్పిన విధంగా శుక్రవారం రాత్రి విద్యుత్ మోటార్లు వాటి పరికరాలు యధాతథంగా ఉన్నాయని శనివారం పొద్దున్నే రైతులు తమ పొలాలకు వెళ్లే సరికి అందరి పొలాల్లో స్టార్టర్లు మరియు వాటికి సంబంధించినటువంటి వైర్లు చోరీకి గురవడం చూసి లబోదిబో అనడం జరిగింది. వెంటనే సంబంధించినటువంటి రైతులు హుటాహుటిన శనివారం ఉదయాన్నే పోలీస్ స్టేషన్ దగ్గర ఆందోళన చేయడం జరిగింది. ఈ యొక్క స్టార్టర్లు మరియు వైర్లు వేలకొద్ది రేట్లు కలిగి ఉండడం వలన రైతులు ఆందోళన చెందడం జరిగింది. పంట ఇంకొద్ది రోజుల్లో చేతికి వచ్చే సమయానికి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం వలన సరైన సమయానికి పంటలకు నీటిని అందించకపోతే భారీ పంట నష్టం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఇదే తరహాలో తిమ్మసముద్రంలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయని వాపోయారు. మండలంలో ఇలాంటి ఘటనలు మళ్లీ చోటు చేసుకోకుండా సరైన భద్రతను ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వ అధికారులను కోరడం జరిగింది.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి రూరల్ ఎస్సై నాగరాజు




ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ నోబెల్ బహుమతి శాస్త్రవేత్త సైన్స్ లో సాధించిన అనేక విజయాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ వినూత్నంగా ప్రయోగాలు చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు ఆసక్తికరంగా తిలకించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి మాట్లాడుతూ చాలా తక్కువ ఖర్చుతో సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులు ఆలోచించే విధంగా ప్రదర్శించారని సైన్స్ పట్ల అవగాహన టెక్నాలజీ ఆలోచనలు ఆవిష్కరణలు పోటీ తత్వాన్ని ఎదుర్కొని విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు ఉత్తమంగా ప్రదర్శించారని కొనియాడారు విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ నరసింహులు నాగరాజు కిషోర్ ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## లోకనాథం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పనిచేయుచున్న లోకనాథం (లోక) మాతృమూర్తి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. నేడు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు, తిరుపతి శ్రీకాళహస్తి పార్లమెంట్ పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య,డాక్టర్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, కంఠా ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, జూమ్లేష,మెహబూబ్ భాష, ఆరిఫ్, జిలాని, అస్లాం,సర్పంచ్ ముద్దుమూడి రవి, గుణ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ :కోపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ ఖాదర భాష



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ముత్యాలమ్మ గుడి వీధి సంత మైదానం నందు ఆచార్య వీధిలో కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఖాదర భాష అధ్యక్షా స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఒక రోజు ముందే పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇచ్చిన ఈ సందర్భంగా కోపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట తప్పకుండా ప్రతి నెల 1వ తారీఖున లేదా ఒకరోజు ముందే పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని భారత దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నారు. ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎన్నో సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిందని కొనియాడారు ఈ షాకీర్ ఆలీ.లోకేష్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాల సేవలో కళ్యాణ వెంకన్న



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురు పాటి కుమారస్వామి పర్యటన

### కునాటి నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని వెలంపాడు గ్రామం నందు సోమశిల, స్వర్ణ ముఖి కెనాల్ ఎస్ ఎస్ కెనాల్‌లి కాలువను పరిశీలించి అక్కడి ప్రజలు నుండి వివరాలు అడగగా ఇది 2006 నుండి ప్రారంభమైనదని, కొన్ని కారణాల వలన నిలిచిపోయినదని తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ కాలువ పూర్తయితే రైతుల పంటలకు సాగునీరు, అదే విధంగా భూగర్భ జలాలు పెరుగు గతాయని , ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని తెలియ చేశారు. తదనంతరం తిమ్మవరం గ్రామం వి బి జి రాంజీ పనికి ఆహార పథకం కూలీలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని గతంలో వంద రోజులు ఉన్న పథకాన్ని 125 రోజులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పెంచారాని తెలియ చేశారు. వాంపల్లి గ్రామము నందు మధ్యాహ్నం తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశములో బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తో కలిసి పాల్గొని రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలు తెలియజేసి రైతుల కష్టాలకు తోడుగా ఉండాలని కిసాన్ సభ్యులను కోరుతూ నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు వారి నియామక పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు భగీర్తి వెంకటేష్ రాష్ట్ర, జిల్లా కిసాన్ మోర్చా పదాది కారులు, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి గడ్డపై తిరుగులేని శక్తిగా జనసేన.. !

## నియోజకవర్గంలో 80 వేల ఓటు బ్యాంకే టార్గెట్!దేవర మనోహర్..





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ అత్యంత ఉధృతంగా కొనసాగుతోంది. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఏపీ ఇరిగేషన్ ఛైర్మన్ మరియు చిత్తూరు పార్లమెంట్ పరిశీలకులు వేగుళ్ల లీలాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లీలాకృష్ణ మాట్లాడుతూ, చంద్రగిరి గడ్డపై సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా సాగుతోందని, పార్టీ బలోపేతం కోసం జనసైనికులు అంకితభావంతో, సైనికుల్లా కష్టపడుతున్నారని కొనియాడారు. గత ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంలో జనసేన కార్యకర్తలు కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. ?దేవర మనోహర్ నేతృత్వంలో చంద్రగిరిలో జనసేన పార్టీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తోందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, కూటమి నాయకుల సహకారంతో ప్రాంతీయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశించారని, ఆ మేరకు ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సభ్యత్వ నమోదు లక్ష్యాల గురించి దేవర మనోహర్ మాట్లాడుతూ, మార్చి 10వ తేదీ లోపు నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల క్రియాశీలక సభ్యత్వాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ సభ్యత్వాల ద్వారా నియోజకవర్గంలో సుమారు 80 వేల ఓటు బ్యాంక్‌ను స్థిరీకరించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలం పెరగడం ద్వారా భవిష్యత్తులో రాజకీయంగా కీలక మార్పులు వస్తాయని, ప్రతి గ్రామంలోనూ జనసేన జెండా రెపరెపలాడేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 116 పంచాయతీలతో పాటు, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో జనసేన జెండా ఎగురవేసి క్లీన్ స్వీప్ చేస్తామని మనోహర్ ధీమా వ్యక్తం చేశారు. చంద్రగిరి గడ్డపై జనసేనను తిరుగులేని రాజకీయ శక్తిగా మార్చడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏడు మండలాల అధ్యక్షులు కిషోర్,గురునాథ్,నాని,హరి మరియు రూరల్ మండల ఇంచార్జ్ యువరాజ్ ,నియోజక వర్గ ముఖ్య నాయకులు,భారీ సంఖ్యలో జనసేన నాయకులు, వీర మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదును విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# పేదల సేవలో ఎన్డీయే కూటమి సర్కార్

## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

పాలకులంటే జగన్ రెడ్డి లాగా ప్రజలను ఇబ్బంది పెట్టేవారు కాదని, చంద్రబాబు లాగా భరోసా ఇచ్చి అండగా నిలిచే వారని నిరూపిస్తూ నేడు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పేదల సేవలో ముందుకు వెళుతున్నదని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. పేదలకు సేవ చేయడంలో ఉన్న పరిపూర్ణమైన సంతృప్తిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరూ గుర్తించేలా, శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు పరిధిలో ఈరోజు ఉదయం ఆరింటి కల్లా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బంది సేవా స్ఫూర్తితో నిర్వహించారు. దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమంగా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం... రేపు సెలవు దినం కావడంతో, ఒక్క రోజు ముందుగానే ఈరోజు ఉదయం ఆరు గంటలకే రాష్ట్రమంతటా పండగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతినెలా మొదటి తేదీనాడు పెన్షన్లు పంపిణీ చేయడం ప్రభుత్వ సంకల్పానికి మరియు చిత్తశుద్ధికి నిదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.గతంలో ఇచ్చిన పెన్షన్లు లబ్ధిదారులకు చాలీ చాలక పోవడంతో, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్ మొత్తాన్ని పెంచి తూచా తప్పకుండా అందిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని పేర్కొన్నారు. గడచిన ఎన్నికలలో ఎన్డీయే కూటమి హామీ ఇచ్చినట్లు గానే అధికారంలోకి వచ్చిన వెంటనే వివిధ సామాజిక భద్రతా పెన్షన్లు పెంచి, 62, 76, 325 మంది పింఛను లబ్దిదారులకు నెలకు సుమారు మూడు వేల కోట్ల రూపాయలు పింఛను పంపిణీకి వెచ్చిస్తున్నదని, ఇది చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదలకు అందిస్తున్న గొప్ప ఆర్థిక భరోసా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు లక్కమనేని మధుబాబు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

# మా కుటుంబాలపై... అసత్య ప్రసారాలు ఆపండి...



## -సూళ్లూరుపేట టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆవేదన..!

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం లోని మాజీ పార్లమెంటు సభ్యులు గత కొంతకాలంగా నెలవల కుటుంబాలపై మీడియాలలో వస్తున్న కథనాలపై మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం స్పందించారు...మా కుటుంబం ఎక్కడైనా కూసంత ఇసుకను రవాణా చేసిందని మీరు నిరూపించగలరా..? ఈ అవినీతి పనులు చేశారు అని మీ దగ్గర సాక్షాధారాలు ఉన్నాయా..? .ఈ రెండేళ్ల పాలనలో ఎప్పుడైనా ఎవరినైనా కనీసం ప్రతిపక్షంలోనైనా ఎవరినైనా ఇబ్బందులకు గురి చేశామా..?మాకు మా అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలకు అంకితం చేస్తూ మా కూతురు నెలవల విజయశ్రీ పరిపాలన కొనసాగిస్తుందే గానీ... ఎటువంటి మచ్చలేదు...అయినా కొంతమంది పనిగట్టుకుని ఇలాంటి ప్రసారాలను ప్రోత్సహిస్తుండడం సమంజసం కాదు... మా ఇద్దరు కుమారులు ఎక్కడో తిరుపతిలో వారి వారి పని వారు చేసుకుంటున్నారు... అయినా వారిని లేనిపోని వాటిపై అంటగట్టి నిందిస్తూ ప్రచారాలు చేస్తున్నారు... సూటి ప్రశ్న...మా కుటుంబంలో కలహాలు తీసుకొస్తే మీకు ఏంటి లాభం... దీని వెనక ఎవరెవరున్నారో నాకు తెలుసు... వారికి తెలియజేస్తున్నాం... ఎట్టి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాకిచ్చిన ఈ అవకాశాన్ని ప్రజాసేవలో సద్వినియోగం చేసుకోవడం నెలవల కుటుంబ లక్ష్యం... అంటూ ఆవేదన వ్యక్తం చేసిన నెలవల...

# చంద్రగిరి మండలంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



వికసిత్ భారత్ ను ఉత్తేరకపరచడం" అనే నినాదంతో నిర్వహిస్తున్న "జాతీయ సైన్స్ దినోత్సవం" చంద్రగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా మండలవిద్యా శాఖాధికారిని ఎస్. లలిత కుమారి చంద్రగిరి లోని శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల నందు జరుపుకుంటున్న జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని,2026 సైన్స్, టెక్నాలజీ ,ఇంజనీరింగ్ మరియు గణితం రంగాలలో లింగ సమానత్వాన్ని మరియు మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో భారత ప్రభుత్వం " సైన్స్ లో మహిళలు : వికసిత్ భారత్ ను ఉత్ప్రేరకపరచడం"కోసం ఈ సంవత్సరంజరుపుకుంటున్నామని తెలియజేశారు. అలాగే విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు అవకాశం కల్పిస్తూ, వారి నిత్యజీవితంలో సైన్స్ యొక్క గొప్పతనం, ప్రాముఖ్యతను తెలుసుకునే విధంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక రకాల విజ్ఞాన శాస్త్ర నమూనాలను, మరియు ప్రయోగాలను నూతన ఉత్సాహంతో ప్రదర్శింప చేయడం జరిగినది. విద్యార్థులకు వ్యాసరచనా, వక్తృత్వ మొదలైన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది. మండలంలోని జి ఆర్ కె ఆర్ ఎం మరియు ఐతే పల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగినది. ఈ కార్యక్రమంలోఎంఈఓ 2 భాస్కర్ బాబు, శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు: గాలిమురళి నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం కొనతనేరి గ్రామ పంచాయతీ హరిజనవాడలో కూటమి ప్రభుత్వంలో ప్రతి నెల ఒకటవ తేదీన పంపిణీ చేసే పింఛన్లను ఒకటవ తేదీ ఆదివారం కారణంగా ఒకరోజు ముం దుగానే పింఛన్ల పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని మాజీ మండల పార్టీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు కొనియాడారు. వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# ఒకటో తారీఖునే ఎన్టీఆర్ భరోసా పెన్షన్...


## లబ్ధిదారుల జీవితాల్లో నమ్మకపు వెలుగు



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర బలహీన వర్గాలకు ప్రతి నెలా ఒకటో తారీఖునే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించే కార్యక్రమం మండల ఎంపీడీవో వెంకట రత్నమ్మ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ద్వారా నిరంతరంగా, క్రమబద్ధంగా కొనసా గుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నెలవాయి గ్రామంలోని మనోహర్ నాయుడు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నారు ముందు నెలలో ఆయన హాస్పిటల్లో ఉండగా పింఛన్ తీసుకోవడం వీలు కాలేదు అందువలన పోయిన నెలది ఈ నెలది రెండు కలిపి ఎనిమిది వేల రూపాయలు గ్రామ కమిటీ సభ్యులైన సురేష్ బాబు ఆధ్వర్యంలో వారికి అందజేయడం జరిగినది. సమయపాలనకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్య వల్ల లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ పథకం ద్వారా గ్రామాలు, పట్టణాల్లోని లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సచివాలయ సిబ్బంది, సేవా సిబ్బంది చేరుకుని పెన్షన్ మొత్తాన్ని అందజేస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు బయటకు వెళ్లి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా వారి గడప వద్దకే సాయం చేరుతోంది. ప్రతి నెలా ఒకటవ తేదీననే పెన్షన్ అందడం వల్ల కుటుంబాలు తమ నెలవారీ ఖర్చులను సక్రమంగా ప్రణాళిక చేసుకునే వీలు పొందుతున్నాయి. ఔషధాలు, ఆహారం, ఇతర అవసరాల కోసం ముందస్తుగా సన్నద్ధం కావడానికి ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న పేద కుటుంబాలకు ఈ పథకం నిజమైన ఆదరణగా నిలుస్తోంది. పెన్షన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకత, వేగం, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల లబ్ధిదారుల్లో నమ్మకం పెరుగుతోంది. ఒకటో తారీఖు అంటే పెన్షన్ ఖచ్చితంగా అందుతుందనే విశ్వాసం వారికి ఏర్పడింది. వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# తిరుచ్చి వాహనంపై భక్తులకు శ్రీవారి కటాక్షం



ప్రజా భూమి ప్రతినిధి, అప్పలాయగుంట

అప్పలాయిగుంటలో వెలసిన శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి తిరుచ్చిపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శనివారం వేకువ జామున సుప్రభాత సేవతో శ్రీవారిని మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం ఉభయ నాంచారుల సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామిని, పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళ భరిత పుష్పమాలికలతో సుగంధంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు తీర్చారు. అనంతరం మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించగా భక్తులు నారి కేల, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులను కటాక్షించి ఆలయం చేరుకున్న స్వామి అమ్మవార్లకు మంగళహారతులు ఇచ్చి పవళింపు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ హరేంద్రనాథ్, ఆలయ అధికారి వేణుగోపాల్ అర్చకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

## బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత




ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణం 8వ వార్డులో ముందస్తు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేదల సేవలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవన్నీ కుల క్షత్రియ డైరెక్టర్ మిన్నల రవి, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య, రాష్ట్ర బీసీ విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు, పట్టణ అధ్యక్షులు విజయకుమార్, బిఎల్ఎ కె. సుజాత, కో యూనిట్ ఇంచార్జ్ సి. సుజాత తదితరులు హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు.వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు అభిమానులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ కన్నుమూత..!

## -- సౌందర రాజన్ పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన చెవిరెడ్డిభాస్కర్ రెడ్డి..

## -- వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ తరపున కుటుంబీకులకు పరామర్శ..



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు సమీపంలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ శుక్రవారం కన్నుమూశారు. ఆయన తనయుడు ప్రస్తుత ఆలయ అర్చకులు రంగరాజన్ ఆ విషయాన్ని వెల్లడించగా పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తరపున ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సౌందర రాజన్ పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సౌందర రాజన్‌తో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు చెవిరెడ్డి తెలిపారు. ఆయన మరణం హిందూ సంప్రాదయ పరిరక్షణకు, సమాజానికి తీరని లోటు అన్నారు.

### ఆయన ప్రస్థానం..అందరికీ ఆదర్శం

సౌందరరాజన్ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులుగా మాత్రమే అందరికీ తెలుసునని, అంతకు ముందు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకునిగా, రిజిస్ట్రార్‌గా మంచి పేరు సంపాదించుకున్నట్టు చెవిరెడ్డి వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలకంగా వ్యవహరించారని స్పష్టం చేశారు. ఆలయంలో హుండీ వ్యవస్థ లేకుండా భక్తుల నుండి ఎటువంటి టిక్కెట్లుకు రుసుము వసూలు చేయకుండా భక్తులు అందరికీ సమాన దర్శనం అన్న సిద్ధాంతాన్ని కట్టుదిట్టంగా అమలు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆలయాలపై ప్రభుత్వాల జోక్యానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ హిందూ ధార్మిక పరిరక్షణకై పోరాడుతూ గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా చరిత్రలో నిలిచిపోయారని చెవిరెడ్డి కొనియాడారు.

# చంద్రగిరిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు ..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

టైలర్స్ డే సందర్భంగా చంద్రగిరి మండలం నాగయ్య గారి పల్లె సమీపంలోని అరుణోదయ వృద్ధాశ్రమంలో చంద్రగిరి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు స్వయంగా భోజనం వడ్డించి, వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, "టైలర్ వృత్తి కేవలం జీవనోపాధి మాత్రమే కాదు, సమాజానికి సేవ చేయడం కూడా మా బాధ్యత" అని పేర్కొన్నారు.రెడీమేడ్ దుస్తుల యుగంలో కూడా ప్రత్యేక కొలతల దుస్తులు, డిజైనర్ డ్రెస్సుల కోసం ప్రజలు టైలర్లను ఆశ్రయిస్తుండటం, ఈ వృత్తి ప్రాధాన్యాన్ని తెలియజేస్తోందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరిలోని ప్రిన్స్ టైలర్స్, రాధా టైలర్స్, శంకరా టైలర్స్, చంద్ర టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిరి కోన లక్ష్మీనరసింహస్వామి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకటనారాయణబట్టి



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

తిరుపతి జిల్లా నారాయణవనం మండలంలోని సింగిరి కోన లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకటనారాయణ భట్టి విచ్చేసి హోమం లో పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ ట్రస్ట్ సభ్యులు పీ గిరిబాబు ఆలయ మర్యాదలతో మేళతాళాల మంగళ వాయిద్యాలు నడుమ అర్చకుల వేదమంత్రాలు తో స్వాగతం పలికి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - మేకల తిరుమలరెడ్డి

## 230 మంది రైతులకు రాయితీ పశువుల దాణా పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

రాష్ట్రంలోని పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సబ్సిడీతో పశువుల దాణా అందించి ఆదుకుంటుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. శనివారం కుప్పం బాదూరు పశువైద్యశాల పరిధిలోని రాయల చెరువు, సికె పల్లి గ్రామపంచాయతీలలో పాడి రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల చెరువు మునక ప్రాంతానికి చెందిన 230 మంది పాడి రైతులకు దాణా బ్యాగులను అందించామని తెలిపారు. రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల డైరెక్టర్ చిన్న బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం గోకులం షెడ్లు, నెలరోజులపాటు ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కుప్పం బాదురు పశువైద్యశాల వైద్యాధికారిణి భువన మాట్లాడుతూ ఒక దాణా బస్తా ధర రూ. 1110 రూపాయలు, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో పాడి రైతులకు రూ. 555 రూపాయలకే అర్హులైన ప్రతి ఒక్కరికి పశువుల దాణా అందజేస్తామన్నారు, రాయలచెరువు చెరువు మునక పాడి రైతులకు శాసనసభ్యులు పులివర్తి నాని ఇచ్చిన మాట ప్రకారం రాయితీతో పశువుల దాణా అందించినందుకు వర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ప్రభాకర్, బాదురు కోటేశ్వర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టి వేణుగోపాల్ రెడ్డి, రైతులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన మునిసిపల్ కమిషనర్ : ఫజులల్లా



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

మండలంలోని కలగురు పేట లో శనివారం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ అయినా ఫజులుల్లా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన కమిషనర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు,డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేయాలని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వేణుగోపాలపురం హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో కిచెన్ గార్డెన్‌కు శుభారంభం

## విద్యార్థుల్లో ప్రకృతి ప్రేమ, స్వయం సమృద్ధి భావన పెంపొందించే దిశగా ముందడుగు




ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం ఎంపీబీఎస్ హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో కిచెన్ గార్డెన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయురాలు భారతి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో కూరగాయల విత్తనాలను విత్తారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమాభిమానాలు పెంపొం దించేందుకు మరియు స్వయం సమృద్ధి భావనను అలవర్చేందుకు కిచెన్ గార్డెన్ ఎంతో దోహదప డుతుందని తెలిపారు. పాఠశాల అవసరాలకు అనుగుణంగా తాజా, సేంద్రియ కూరగాయలను పండించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని విత్తనాలు నాటడంలో చురుకుగా సహకరించారు. భవిష్యత్తులో ఈ తోట ద్వారా పాఠశాలకు అవసరమైన కొన్ని కూరగాయలను స్వయంగా పండించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కిచెన్ గార్డెన్ కార్యక్రమం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే దిశగా ఒక మంచి ప్రారంభంగా నిలిచింది. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, మార్చి 01, 2026



# విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలి





-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సైన్స్ ల్యాబ్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:
విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్ర సాద్ సూచించారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కోడూరు మండలం బడేవారిపాలెంకు చెందిన సమగ్ర శిక్ష సెక్టోరి యల్ ఆఫీసర్ బడే కిషోర్ బాబు రూ.8లక్షలు వ్యయంతో తమ స్వగ్రామం బడేవారిపాలెం జడ్పీ హైస్కూలుతో పాటు, ఉల్లిపాలెం జడ్పీ హైస్కూల్, లింగారెడ్డిపాలెం హైస్కూళ్లలో ఏర్పా టు చేశారు. బడేవారిపాలెం, ఉల్లిపాలెంల్లో సైన్స్ ల్యాబ్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖప ట్నంలో చదువుకుని పరిశోధనా రంగానికి కీలకమైన రామన్ ఎఫెక్ట్ కనుగొని ఉన్నత స్థాయి ఖ్యాతి పొందిన సర్ సీవీ రామన్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. దాత బడే కిషోర్ బాబు సమకూర్చిన సైన్స్ ల్యాబ్ సద్వినియోగం చేసుకుని చిన్న వయసులోనే పరిశోధనా రంగంలో రాణించే స్థాయికి ఎదగాలని కోరారు. దివిసీమలోని ఎడ్లంకకు చెందిన మైనేని హరిప్రసాద్ అణు శాస్త్రవేత్తగా ఎదిగి, పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి, పద్మశ్రీ పురస్కారం అందుకున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో పేదరికాన్ని ఎదుర్కొని, వెనుకంజ వేయకుండా చదువుకుని ఉన్నతంగా ఎదిగి ఇప్పుడు తన స్వగ్రామంలోని పాఠశాలకు క్రమం తప్పకుండా సహాయం అందిస్తున్న దాత బడే కిషోర్ బాబును విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికాన్ని విద్యతో జయించి స్వగ్రామానికి సేవ చేస్తున్న దాత కిషోర్ బాబును సత్కరించారు.దాత కిషోర్ బాబు మాట్లాడుతూ తాను, తన సోదరి ప్రాథమిక విద్యాభ్యాసం సమయంలో పేదరికంతో చదువుకు దూరమయ్యే సమయంలో నాడు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సహకారంతో అవనిగడ్డలోని గాంధీ క్షేత్రంలో నిర్వహిస్తున్న పాఠశాలలో కొద్దికాలం చదువుకున్నట్లు తెలిపారు.

తన చదువుకు ఆటంకం కలుగకుండా నాడు సహకరించిన బుద్ధప్రసాదుకు ధన్యవాదములు తెలిపారు. తాను సమకూర్చిన సైన్స్ ల్యాబ్ పరికరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటుచేసిన సైన్స్ ల్యాబ్లను, సైన్స్ డే పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రదర్శన అంశాలను ఎమ్మెల్యే తిలకించి దాతను, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, పిట్టలంక సర్పంచ్ కనగాల





వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్లు మర్రె గంగయ్య, బొర్రా విఠల్ రావు, పూతబోయిన కరుణకుమార్, మాజీ ఎంపీపీ మాచర్ల భీమయ్య, ఎంపీడీవో సుధా ప్రవీణ్, ఇంచార్జ్ తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, ఎంఈఓలు టివిఎం రామదాసు, నాంచారయ్య, ఎస్ఐ చాణక్య, మాజీ సర్పంచ్ బడే నాగరాజు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కోట రాంబాబు, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



## అవనిగడ్డలో ఒక్కరోజు ముందుగానే 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, అవనిగడ్డలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. ఆదివారం సెలవు దినం కావడం తో, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు.టీడీపీ నాయకులు స్వయంగా పాల్గొని, వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు పెన్షన్లను అందజేశారు. ఉదయం నుండే పంపిణీ ప్రక్రియ ప్రారంభించి, సకాలంలో నగదు అందేలా చర్యలు తీసుకున్నారు. పెంచిన పెన్షన్ మొత్తాన్ని నేరుగా ఇంటి వద్దే అందుకోవడం పట్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరియు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర



రావు, అవనిగడ్డ క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ పార్టీ నాయకులు దాసినేని శ్రీనివాసరావు, ఘంటసాల రాజమోహనరావు, షేక్ బాబావలి, బట్టు నరసింహారావు, మెగవత్తు గోపి, జట్టావత్తు శ్రీను, కొండవీటి గోవింద్, మైల హరిబాబు, గాలం శ్రీను, కైతేపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ మరమ్మతులు చేపించిన పులిగడ్డ పంచాయతీ ప్రెసిడెంట్

**- దాసరి విజయ్ కుమార్**



అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:
పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని పల్లెపాలెం, గౌడపాలెం, వసుమట్ల వెళ్లే పైప్ లైన్ దారిలో భారీగా చెట్లు ఉండటం వల్ల పైప్ లైన్ డామేజ్ అవడంతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే స్పందిం చిన సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మరియు పంచాయతీ ఈవో బి.అనిత కలసి సమస్యను చూసిన



వెంటనే జెసిబి సహాయంతో అక్కడే ఉండి భారీ పిచ్చి చెట్లను తొలగించి గుంత తవ్వించి డ్యామేజ్ ను గుర్తించారు.. పైప్ లైన్ సంబంధించి సామాన్లను విజయవాడ నుండి ర ప్పించి సాధ్యమైనంతవరకు త్వరగా పైప్ లైన్ రిపేరు చేసి వాటర్ వదిలే విధంగా ప్రయత్నం చేస్తా మ ని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మరియు పంచాయతీ ఈవో బి అనిత గ్రామస్తులకు తెలి పారు. గ్రామస్తులకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడడమే మా లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

## ఒక్కరోజు ముందే పెన్షన్ : గోపు సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
కానూరు పంచాయతీ లోని కానూరు గ్రామం లోని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకటవ తారీకు ఆదివారం రావటం వలన పెన్షన్ ఒకరోజు ముందస్తు గా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. సామాజిక భద్రత పెన్షన్ తీసుకుంటున్న భర్త ప్రమాదవశాత్తు, లేదా అనారోగ్యంకారణంగా, వృధాప్య వయస్సు లో చనిపోతే అతని భార్యకు తదుపరి నెల నుంచే పింఛను అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం మంచిగా ఉందని చెప్పారు. దేశములో ఎక్కడ లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకము ను చాల సమర్ధ వంతంగా మన ముఖ్య మంత్రి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్ , దివి మహేష్, బొల్లిశెట్టి నాని, వంక నాగమల్లేశ్వరావు,ఆముదాలపల్లి వెంకటేశ్వరావు, బోట్ల వెంకటేశ్వరావు, ఆముదాలపల్లి పిచ్చయ్య, గోవ్వాడ లక్ష్మణ, మరీదు వీరరఘువరావు, తదితరులు పాల్గొన్నారు.






## ఎగుమతుల ప్రోత్సాహమండలి సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :
జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, వారికి కావాల్సిన సహకారం అన్ని విధాల అందిస్తామని ప్రభుత్వ రాయితీలు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరం లోని వారి చాంబర్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతులు ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి పరిశ్రమల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పాలసీ కింద జిల్లాలో 850 దరఖాస్తులు అందగా అందులో 755 దరఖాస్తులకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసి ఆమోదించామన్నారు. ఇంకను పెండింగ్లో ఉన్న 95 దరఖాస్తులను వేగవంత వాణిజ్యం కింద సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 2079 దరఖాస్తులను రుణం మంజూరు కోసం బ్యాంకులకు పంపగా 897 దరఖాస్తులకు 8.26 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయి మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ పీఎంఈజీపి పథకం కింద 239 దరఖాస్తులను రుణం మంజూరు కోసం బ్యాంకులకు పంపగా అందులో 142 యూనిట్లు నెలకొల్పడం జరిగిందన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందం కుదుర్చుకున్న 12 భారీ కంపెనీలకు సంబంధించి అవసరమైన సౌకర్యాలను సత్వరమే కల్పించి పరిశ్రమలు నెలకొల్పుటకు చొరవ చూపాలన్నారు. ర్యాంపు కార్యక్రమం ద్వారా పరిశ్రమల నెలకొల్పుటకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాలు, కార్యశాలలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎం ఎస్ ఎం ఈ, నానో పార్కులు ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. పామర్రు నియోజకవర్గంలో అయినంపూడి 6.91 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయుటకు అన్ని పనులు వచ్చే మార్చి నెలాఖరిలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 5 ఎం.ఎస్.ఎం.ఇ యూనిట్ లకు3 కోట్ల 97 లక్షల 40 వేల 467 రూపాయల పెట్టుబడి రాయితీ, అమ్మకం పన్ను తిరిగి చెల్లింపు రాయితీ, స్టాంపు డ్యూటీ తిరిగి చెల్లింపు రాయితీలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆర్ వెంకటరావు, ఏపీఐఐసీ జెడ్ ఎం బాబ్జి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శ్రీనివాసరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమలను సత్వరమే నెలకొల్పాలి

**కలెక్టర్ డీకే బాలాజీ**



మచిలీపట్నం :
జిల్లాలో మంజూరైన పరిశ్రమల యూనిట్లను సత్వరమే నెలకొల్పుటకు ఎదురవుతున్న అడ్డంకులను వెంటనే తొలగించేందుకు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో పరిశ్రమల అధికారులు, ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మంజూరైన 230 పరిశ్రమల యూనిట్ల పురోగతిపై యూనిట్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లవల్లి పారిశ్రామిక వాడలో మంజూరై ఇంకా నెలకొల్పకుండా ఉన్న పరిశ్రమల యూనిట్లకు అవసరమైన విద్యుత్ కనెక్షన్లు, ప్రణాళిక ఆమోదాలు, రిజిస్ట్రేషన్లు తదితర అన్ని రకాల సౌకర్యాలను వెంటనే కల్పించి యూనిట్లు నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. ఇంకా ఎందుకు యూనిట్లు ప్రారంభించలేదు వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే మొదలు పెట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మంజూరైన యూనిట్లకు సంబంధించి ఏమేమి అనుమతులు ఇచ్చారో అటువంటి విషయాలను వెంటనే సంబంధిత పారిశ్రామికవేత్తలకు తెలియజేసి యూనిట్లు నెలకొల్పేందుకు ప్రోత్సహించాలన్నారు. పారిశ్రామికవేత్తలకు ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని విధాలుగా సహకరిస్తున్నప్పటికీ ఇంకను యూనిట్లు నెలకొల్పుటకు ముందుకు రాకపోతే అటువంటి పారిశ్రామికవేత్తలకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.వచ్చే సమావేశంలో గానైనా మరింత పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆర్ వెంకటరావు,ఏపీఐఐసీ జడ్ ఎం బాబ్జి, ప్రత్యేక అధికారులు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, డి సి ఓ చంద్రశేఖరు, మార్క్ఫెడ్ డి ఎం మురళీకృష్ణ, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రవీంద్రారెడ్డి, గనులు భూగర్భ శాఖ ఏజి కొండారెడ్డి, డి ఎల్ డి వో లు సునీత శర్మ, రాజేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో వైభవంగా వడి బియ్యం మహోత్సవం

### 400 మంది మహిళలకు వడి బియ్యం పంపిణీ

ముదిగుబ్బ, ప్రజాభూమి



ముదిగుబ్బ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం వడి బియ్యం పంపిణీ కార్య క్రమం భక్తి, శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.వాసవి మాత జీవిత చరిత్ర పఠనం – యువతకు ఆధ్యాత్మిక సందేశంవాసవి మాత జీవిత చరిత్ర 'అమృత కలశం'ను పఠించి, నేటి యువతకు అమ్మవారి త్యాగం, ధర్మబోధలను వివరించిన సుమారు 400 మంది మహిళలను సత్కరించి వడి బియ్యం అందజేశారు. వాసవి మాత ఆదర్శాలను సమాజంలో విస్తరింపజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆర్యవైశ్య యువజన సంఘం తెలి పింది. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆధ్యాత్మిక వాతావరణం ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. అర్చకులు రంగాచార్యులు మూలవిరాట్కు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రోచ్చారణల మధ్య సాగిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లాయి. భారీగా తరలివచ్చిన మహిళా మణులు ముదిగుబ్బ మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జిల్లాలోని పలు మండలాల నుంచి ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సుమారు 390 మంది ఆడపడుచులకు వడిబియ్యం పంపిణీ చేశారు. ఆర్యవైశ్య మహిళల విశేష కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు అంబటి జయశ్రీ, భాగ్యరేఖ, సునీత, హరిణి, కృష్ణం మాధవి, భాను, కనక, రాధా, ప్రవల్లిక, సుకన్య, శ్రీవల్లి, వాసవి, లక్ష్మి, అఖిల, నిహారిక, కుమారి, సువర్ణ, మాధవి, పాతూరు లక్ష్మి ఉషా, లతా, రమ్య, సిరి, భారతి, కల్పన, శిరీష, సాయిలీల, గీతావాణి, సుగుణ తోపాటు స్మైలీ స్టార్స్ బృందం తదితరులు చురుకుగా పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు సైతం కార్యక్రమానికి సహకరించారు. మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన కార్యక్రమం వాసవి మాత ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సేవాభావం, ధార్మిక చైతన్యం పెంపొందాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. మహిళా శక్తి సమూహబలం ఈ వడి బియ్యం మహోత్సవంలో ప్రతిఫలించిందని పలువురు అభిప్రాయపడ్డారు.



## ముగిసిన ఏఐ సర్టిఫికెట్ కోర్సు శిక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థినులు సాంకేతిక విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్తులో మెరుగ్గా రాణించాలని ఎన్ఎస్పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి సూచించారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గత 15 రోజులుగా ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షణా అభియాన్ పథకం కింద గుంతకల్లు ఎస్.కే.పీ ప్రభుత్వ కళాశాల సహకారంతో ఎస్.ఎల్.ఆర్ సంస్థ ఇస్తున్న శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా సృజనాత్మక చిత్రాలను, వీడియోలను రూపొందించడమే కాకుండా కళాశాల గీతాన్ని, హిందూపురం పరిసర గ్రామాల ప్రాశస్త్యాన్ని వివరించే గీతాలను విద్యార్థులే స్వయంగా సృష్టిస్తూ, ఆహ్వానపత్రాలు, ఇతర బ్రోచర్లు అందంగా తీర్చిదిద్దగలుగుతున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సంపాదించుకోవాలని సూచించారు. అనంతరం దాదాపు 100 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేషులు, ఐక్యూ ఏజీ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, ఎక్స్ఎల్ఆర్ సంస్థ సౌత్ ఆంధ్రా రీజనల్ మేనేజర్ సుబాష్ చంద్రబోస్, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు పార్వతి, నందిని, అప్సానా, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు పాల్గొన్నారు.

## శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నేషనల్ సైన్స్ డే వేడుకలు

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణములోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నేషనల్ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వాటిని వారు పరిశీలించి, ఆ ప్రాజెక్టు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సైన్స్ ఎగ్జిబిషన్ అనేది అందరూ అలవాటు చేసుకోవాలని, అప్పుడే మెదడుకు మంచి నైపుణ్యము, అనుభవము చేకూరుతుందని తెలిపారు. క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను ఉపాధ్యాయులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ చాంద్ భాషా, డైరెక్టర్లు పోలా ప్రభాకర్, డాక్టర్ బి వి సుబ్బారావు కూడా విద్యార్థుల నమూనాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగభూషణం, ఇంచార్జ బినోయి ఫ్రాన్సిస్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

## ప్రపంచ మహాసభల్లో గోదావరి కవికి మూడు విభాగాల్లో సత్కారం

**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

అమలాపురం కిమ్స్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన మూడవ ప్రపంచ మహాసభల్లో రామచంద్రపురంకు చెందిన విద్యావేత్త, తెలుగు అధ్యాపకులు,గోదావరి కవి డా. ర్యాలి శ్రీనివాసు మూడు విభాగాల్లో ప్రతిభ కనబరిచి సత్కారం పొందారు. ఈ సందర్భంగా కవి డా.ర్యాలి శ్రీనివాసువిడుదల చేసిన ప్రకటనలో వివరాలు తెలియజేశారు. తెలుగు భాష నాడు నేడు అంశంపై సదస్సుకు అధ్యక్షులుగాను అలాగే ప్రస్తుత సమాజంలో ప్రసార మాధ్యమాల నిర్వహణ, సమాచార నిక్షిప్తత, సమస్యలు,




ప్రయోజనాలు వంటి విషయాలపై ప్రసంగించానని తెలిపారు అదేవిదంగా ప్రపంచ సభల కవి సమ్మేళనంలో పాల్గొని రాత్రి కేం తెలుసు శీర్షికన కవిత చదివానని వివరించారు. ఈ సందర్భంగా మూడు సదస్సులలోనూ సత్కారం అందుకున్నట్టు చెప్పారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వపు రిజిస్ట్రార్ ఆచార్య డా. గౌరీశంకర్, డా, తరపట్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు పినిపే సత్యనారాయణ, మెహర్ సుజాత , తిలక్ లతో బాటు, కవులు అభినందించారు.. గోదావరి కవి ప్రపంచ సభలలో ప్రతిభ కనబరచడంపై మోరంపూడిలోని జాస్తి బుల్లెమ్మాయి విద్యాసంస్థల డైరెక్టర్ చిట్టూరి వెంకటేశ్వరరావు, సాహితీ గోదావరిసంస్థ సభ్యులు అభినందనలు తెలిపారు.

## కల్తీ పాలు ఘటన: బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు



- నగరానికి చేరుకొనున్న ప్రత్యేక నిపుణుల బృందం
- జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామా నాయుడు

**ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**

తూర్పు గోదావరి జిల్లాలో కల్తీ పాలు ఘటనపై ప్రభుత్వం సీరియస్ స్పందిచడం జరిగిందనీ, మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ప్రత్యేక నిపుణుల బృందం రావడం జరుగుతోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. శనివారం కిమ్స్ రెయిన్బో ఆసుపత్రులను సందర్శించి అక్కడ బాధితుల కు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతూన్న వారి ఆరోగ్య పరిస్థితిని, వైద్య సేవల స్థితి, చికిత్సా వివరాలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వివరించారు. మంత్రి వెంట మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, డీఎమ్హెచ్వో డా. కె వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ పట్ల ఈ ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన శ్రీకాకుళం త్రాగునీటి మరియు రాజమండ్రి కల్తీ పాల ఘటనలు ప్రభుత్వ ప్రతిస్పందనలో కఠినత, జాగ్రత్తల అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. సాధారణంగా ప్రజలు గేదె పాలను ఎక్కువగా తీసుకుంటున్నందున, అటువంటి పాలను నిల్వ, సరఫరా చేసే విధానంలో ఏర్పడే ప్రమాదాలు మళ్లీ జరుగకుండా అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ, తగిన కఠినచర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. కల్తీ పాల కారణంగా అనారోగ్యంతో బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబిస్తుందన్నారు. హైదరాబాదు నుండిఅపోలో, ఏఐజీ తదితర ఆసుపత్రులకి చెందిన ప్రత్యేక వైద్య నిపుణుల బృందాన్ని రాజమండ్రి తీసుకు వచ్చి మరింత సమగ్ర వైద్య పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని, ఆమేరకు వైద్య బృందం రావడం జరుగుతోందని వెల్లడించారు. కిమ్స్, రెయిన్బో, ఆసుపత్రులలో వైద్య సేవలు పొందుతున్న బాధితులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామా నాయుడు పరామర్శించారు. మధ్యాహ్నంకు కిమ్స్ హైదరాబాద్ నుండి డా. సుభాష్ కౌల్, డా. కోడూరి వెంకట కృష్ణ చైతన్య, అపోలో హాస్పిటల్ నుండి డా. కంది క్రాంతి కుమార్, ఏఐజీ హాస్పిటల్ నుండి డా. ఆదర్శ్ సింగంశెట్టి రాజమండ్రి చేరి బాధితులపై ప్రత్యేక వైద్య సమీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కుళుషిత పాలు సరఫరా చేసిన గణేష్ ను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి బాధితుడికి మెరుగైన వైద్య పర్యవేక్షణ, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలను నిరంతరం అందిస్తూ, మరింత శ్రద్ధతో పరిష్కారం చేపడుతోందని ఈ సందర్భంగా అధికార వర్గాలు తెలిపారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, కల్తీ పాల ఘటన అత్యంత బాధాకరమైనదిగా పేర్కొన్నారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి బాధితులకు అండగా నిలవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని యంత్రాంగాలను అప్రమత్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టంగా తెలిపారు. బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టంగా సూచించినట్లు తెలిపారు. ఈ దిశలో భాగంగా నిమ్మల రామానాయుడు ఈరోజు బాధితులను ప్రత్యక్షంగా పరామర్శించినట్లు చెప్పారు. అలాగే, కల్తీ పాల ఘటన ఎలా జరిగింది, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరుగకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో మంత్రి పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, ఘటనపై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఉండటం తెలిసిందే. జిల్లా యంత్రాంగం పూర్తిగా ఈ ఘటనపై నిమగ్నమై, సమస్య పరిష్కారానికి కృషి చేస్తూనే ఉన్నట్లు తెలిపారు. అలాగే, ఘటనకు సంబంధించిన వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడమే కాకుండా, బాధితులకు అవసరమైన పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తున్నట్లు కూడా వెల్లడించారు.

## 100 మత్స్యకార కుటుంబాలకు బోట్లు, వలల పంపిణీ

**పూర్తిస్థాయిలో ముందుండి సమన్వయం చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**ప్రజాభూమి ప్రతినిధి - నరసాపురం**



నరసాపురం తీర ప్రాంత గ్రామాల్లో నేడు పండుగ వాతావరణం నెలకొంది. మొంథా తుఫాన్ పునరావాస ప్రాజెక్టు 2025-26 క్రింద పేద మత్స్యకార కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.70 వేల విలువైన బోట్లు, వలలు ఉచితంగా పంపిణీ చేశారు. రాజమండ్రి రామకృష్ణ మిషన్ రూ.70 లక్షల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, పెదమైనవాని లంక గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, రామకృష్ణ మిషన్ బేలూరు మఠ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ స్వామి సత్యేషానందజీ మహారాజ్ చేతుల మీదుగా బోట్లు, వలలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, మొంథా తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన మత్స్యకార కుటుంబాల జీవనోపాధిని పునరుద్ధరించేందుకు జిల్లా పరిపాలన తరఫున ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. రామకృష్ణ మిషన్‌తో స్వయంగా సంప్రదించి ఆర్థిక సహాయాన్ని సమకూర్చి, కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయించినట్లు పేర్కొన్నారు. మొదటిదశలో 100 కుటుంబాలకు సహాయం అందించగా, మొత్తం 300 కుటుంబాలను ఆదుకునే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ బోట్లు, వలలను భగవంతుని ప్రసాదంగా భావించి సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే పెదమైనవానిలంక గ్రామాన్ని సముద్ర కోత నుంచి రక్షించేందుకు రూ.13 కోట్లతో రక్షణ గోడ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ పేద మత్స్యకారులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన రామకృష్ణ మిషన్‌ను అభినందించారు. సమాజంలో సేవాభావం పెంపొందించాలని, స్వామి వివేకానంద బోధనలను ఆదర్శంగా తీసుకొని జీవించాలని సూచించారు. స్వామి సత్యేషానందజీ మహారాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద సందేశం ప్రకారం మానవ సేవే మాధవ సేవ అని, సమాజహితానికి రామకృష్ణమిషన్ కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో ఈ సహాయం అందించగలిగినందుకు ఆమెను అభినందించారు. బోట్లు, వలలు అందుకున్న లబ్ధిదారులు తమ జీవితంలో ఇది మరపురాని సంఘటన అని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు అద్దె బోట్లపై ఆధారపడిన తమ కు ఇప్పుడు సొంత బోటుతో జీవనోపాధి సాధించే అవకాశం లభించిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, మత్స్య శాఖ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వేట్లపాలెం ఘటన మాటలకందని విషాదం

- ప్రమాదంలో పెద్ద ఎత్తున కార్మికులు మృతి చెందడం బాధాకరం
- బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం
- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**ప్రజాభూమి బ్యూరో - కాకినాడ**

సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుళ్ళ ఘటన మాటలకందని విషాదమని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హుటాహుటిన వేట్లపాలెంలో ఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రెవెన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేశారు. అనంతరం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఘటనా స్థలం నుండి నేరుగా కాకినాడ జిజిహెచ్ కు చేరుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు కోరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదంలో పెద్ద ఎత్తున కార్మికులు మృతి చెందడం బాధాకరమని, బాధిత కుటుంబ సభ్యులను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

## మానవత్వంతో కూటమి ప్రభుత్వం.. వృద్ధురాలికి పింఛన్ సొమ్ము అందజేసిన మంత్రి రామానాయుడు


**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామంలో శనివారం వృద్ధురాలికి పెన్షన్ సొమ్ము నాలుగు వేల రూపాయలను ఆయన అందజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వెయ్యి రూపాయలు పెంచి అందజేస్తున్నామని ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని మర్చిపోకూడదన్నారు. పూరింట్లో నివసిస్తున్న ఆమె కుటుంబ పరిస్థితులను, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న సచివాలయ ఉద్యోగులను పిలిచి గృహ నిర్మాణ పథకంలో ఇల్లు మంజూరు జరిగేలా పేరు నమోదు చేయాలని,



ఆదేశించడంతోపాటు గృహ నిర్మాణ శాఖ అధికారుల కు ఫోన్ చేసి మరీ చెప్పారు. సమీప మరొక ఇంటికి వెళ్లి దివ్యాంగుడిని పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో అత్యధికంగా పెన్షన్ సొమ్ము అందిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలపై చర్చ జరిగే దేవాలయం లాంటి అసెంబ్లీ సమావేశాలకు జగన్,ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎస్కేప్ అవ్వడం ప్రజాస్వామ్యం పట్ల విలువ, గౌరవం లేదన్నారు. అసెంబ్లీకి ఎస్కేప్, శాసనమండలికి వాకౌట్, రోడ్డు మీదకు వస్తే రఫ్ఫా రఫ్ఫా సంస్కృతి వైసిపిదన్నారు. 2029లో అధికారంలోకొస్తే పొట్టేళ్ల నరికి నట్టు రఫ్ఫా, రఫా అంటూ వైసిపి రాక్షసత్వం ప్రదర్శిస్తుందన్నారు. మానవత్వంతో పని చేసే కూటమి ప్రభుత్వం కొనసాగాలో, రాక్షసత్వం గల వైసిపి వాళ్లు కావాలో, రెండు పార్టీల తేడాను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టి మరోసారి దగా మోసం చేయాలని వైసిపి చూస్తుందన్నారు. జగన్కు ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పునిచ్చినా ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా ఇంకా తప్పిదాలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు అనుభవం, పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ అండతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వాన్ని మరో 15 ఏళ్లు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని మంత్రి రామానాయుడు తెలిపారు. పురాణకాలంలో యజ్ఞాలను అడ్డుకున్న రాక్షసుల్లా నేడు అభివృద్ధిని మంచి కార్యక్రమాలను అడ్డుకునే దుష్ట శక్తి గా వైసిపి తయారైందన్నారు.వైసీపీ అనుకూల మీడియా అసత్య కథనాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని మాయమాటలు నమ్మితే రాష్ట్ర అభివృద్ధికి ముప్పు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాముల రజని కుమార్, గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, పాశర్ల సింహాచలం, పాశర్ల శ్రీనివాస్, రావాడ వెంకటేష్, మద్దు సత్యనారాయణ, మద్దు వాసు, బొడ్డు శ్రీను, ఈనాడు రమణ, కచ్చెట్టి సురేంద్ర, మద్దాల రాహుల్ సాయి, తదితర నాయకులు పాల్గొన్నారు

## మందేశ్వర స్వామిని దర్శించుకున్న సినీనటుడు రాజీవ్ కనకాల



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట.**

కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ మందేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల శనివారం దర్శించుకున్నారు. కోనసీమ ప్రాంతంలో జరుగుతున్న ఓ సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్న ఆయన శనివారం ఉదయం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తైలాభిషేకం చేశారు. ఈ ఆలయంలో శని ప్రతిష్టించిన శివలింగం కొలువై ఉందని తెలుసుకుని దర్శనార్థం వచ్చినట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఎంతో ప్రశాంత వాతావరణం అనుభూతి చెందానని చెప్పారు. శని దోషాలు ఉన్నవారే ఈ ఆలయానికి రావాలనే అపోహ తప్పని, ఎవరైనా భక్తితో వచ్చి స్వామి వారి దర్శనం చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## వేట్లపాలెం ఘటనలో అధికారులను అప్రమత్తంచేసిన మంత్రి

**ప్రజాభూమి ప్రతినిధి - వేట్లపాలెం / సామర్లకోట**

వేట్లపాలెం లో శనివారం మధ్యాహ్నం జరిగిన పేలుడు ఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి కందుల దుర్గేష్ సంఘటన స్థలానికి హుటా హుటిన చేరుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ పేలుడు ఘటనాస్థలన్ని మంత్రి కందుల దుర్గేష్ తో పాటు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. రెవెన్యూ, పోలీసు,అగ్నిమాపక శాఖ అధికారులతో సమీక్ష..సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీచేశారు. పేలుడు ఘటన హృదయవిదారకమని మంత్రి దుర్గేష్ అన్నారు. మృతదేహాలను



చూస్తుంటే బాధగా ఉందన్న మంత్రి దుర్గేష్..ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించి..అన్ని విధాల ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## మార్చి 8 'మహిళా దినోత్సవం'ను జయప్రదం చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్. పురం**

మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గిరిజనమహిళా, రైతు మరియు కార్మిక సంఘాలు ఏకతాటిపైకి ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు పిలుపునిచ్చారు. మండలంలోని రేకపల్లి కేంద్రంలో బొప్పెన భీమయ్య కార్యాలయం ముందు శనివారం వివిధ ప్రజా సంఘాల మండల కమిటీల ఉమ్మడి సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ సామాజిక పరిస్థితుల్లో ప్రజా సంఘాల ఐక్యత ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ముఖ్యంగా మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. గిరిజన, మహిళా, రైతు మరియు కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో మార్చి 8న గ్రామగ్రామాన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో మరియు సమాన వేతనం, హక్కుల సాధనలో మహిళా సంఘాల పాత్ర కీలకమని చర్చించారు.




గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యలు, అడవి హక్కుల చట్టం అమలు, ఉపాధి హామీ పథకంలో పని దినాల కల్పన మరియు కనీస వేతనాల గురించి గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈ సమావేశంలో కింది ప్రధాన ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ గళాన్ని వినిపించారు. మహిళా సంఘం మహిళా రిజర్వేషన్లు, భద్రత మార్చి 8 వేడుకల నిర్వహణ.గిరిజన సంఘం పోడు భూముల పట్టాలు, గిరిజన హక్కుల పరిరక్షణ, సిఐటియు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, కనీస వేతనం.యుటిఎఫ్ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సమస్యలు, ప్రజానాట్య మండలి సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపడం, రైతు వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు ధర, వ్యవసాయ కూలీల సమస్యలు, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల పేదలు, కార్మికులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. మార్చి 8 కేవలం వేడుకలకే పరిమితం కాకూడదు, అది మహిళల హక్కుల కోసం జరిగే యుద్ధానికి నాంది కావాలని, ప్రజా సంఘాలన్నీ కలిసి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఐక్యంగా ఉద్యమించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం నాయకులు సోయం చిన్నబాబు, సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, పూనం ప్రదీప్ కుమార్, ఐద్వ జిల్లా నాయకురాలు ఐ పద్మ, సిఐటియు జిల్లా నాయకురాలు రాజేశ్వరి, సున్నం రంగమ్మ, గొర్రె రాజు, నూతన వివిధ సంఘాల నాయకులు కార్యకర్తల్ను తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం విద్యా శాఖాధికారులు డేవిడ్, జాన్, హెచ్ ఎంసుశీలా మణి తదితరులు విచ్చేసి విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్న మౌనిక, నీటి సంఘం అధ్యక్షులు తాడి మాచారెడ్డి (రామారెడ్డి), పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివశంకర్, గ్రామ టీడీపీ అధ్యక్షులు నక్కా శ్రీను, పలివెల రాజు,చిన్న డాక్టర్, దీవెన వెంకన్న బాబు పంచాయతి సెక్రటరీ సూర్య ప్రకాశ రావు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు ఎంఈవో డేవిడ్ మానవ శరీరంలో ఊపిరితిత్తులు, గుండె పని తీరు ను లైవ్ స్పెసిమెన్ సహాయతో వివరించారు. సైన్స్ ఉపాధ్యాయులు గంగరాజు, అరుణ, శ్రీను బాబుని అభినందించారు.

# ప్రజాభూమి

## జనరల్ 14

ఆదివారం 1, మార్చి 2026


## అఖండ మౌన ధ్యానం 24 గంటల పాటు

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి




ఏలూరు జిల్లా ఆగిరిపల్లి స్థానిక గరికపాటి పిరమిడ్ ధ్యాన మందిరంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సోమవారం ఉదయం 9 గంటల వరకు 24 గంటల పాటు అఖండ మౌన ధ్యానం నిర్వహించనున్నట్లు పిరమిడ్ నిర్వాహకులు గరికపాటి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మౌన ధ్యాన కార్యక్రమంలో ఎవరైనా, ఏ సమయంలోనైనా వచ్చి పాల్గొనవచ్చని వారు పేర్కొన్నా రు.మౌన ధ్యానం అంటే మాటల్ని తగ్గించి, మనస్సును లోనికి మళ్లిస్తూ ఆత్మచింతనలో నిమగ్న మవడం. ఇలా మౌనంగా ధ్యానం చేయడం ద్వారా మనసుకు ప్రశాంతత, ఆలోచనలకు స్పష్టత లభిస్తాయి. ఒత్తిడి తగ్గి, శారీరక-మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిరంతర మౌన సాధన ద్వారా ఏకాగ్రత పెరిగి, జీవన విధానంలో సానుకూల మార్పులు కలుగుతాయని తెలియజేశారు.

## స్వచ్ఛంద సంస్థలు అందించే సేవలు అమూల్యమైనవి


-ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఆపత్కాలంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందించే సేవలు అమూల్యమని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ భవనంపై సుమారు రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండో అంతస్తుకు శనివారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్, డయగ్నోస్టిక్స్ కేంద్రాలను ప్రారంభించారు.పేదలకు అవసరమైన వైద్యసేవలను మరింత విస్తరించేందుకు దాతల సహకారం కీలకమని వారు పేర్కొన్నారు.అనారోగ్య సమస్యల సమయంలో బాధితులకు సరైన మార్గదర్శనం అందించడంలో రెడ్‌క్రాస్ ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు.ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, ఏలూరు జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు సాధించిందని తెలిపారు. తలసేమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం అవసరమని చెప్పారు.అలాగే సేవలపై కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, దాతలు, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ సైన్స్ ఆశ్రశీ ఆసుపత్రిలో ఆరోగ్య సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

దెందులూరు నియోజకవర్గంలోని అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ సైన్స్ ఆశ్రమం ఆసుపత్రిలో ఆరోగ్య సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆశ్రమం ఆసుపత్రి సి హెచ్ ఓ డాక్టర్ విజయ అగర్వాల్ అధ్యక్షత వహించగా, సీఈవో హనుమంతరావు ఆధ్వర్యంలో సదస్సు జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఆధునిక సాంకేతికతతో కూడిన యంత్రాలు, నిపుణులైన వైద్యులతో రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రోగి భద్రత ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహించామని పేర్కొన్నారు.ఆసుపత్రిలో క్యాన్సర్ కేర్ సెంటర్, ఆంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగాలు, ఆధునిక శస్త్రచికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని సీఈవో హనుమంతరావు వివరించారు. అత్యాధునిక వైద్య సేవలతో పాటు నాణ్యమైన వైద్య విద్యను కూడా అందిస్తూ ఆశ్రమం ఆసుపత్రి ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొని ఆరోగ్య రంగంలో నూతన మార్గదర్శకాలపై చర్చించారు.

## 226 మందికి సేవలు... 70 మందికి శస్త్రచికిత్సలు అవసరం గుర్తింపు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం శంకర నేత్ర చికిత్సలయ (ఎస్ఎన్‌సి), విజయవాడ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మొత్తం 226 మంది ఓపిగా నమోదు కాగా, వారికి అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు. సుమారు 70 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించి, వారికి రెండు మూడు రోజుల్లో ఆపరేషన్లు నిర్వహిస్తామని డాక్టర్ సునీల్, మార్కెటింగ్ బిఆర్ఓ అనిల్ కుమార్ వెల్లడించారు.ఈ శిబిరాన్ని ఇన్‌చార్జ్ ఎంపీడీవో అబ్దుల్ సలాం, సర్పంచ్ లక్ష్మీ విక్టర్ బాబు, మాదల శివరాం ప్రసాద్ కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడమే ఈ శిబిరం లక్ష్యమని వారు తెలిపారు.

## అలరించిన లవ్ అండ్ హోప్ చిన్నారుల విజ్ఞాన ప్రదర్శన

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వివిధ రకాల విజ్ఞాన ప్రదర్శనలు చేసిన విద్యార్థిని,విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు స్థానిక నవాబ్ పేట కాలనిలో గల లవ్ అండ్ హోప్ స్కూల్ నందు డైరెక్టర్ రాపాక రాజు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా దేశానికి విజ్ఞానాన్ని అందించే శాస్త్రవేత్తలను గుర్తు చేసుకుని వారికి అంకితమిస్తూ వివిధ రకాల విజ్ఞాన ప్రదర్శనలు చిన్నారులు చేశారు, వాటిలో ఇప్పుడు సమాజంలో జరుగుతున్న జల, వాయు కాలుష్యం, ఏ విధంగా జరుగుతుంది వాటిని ఏ విధంగా కట్టాలి, మన శరీరానికి ఏ ఆహారం తింటే మంచి చేస్తుందో చెడు చేస్తుందో అనే అంశాలు, శరీరంలో ఏ అవయవం ఏ విధంగా పనిచేస్తుంది, అనే అంశాలు సగటు మనిషిని ఆలోచింపచేసేలా చిన్నారి విద్యార్థులు ప్రతిభకు నిదర్శనం, ఇటువంటి ప్రదర్శనలు చేయడం పిల్లలలో సరికొత్త విజ్ఞాన పరమైన ఆలోచనలు పెరిగి వారికి దేశం పట్ల బాధ్యతను పెంచుతాయి , ఎప్పుడూ చదివే కాక ఇటువంటి ప్రదర్శన చేయడం కూడా విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని పెంచుతాయని చిన్నారులు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు,ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జాలా బాలాజీ,మత్తే బాబి,ప్రిన్సిపల్ లారా ఉపాధ్యాయులు ఆనంద్, హేమలత, సుబ్బలక్ష్మి మున్నీసా,సుధా,స్వరూప,కృష్ణకుమారి,సునీత వనిత,హేమలత, చిన్నారుల ప్రదర్శనలను పర్యవేక్షించారు.

## నేషనల్ సైన్స్ డే సందర్భంగా అలరించిన లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థుల ప్రాజెక్టు వర్క్ లు


ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు



మండల కేంద్రమైన కుక్కునూరులో లిటిల్ స్టార్ హై స్కూల్ విద్యార్థులు నేషనల్ సైన్స్ డే సందర్భంగా అద్భుతమైన రీతిలో ప్రాజెక్ట్ వర్క్ లో భాగంగా ఎలక్ట్రానిక్ వస్తువులను తయారు చేశారు. లిటిల్ స్టార్ హై స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనల మేరకు శనివారం నాడు సైన్స్ డే సందర్భంగా ఎలక్ట్రానిక్ పరికరాలు తయారు చేశారు. వాటితో పాటు సైన్స్ ట్రేడ్ సందర్భంగా వాటర్ ప్యూరిఫై చేయడం ఎలా అనే దానిని ప్రయోగాత్మకంగా తయారు చేసి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. అదేవిధంగా గ్రైండర్ ఎలా తిరుగుతుంది అనేదానిని చిన్న బ్యాటరీలు ఉపయోగించి అట్టపెట్టెతో సామగ్రిని అమర్చి బ్యాటరీ ద్వారా కరెంటు వైర్లను ఉపయోగించి గ్రైండర్ మిక్సీ తిరిగే విధానాన్ని చూయించి అందరిని మంత్రముగ్ధులకు గురి చేశారు .మరియు కరెంటు ద్వారా టేబుల్ ఫ్యాన్ ఎలా తిరుగుతుంది అట్టలతో తయారు చేసి ప్లాస్టిక్ రెక్కలను ఉపయోగించి బ్యాటరీ వైర్లను ఉపయోగించి దాని ద్వారా పవర్ ఏ విధంగా సప్లై అవుతుంది ఫ్యాన్ ఏ విధంగా తిరుగుతుందని వివరణాత్మకంగా వివరిస్తూ అందరికీ అర్థమయ్యే రూపంలో స్కూల్ ప్రాంగణంలో వివరించారు . లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థులు అంటే అట్టలతో బొమ్మల తయారు చేయడం కాదు దానిలో వస్తువులను ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా సొంత ప్రయోగాలతో తమ యొక్క పరిజ్ఞానాన్ని ఉపయోగించి సొంతంగా విద్యార్థులు గ్రైండర్, టేబుల్ ఫ్యాన్ ,మిక్సీ, లారీ మరియు వాటర్ ప్యూరిఫై ప్రాక్టికల్ గా ప్రయోగం చేసి చూపించడంతో ఆ స్కూల్ కరస్పాండెంట్ ఆది సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు ఈ ప్రాజెక్టు వర్క్ లను చూసిన విద్యార్థుల తల్లిదండ్రుల సైతం ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇ టువంటి పాఠశాలలో మా విద్యార్థులు చదవటం భవిష్యత్తుకు బంగారు బాట వేసినట్టే అని తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## మహిళ అనుమానస్పద మృతి కేసు నమోదు

ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు



కుక్కునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పెదరాయ గూడెం గ్రామంలో పల్లెల వెంకటరమణ అనే మహిళ అనుమాన స్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజారెడ్డి శనివారం నాడు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి శనివారం నాడు ఉదయం సుమారు రెండు గంటల సమయంలో పెద్దరాయి గూడెం గ్రామంలోని మృతురాలి జామాయిల్ ఛాంబర్ సమీపంలో జరిగింది. ఈ విషయమై అదే రోజు ఉదయం 10 గంటలకు మృతురాలి భర్త అయినా పల్లెల రమేష్ తండ్రి నాగేశ్వరరావు కుక్కునూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు .ఫిర్యాదు వివరాల ప్రకారం ఫిర్యాదుదారుడు తన భార్య పల్లెల వెంకటరమణ(40) మరియు కుమారుడు నాగేంద్రతో కలిసి పెదరాయగూడెం గ్రామంలో నివసిస్తూ అదే గ్రామంలో కుటుంబ జీవనాన్ని కొనసాగిస్తున్నారు గత నాలుగు రోజులుగా అతని భార్య తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ ఉండగా చికిత్స అందించినప్పటికీ నొప్పి తగ్గలేదు .ఈ నేపథ్యంలో కడుపునొప్పిని తట్టుకోలేక శనివారం ఉదయం సుమారు రెండు గంటలకు ఇంటి నుండి చాంబర్స్ వద్దకు వెళ్లి పంటలకు పిచికారి చేయడానికి ఉపయోగించే మోనోక్రాన్ అనే పురుగుమందును సేవించినట్లు తర్వాత ఆమె ఇంటి వద్ద కనిపించకపోవడంతో ఫిర్యాదుదారుడు తన కుమారుడు మరియు బంధువులతో కలిసి చాంబర్స్ వద్దకు వెళ్లి చూడగా ఆమె అపస్మార్క స్థితిలో కనిపించారు శ్వాసను పరిశీలించగా అప్పటికీ ఆమె మృతి చెందినట్లు గుర్తించారు అనంతరం మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ విషయమై ఫిర్యాదు అందిన మేరకు కుకునూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు

## రెండేళ్ల పోరాటం, ఆర్డీవో చొరవతో చేతికందిన కుల ధ్రువీకరణ పత్రం

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.



విద్యార్థి దశలోఒక గిరిజన ఉపాధ్యాయుని చేతిలో మోసపోయిన దళిత మహిళకు పుట్టిన బాలునికి రెండేళ్ల పోరాటం తర్వాత, జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ ఐ.కిషోర్ చుట్టూ చొరవతో కుల ధ్రువీకరణ పత్రం మంజూరయింది . సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బుట్టాయిగూడెం మండలం అచ్చియ్యపాలెంకు చెందిన ఒక దళిత యువతి చదువుకుంటున్న సమయంలో ఉపాధ్యాయుని చేతిలో మోసపోయి, గర్భవతి అయ్యింది. ఈ కారణంగా సదరు ఉపాధ్యాయుడు ఫోక్సో చట్టం క్రింద జైలు పాలయ్యాడు. బిడ్డకు జన్మనిచ్చిన దళిత యువతి తనకు ఉపాధ్యాయుని వలన కలిగిన కొడుకుని చదివించుకునే క్రమంలో కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అయింది. కుల ధ్రువీకరణ పత్రం కోసం గత రెండేళ్లుగా కుంజా ప్రణీత్ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ, నిరాహార దీక్షలు సైతం చేపట్టాడు. ఈ క్రమంలో ఈనెల 27వ తేదీన బుట్టాయగూడెం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జంగారెడ్డిగూడెం ఇన్చార్జ్ ఆర్డిఓ ఐ. కిషోర్ దృష్టికి కుంజా ప్రణీత్ తన సమస్యను తీసుకువెళ్లాడు. కుంజా ప్రణీత్ సమస్యను కూలంకషంగా పరిశీలించిన ఆర్డిఓ వెంటనే ప్రణీత్ కు కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయమని తాసిల్దార్ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది శనివారం ల ధ్రువీకరణ పత్రం అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పీవీ. చలపతిరావు మాట్లాడుతూ కుంజా ప్రణీత్ కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన పరిహారాన్ని కూడా త్వరలోనే అందించేందుకు కావలసిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు వరాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

కార్మిక కమీషనర్ గంధం చంద్రుడు వీడియో కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో నమోదైన కార్మికులు వివాహ కానుక, ప్రసూతి సహాయం, సహజ మరణ పరి హారం, అంత్యక్రియ ఖర్చుల పథకాలకు అర్హులైన వారు కృష్ణా జిల్లాలోని సమీప సహాయ కార్మిక అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేయాలని సూచించారు. నూజివీడు సహాయక కార్మిక అధికారిని సంప్రదించాలని సంఘ ప్రతినిధులు రాజకుమార్ వుళక్కయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కార్మికశాఖ మంత్రి వాసవశెట్టి సురేష్లకు కృతజ్ఞతలు తెలియజేసిన కార్మికులు, పెండింగ్ క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలని కోరారు.

## విజయవాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వృద్ధురాలికి పెన్షన్ అందజేత

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలోని ఈదర గ్రామానికి చెందిన పులవర్తి కోటేశ్వ రమ్మ ప్రస్తుతం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆమెకు అర్హత కలిగిన వృద్ధాప్య పెన్షన్‌ను డిజిటల్ అసిస్టెంట్ ఈదర--1 ఎం. సురేష్ శనివారం ఆసుపత్రికి వెళ్లి స్వయంగా అందజే శారు. ఈ సేవా కార్యక్రమంపై గ్రామస్తులు సురేష్‌ను అభినందించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ, ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సుమారు 89 శాతం పూర్తయిందని తెలిపారు. గ్రామాంతర ప్రాంతాలకు వెళ్లిన లబ్ధిదారులకు మిగిలిన పెన్షన్లు ఆదివారం పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గుప్తా ఫౌండేషన్ వారి ఆర్థిక సౌజన్యంతో ఆర్వో వాటర్ ప్లాంట్ బహూకరణ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



ఏలూరు పాత బస్టాండ్‌లో గుప్తా ఫౌండేషన్ ఆర్థిక సాయంతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను శనివారం ప్రారంభించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త మదుపల్లి మోహన్ గుప్తా ఈ ప్లాంట్‌ను ప్రయాణికుల కోసం బహుకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు హాజరై ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన సమాజ సేవలో గుప్తా పాత్రను ప్రశంసించారు.

జిల్లా ప్రజా రవాణాధికారి ఎస్.కె. షబ్నం మాట్లాడుతూ, వేసవిలో ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించడంలో గుప్తా ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఏలూరు డిపో మేనేజర్ బి వాణి, జి ఎల్ పి వి సుబ్బారావు, ఇంజనీరింగ్ డీఈ బి వెంకటేశ్వర్ రావు, ఏలూరు నగర జనసేన అధ్యక్షులు వీరంకి పండు పాల్గొన్నారు.

## వేసవికాలంలో రెండు పూటలా త్రాగునీరు అందించడమే లక్ష్యం

కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

నగర ప్రజలకు వేసవికాలంలో కూడా రెండు పూటల త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని కో-ఆప్షన్ సభ్యుడు ఎస్.ఎం.ఆర్. పెదబాబు తెలిపారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ షేక్ నూర్జహాన్ ఆదేశాల మేరకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ బండ్ నిర్మాణాన్ని ప్రతిరోజూ అధికారులు పరిశీలిస్తున్నారని చెప్పారు.శనివారం దెందులూరు సమీపంలోని ట్యాంక్‌ను ఆయన సందర్శించి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.గోదావరి కాలువలో నీటిమట్టం పెరగడంతో మోటార్ల ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందని తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో నగరంలో త్రాగునీటి సమస్య ఉండదనే నమ్మకం వ్యక్తం చేశారు.అయితే ప్రజలు నీటిని వృథా చేయకుండా వినియోగించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, పాము శామ్యూల్ పాల్గొన్నారు.

## రెడీమేడ్ ప్రభావంపై టైలర్స్ ఆవేదన



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి శ్రీ బాలా రావమ్మ గుడి వద్ద శనివారం అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా శోభనాచల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్ మిషన్ ఆవిష్కర్త విలియం హౌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భట్టుమర్తి రాము మాట్లాడుతూ రెడీమేడ్ రంగం ప్రభావంతో టైలరింగ్ వృత్తిపై ఆధారపడిన కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టైలరింగ్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పాఠశాల యూనిఫార్ములు స్థానిక టైలర్స్‌కే కేటాయింపు, ప్రత్యేక ఆరోగ్య భీమా, ఆధునిక మిషన్ల కొనుగోలుకు రుణసహాయం, 50 ఏళ్లు పైబడిన వారికి పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆగిరిపల్లిలో టైలర్స్ కమ్యూనిటీ భవనం నిర్మించాలని కూడా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు టైలర్స్ పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ డే సందర్భంగా పౌర హక్కులపై విస్తృత అవగాహన




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం తహసీల్దారు పి.ఎన్.వి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయ పరిరక్షణ వంటి హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తిస్తాయని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ వార్డెన్ మరియు గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు కూడా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను కోరారు.

ఈ సందర్భంగా సివిల్ రైట్స్ డే పురస్కరించుకుని పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. పౌరుల మౌలిక హక్కులు, చట్ట పరిరక్షణలు, వివక్షకు వ్యతిరేకంగా ఉన్న నిబంధనలు మరియు ప్రభుత్వ పథకాలపై అధికారులు వివరంగా తెలియజేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

**సివిల్ రైట్స్ డే అంటే ఏమిటి?**

సివిల్ రైట్స్ డే అనేది దేశ రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన మౌలిక హక్కులను గుర్తు చేసుకునే ప్రత్యేక దినం. కులం, మతం, వర్ణం, లింగం ఆధారంగా వివక్ష లేకుండా సమానత్వాన్ని పాటించాలనే సందేశాన్ని ఈ రోజు అందిస్తుంది. ముఖ్యంగా బలహీన వర్గాల హక్కులను రక్షించడం, సామాజిక న్యాయం సాధించడం ఈ దినోత్సవం లక్ష్యం. పౌరులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకొని చట్టాన్ని గౌరవించాలనే అవగాహన కల్పించడం సివిల్ రైట్స్ డే ఉద్దేశ్యం.